10-1Pg1exHMNWJQETV.qxd:10-1Pg1exHMNWJQETV.qxd 1/1/02 8:19 AM Page 1

ఆదివారం
గత వారంపైన్సులపై పొన్నాస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
10-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 340 పేజీలు: 16 వెల: 6.50

ఇరాన్‌లో ఖమేనీ వ్యతిరేక నిరసనలు

అమిత్‌షా ఆఫీసు ముందు టీఎంసి ఎంపిల ధర్నా 5లో

# ఇక మెక్సికోపై సైనిక చర్య!

### గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభిస్తున్నామన్న ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 9:** వెనిజులాపై సైనిక చర్యకు పాల్పడి వారం రోజులు గడవకముందే అమెరికా తన సామ్రాజ్యవాద వైఖరిని మరోసారి బయటపెట్టింది. ఈసారి మెక్సికోపై సైనిక దాడి చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మెక్సికోలో గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభిస్తున్నాం. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు మెక్సికోనుపరిపాలిస్తున్నారు. ఆ దేశ స్థితిని చూస్తుంటే చాలా బాధాకరంగా ఉంది. ఏం చేస్తాం. మాదక ద్రవ్యాలరవాణాదారులు పాలిస్తున్నారు. వారి కారణంగా అమెరికాలో 3 లక్షల మంది చనిపోతున్నారు' అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. అంతకుముందు ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, 'సముద్ర మార్గాల్లో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై అమెరికా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు భూ మార్గాలపై దృష్టి పెట్టాం. సముద్రం ద్వారా వచ్చే మాదక ద్రవ్యాలను దాదాపు 97శాతం అడ్డుకున్నాం. ఇప్పుడు డ్రగ్స్ కార్టెల్‌పై భూ దాడులు ప్రారంభించబోతున్నాం. మెక్సికోను మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులే పాలిస్తున్నారు. ఇది చాలా విచారకరం. ఆ దేశంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు' అని వ్యాఖ్యానించారు. అమెరికా సైనిక చర్యను మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ ఖండించిన తర్వాత ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కోరినా మచాడో వచ్చే వారం వాషింగ్టన్ డిసిలో పర్యటించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.





### వచ్చేనెల ఆర్సెలర్ మిట్టల్

# స్టీల్‌ప్లాంట్‌కు శ్రీకారం

### అమరావతిలో క్వాంటంవ్యాలీ ఏర్పాటుకు వేగంగా అడుగులు

### పుణే పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు ఎంతో కీలకమని, గత ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల (పీపీఏ) రద్దు వంటి నిర్ణయాల వల్ల చాలా కంపెనీలు భయపడి పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సుస్థిర పాలన ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. పుణేలోని గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో లోకేశ్ కీలకోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు క్యూ కట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని లోకేశ్ వివరించారు. మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం. రెండోది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. పరిశ్ర మలతో ఒప్పందం కుదిరిన తర్వాత,ఆ ప్రాజెక్టును మా సొంతదిగా భావించి వేగంగా >>2

# గొడవలకు నై..తెలుగుజాతికి జై



### వృథా జలాల కోసం రాష్ట్రాల మధ్య తగాదా వృథా

### విద్యుత్ ఛార్జీలు తగ్గించాం.. ఇంకా తగ్గిస్తాం

### ఐదేళ్లు రాజధాని లేకుండా చేసి.. ఇప్పుడు ఆ పదమే లేదంటున్నారు

### యథాతథంగా పోలవరం..నదుల అనుసంధానం తథ్యం

### రాయవరం సభలో సిఎం చంద్రబాబు

**మండపేట(తూర్పు గోదావరి జిల్లా), జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో:** యేటా 3వేల టీఎంసీల నీళ్ల సముద్రం పాలవుతున్నాయి. ఇందులో 200టీఎంసీలు వాడుకుంటే వచ్చే నష్టం ఏమీ లేదు. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్ల వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. కొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తి అయితే నీళ్ల తెలంగాణా రాష్ట్రం కూడా వాడుకునే అవకాశం ఉంటుంది. వివాదాల వల్ల ఎలాంటి ఉప యోగంలేదని అందరికీ చెబుతున్నాను. పట్టిసీమ కట్టి కృష్ణా డెల్టాలో వినియోగించుకుందామంటే వ్యతిరేకించారు. కృష్ణా డెల్టాలో ఇచ్చే నీళ్లను పొదుపు చేసి శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించాం. ఈ ఏడాది రాయలసీమలోని రిజర్వాయర్లలో నీళ్ల నింపాం.గతంలో ఆ ప్రాంతంలో వేసిన వేరు శనగ పంట ఎండి పోయిన పరిస్థితి. ప్రస్తుతం రాయలసీమ నీటి కొరత తీర్చి ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దున్నాం. కొందరు నీళ్ల వద్దు వివాదాలే కావాలని నానా యాగీ చేస్తున్నారని రాయవరంలో జరిగిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీసభలో సిఎం చంద్రబాబు అన్నారు.ప్రజలకు సంక్షేమం అందిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సదస్సులో పాల్గొన్న సిఎం చంద్రబాబు రాష్ట్రంలో తాజా పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రం అభివృద్ధి జరుగుతోంటే కొందరు కుట్రలకు ఏ విధంగా పాల్పడుతున్నారనే అంశాన్ని ప్రజలకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాష్ట్రంలో ఇప్పుడు పెద్ద నేరస్తుడు ప్రత్యర్థిగా తయారయ్యాడు. మంచి జరుగుతుంటే ఆ నేరస్తుడు సహించలేడు.. చెడు జరగాలని కోరుకుంటాడు, చెడు జరిగేలా కుట్రలు పన్నుతున్నాడు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. కానీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి కొందరు అడుగు అడుగునా అడ్డంకులు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వారి కుట్రలను ఎప్పటికప్పుడు ఛేధిస్తూ, ప్రజలకు వాస్తవాలు వెల్లడిస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపికే వచ్చాయి. ట్రిబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తరహాలో ప్రధాని మోడీ, పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి పనిచేస్తోంది. గుంతలు లేని రహదారులుగా రోడ్లను తయారు చేస్తున్నామని సిఎం అన్నారు.

**ప్రజలపై భారం తగ్గిస్తూ, ఉపాధి పెంచుతున్నాం:** 'గతంలో విద్యుత్ భారం అంతా ప్రజల నెత్తిన ట్రూ ఆప్ ఛార్జీల పేరిట వేశారు. మేం ట్రూ డౌన్ అని కరెంటు బిల్లుల భారం తగ్గించాం. రూ.4500 కోట్లు పెంచుకోమని ఈఆర్సీ అనుమతి ఇస్తే ప్రజలపై భారం వద్దని.. ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. భవిష్యత్తులోనూ కరెంటు ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేస్తున్నా. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పేరిట సుపరిపాలన అందించేలా కార్యాచరణ రూపొందించాం.వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలన్నీ సులభతరం చేశాం. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. 2027 మార్చిలోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ధవళేశ్వరం బ్యారేజీ >>2

## కోర్టు ఆదేశాలంటే నవ్వులాటలా?

### మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్‌పై హైకోర్టు అసహనం



**విజయవాడ, జనవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్సార్సీపీ కార్యాలయానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని తామిచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని సంబంధిత అధికారిని ఆదేశించింది. కోర్టుఆదేశాలంటే నవ్వులాటలా ఉందని మండిపడింది.కోర్టు పవరేంటో >>2

## అద్దె బస్సు యజమానులతో చర్చలు సఫలం

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి :** ఈ నెల 12నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘాలు సమ్మెకు సిద్ధమైన నేపథ్యంలో వారితో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. స్త్రీశక్తి పథకం కింద నడుపుతున్న ఐదు రకాల బస్సులకు నిర్వహణ భారం పెరిగిందని,దానికి తగినట్లు అదనపు మొత్తం చెల్లించాలని సంఘం నేతలు డిమాండు చేశారు.రద్దీ అధికమైందని, నిర్వహణ ఖర్చులు పెరిగాయని పేర్కొన్నారు. బస్సులకు బీమా కవరేజ్లోనూ సమస్యలు ఎదురవుతున్నాయని ఆర్టీసీ ఎండీ దృష్టికి తెచ్చారు. వారి డిమాండ్లపై రవాణాశాఖ మంత్రి తోనూ ఎండీ ద్వారకాతిరుమలరావు చర్చించారు. అద్దెబస్సుల యజమానుల >>2

## 28 నుంచి పార్లమెంటు ఫిబ్రవరి ఒకటినే బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీనుంచి ఫిబ్రవరి 13వ తేదీవరకూ జరుగుతాయి. రెండో విడత సమావేశాలో మార్చి 9 నుంచి ఏప్రిల్ రెండోతేదీవరకూ జరుగుతాయి. ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం వచ్చినప్పటికీ సాంప్రదాయం ప్రకారం అదేరోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్తసంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్‌కమిటీ బడ్జెట్‌ను ఒకటవ తేదీనే ప్రవేశపెట్టాలనినిర్ణయించింది. ఇక సమావేశాల్లో 29వ తేదీ ఆర్థికసర్వేను సభలోప్రవేశపెడతారు. ఈ ఏడాది కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ >>2



శుక్రవారం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవంలో నప్రసంగిస్తున్న డి.సిఎం పవన్. చిత్రంలో మంత్రి నారాయణ

### విష ప్రచారం చేస్తే

# ఏరిపారేస్తా

### పీఠికాపుర సంక్రాంతి ఉత్సవాలు ప్రారంభించిన డి.సిఎం పవన్

### నియోజకవర్గంలో రూ.211కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, జనవరి 9 ప్రభాతవార్త:** పిఠాపురం గడ్డపై సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా పీఠికాపురంలో అచ్చ తెలుగు సంస్కృతిని ఆవిష్కరించారు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్. ఈ పండుగ ప్రారంభ కార్యక్రమంలో పిఠాపురం గురించి జరుగుతున్న, చేస్తున్న తప్పుడు ప్రచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని గొడ్డలితో వేటాడి చంపినా అది కొందరికి వార్తగా కనిపించదు కానీ పిఠాపురంలో చిన్న స్కూలు పిల్లలు కొట్టుకున్నా, ఆఖరికి ఇక్కడ ఒక కాకి ఈక పడినా సరే, కొందరు కావాలని భూతద్దంలో చూపిస్తూ నానా గోల చేస్తున్నారు అని మండిపడ్డారు.తన నియోజకవర్గంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా, దాన్ని కావాలని భూతద్దంలో చూపిస్తూ వైరల్ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు.పిఠాపురం నియోజకవర్గానికి వచ్చి గొడవలు చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడే కూర్చుని ఏరివేస్తాను అని కటువుగా స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడం వంటి సంస్కృతి ఉండేదని, మళ్ళీ అలాంటి వాటిని పిఠాపురంలో ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులు అత్యంత కఠినంగా >>2

# పోలీసు శాఖకు కొత్త రూపు

### ఆధునిక సాంకేతిక హంగులతో ముందడుగు

### 8 జిల్లాల్లో 'రేస్' వాహనాలు ప్రారంభించిన డిజిపి హరీష్ గుప్తా



**విజయవాడ, జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక సాంకేతికత ఆధారిత పోలిసింగ్ దిశ గా ఏపీ పోలీసు శాఖ మరో ముందడుగు వేసిందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. శుక్రవారం ఆధునిక సాంకేతికత ఆధారిత పోలిసింగ్‌ను అమలు పరుస్తుంది. రిమోట్ ఏరియా కమ్యూనికేషన్ ఎన్హాన్స్‌మెంట్(రేస్) నూతన వాహనాలు. ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను రాష్ట్రంలోని 8 జిల్లాల కోసం శుక్రవారం డీజీపీ ప్రారంభించారు. అడవులు, కొండ ప్రాంతాలు, దూర.దుర్గమ ప్రాంతాలు, తీరప్రాంతాలు, ప్రకృతి విపత్తులకు లోనయ్యే ప్రాంతాల్లో వాణిజ్య మొబైల్ నెట్‌వర్క్ లు తరచూ విఫలమవుతున్న నేపథ్యంలో, పోలీసు శాఖకు నిరంతర, విశ్వసనీయ సమాచార వ్యవస్థను అందించడమే రేస్ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని డీజీపీ తెలిపారు. ఈ రేస్ వాహనం ఒక స్వతంత్ర, చలనం కలిగిన మొబైల్ కమ్యూనికేషన్ కేంద్రంగా పనిచేస్తూ, ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా కమ్యూనికేషన్ వ్యవస్థ అందుబాటులో ఉండేలా రూపొందించబడింది. రేస్‌ఫేజ్-1 2018-19 సంవత్సరంలో ఎంపోపిఎఫ్ బడ్జెట్ కింద రూ.2.13 కోట్ల వ్యయంతో 9 జిల్లాలకు ఫోర్ వీలర్స్-9, టూ వీలర్స్-20 వాహనాలను సమకూర్చమన్నారు. రేస్‌ఫేజ్-2లో 2025-26 సంవత్సరానికి ల్నీశినీ బడ్జెట్ కింద రూ.2 కోట్ల వ్యయంతో 8 జిల్లాలకు ఫోర్ వీలర్స్ 8, టూ వీలర్స్,16 రేస్ వాహనాలను సమకూర్చనట్లు తెలిపారు.. వాణిజ్య మొబైల్ నెట్ వర్క్ లపై ఆధారపడకుండా నిరంతర విశ్వసనీయ కమ్యూనికేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. శాంతి భద్రతలు, బందోబస్తు విధులు, ఎన్నికలు, ఆందోళనలు, జాతరలుఉత్సవాల్లో తక్షణ కమాండ్ కంట్రోల్ ఉంటుందన్నారు. విపత్తులు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన ఉంటుందన్నారు. పోలీసు, రెవెన్యూ, >>2



## టిటిడి బోర్డుకు జంగా కృష్ణమూర్తి గుడ్‌బై

### సిఎంకు సమస్య లేకుండా రాజీనామా చేశానని వెల్లడి

**విజయవాడ,జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తన రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు నాయుడుకి పంపారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలంటూ ఆ లేఖలో సీఎంకు జంగా కృష్ణమూర్తి విజ్ఞప్తిచేశారు. ఈ పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను ఆ లేఖలో జంగా వివరించినట్లు తెలుస్తోంది. గతంలో తనకు కేటాయించిన బాలాజీనగర్‌లో ప్లాట్ నెంబర్ 2 నేటికీ ఖాళీగానే ఉందని, దీనిని తనకు కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని కోరానని సమాచారం. దీనిని టీటీడీ బోర్డుకు ప్రభుత్వం పంపడంతో ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. అయితే గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ భూ కేటాయింపును రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ఆయన టీటీడీ సభ్యత్వ పదవికి రాజీనామా చేశారనే ప్రచారం సాగుతోంది. 2024 ఎన్నికలకు >>2

# 'వైకుంఠ'దర్శనాల్లో సరికొత్త రికార్డు



### పది రోజుల్లో దాదాపు 8లక్షల మంది దర్శనం

### గతంకంటే భిన్నంగా, ప్రశాంతంగా నిర్వహణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు గతంకంటే పూర్తి భిన్నంగా అమలుచేసినా..అంతా సవ్యంగా ప్రశాంతంగా ముగిసింది. పదిరోజులపాటు సుమారు 7.83 లక్షలమంది భక్తులకు సంతృప్తికరంగా, చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చక్కగా నిర్వహించడంలో అనుసరించిన వ్యూహం సామాన్యభక్తుల నుండి అభినందనలు అందుకున్నారు. టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడిఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ తమతమ సిబ్బందితో చక్కగా ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో బాధ్యతలు నిర్వర్తింపజేశారు.ఎవరూ ఊహించని రీతిలో ఈ ఏడాది పూర్తి ప్రశాంతంగా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయించడంలో అందరూ సమష్టి కృషితో,బాధ్యతగా సేవలందించడమేనని సామాన్యభక్తుల ఆనందం. గతంకంటే అదనంగా లక్షమందిభక్తులకు దర్శనాలు చేయించగలగడం విశేషం.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి డిసెంబర్ 30, వైకుంఠ ద్వాదశి 31తోబాటు నూతన ఆంగ్ల >>2

## టెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. టెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మంత్రి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు చెప్పారు. 2025 డిసెంబర్ 10 నుంచి 21 వరకు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా 2,48,427 మంది హాజరైనట్లు ఏపీ టెట్ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి ముందుగా ప్రాథమిక కీ విడుదల చేశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుది ఫలితాలు విడుదల >>2




శుక్రవారం పీఠికాపురంలో గోమాతను పూజించి,చిన్నారులకు బోగిపండ్లు పోస్తున్న డిసిఎం పవన్

# విష ప్రచారం చేస్తే ఏరిపారేస్తా

>> వ్యవహరించాలని ఆదేశించారు. తన మాటలు మెత్తగా ఉన్నప్పటికీ, తాను ఈ విషయాలను చాలా గట్టిగా మరియు పర్సనల్‌గా తీసుకుంటానని పవన్ హెచ్చరించారు. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు పిఠాపురం ప్రజల కోసం పనిచేస్తానని,తనను బలోపేతం చేస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఇంత కఠినంగా మాట్లాడటానికి కారణాలు ఉన్నాయి. ఇటీవల కొంత మంది వైసీపీ సానుభూతి పరులు యూట్యూబ్ చానళ్ల ముసుగులో అక్కడ కులాల కుంపట్లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సంబంధం లేని విషయాలకు కులాలు అంటిస్తున్నారు. స్కూలు పిల్లలు కొట్టుకున్నా అదే పనిచేస్తున్నారు. అందుకే పవన్ కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పి.నారాయణ,నాదెండ్ల మనోహర్ కందుల దుర్గేష్,శాసనసభ్యులు పంతం నానాజి, ప్రభుత్వ విప్ పి.హరి ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రిపద్మశ్రీ,డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్,మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ ఎన్ వి వర్మ,జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్,జిల్లా ఎస్పీ బిందు మాధవ్,డి ఆర్ వో జె.వెంకటరావు,పలువురు ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

# 'వైకుంఠ'దర్శనాల్లో సరికొత్త రికార్డు

>> సంవత్సరం జనవరి 1న మూడురోజులు పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీ చేసిన ఇడిప్ టోకెన్లు కలిగిన భక్తులనే వైకుంఠ దర్శనాలకు అను మతించడం పక్కా ప్రణాళికలతో కూడుకుంది. ఆపై భారీగా వచ్చిన రాజ్యాంగహోదాలోని ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు మాత్రమే లఘుదర్శ నంలో వైకుంఠద్వారం కల్పించారు. ఎక్కడాకూడా సామాన్యభక్తులు అసౌకర్యం లేకుండా,ఇబ్బంది పడకుండా పూర్తిస్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేయడంలో అటు పాలకమండలి ఇటు టిటిడి అధికారులు, పోలీస్ అధికారులు సఫలీకృతులయ్యారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని డిసెంబర్ 30 మంగళవారం వేకువజామున ఒంటిగంటకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించారు. జనవరి 2వ తేదీ నుండి టోకెన్,టిక్కెట్‌లేని సర్వదర్శనం భక్తులతోబాటు ఆన్‌లైన్‌లో విడుదల చేసిన ఎస్ఇడి, శ్రీవాణి టిక్కెట్ కలిగిన భక్తులను వారంరోజులు పాటు అనుమతించారు. ప్రతిరోజూ సరాసరి 80వేలమంది భక్తులకు వైకుంఠద్వారంలో ప్రశాంత దర్శనం చేయించగలిగారు. గురువారం రాత్రి వరకు సరాసరి 7.83లక్షలమంది భక్తులకు దర్శనం చేయించగలిగారు. భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనాలు భక్తులు సంతృప్తికరంగా చేసుకోవడం రికార్డు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతమైన సందర్భంగా శుక్రవారం అన్నమయ్య భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.

**వారంరోజులు సాధారణ సర్వదర్శనమే :** ఈ ఏడాది తొలిమూడురోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో ఈ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేసి భక్తులను అనుమతించారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా నేరుగాతిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా సర్వదర్శనంలో అనుమతించి వైకుంఠద్వార దర్శనం చేయించారు. గత ఏడాది వరకు సామాన్యభక్తుల కోసం ఆఫ్‌లైన్‌లో అమలైన టోకెన్ల విధానం పూర్తిగా ఈఏడాది రద్దుచేశారు. పదిరోజులవైకుంఠద్వార దర్శనాల్లో 182గంటలు దర్శనసమయంలో 164 గంటలు దర్శనం సామాన్యభక్తులకు కేటాయిం చారు. తొలిమూడురోజుల్లో డిసెంబర్ 30వతేదీ 67,053మంది భక్తులు,31న 70,256మంది భక్తులు, జనవరి 1న 65,225మంది భక్తులకు ఇడిప్ టోకెన్ కలిగిన వారితోబాటు స్వయంగా వచ్చిన విఐపిలకు వైకుంఠద్వారదర్శనం చేయించారు. జనవరి 2న 83,032 మంది, 3న 88,662మంది,4న 85,179మంది, 5న 82,650మంది, 6న 82,022 మంది భక్తులు, 7వతేదీ 85,752మంది భక్తులకు దర్శనం చేయించారు. చివరగా 8వతేదీ 84వేలమంది వరకు భక్తులకు దర్శనాలు చేయించి రికార్డు నెలకొల్పారు.33 లక్షల మంది భక్తులకు ప్రసాద వితరణ,44 లక్షల లడ్డూల విక్రయం జరగగా కానుకల రూపంలో హుండీకి 41.14కోట్ల రూపాయలు వరకు ఆదాయం చేకూరింది. ఈ సమావేశంలో టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్,అదనపుఇఒ వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం అన్నమయ్య భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# ఏప్రిల్‌లో ఏపి నుంచి 4 రాజ్యసభ సీట్లు ఖాళీ

**విజయవాడ,జనవరి9.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ సత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీశ్ జూన్‌లో రిటైర్,. 2026లో ఖర్గే సహా రిటైర్ కానున్న 73 మంది రాజ్యసభ ఎంపీలు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. ఈ మేరకు రాజ్యసభ సచివాలయం ఈ సంవత్సరం రిటైర్ కాబోయే రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ ఎంపీలు అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, టీడీపీ సభ్యుడు సానా సతీశ్‌కు జూన్‌లో రాజ్యసభ సభ్యత్వం ముగుస్తుంది. రాజ్యసభ నుంచి 2026లో మొత్తం 73 మంది రిటైర్ కానున్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్ పూరీ, కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగొయ్‌ల పదవీ కాలం ముగుస్తుంది. పెద్దల సభలో ఖర్గే ప్రతిపక్ష నేత కావడంతో ఆయనకు మరోసారి అవకాశం దక్కవచ్చు. మహారాష్ట్ర నుంచి నలుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు, ఒడిశా నుంచి నలుగురు, పశ్చిమ బెంగాల్ నుంచి ఐదుగురు, అసోం నుంచి ముగ్గురు, బీహార్ నుంచి ఐదుగురు, ఛత్తీస్‌గఢ్ నుంచి ఇద్దరు, హర్యానా నుంచి ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్ నుంచి ఒకరు, గుజరాత్ నుంచి నలుగురు, ఝార్ఖండ్ నుంచి ఇద్దరు, మధ్యప్రదేశ్ నుంచి ముగ్గురు, రాజస్థాన్ నుంచి ముగ్గురు, ఉత్తర ప్రదేశ్ నుంచి పదిమంది, కర్ణాటక నుంచి నలుగురు, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఒక్కరు చొప్పున రిటైర్ కానున్నారు.

# పోలీసు శాఖకు కొత్త రూపు

>> విపత్తు నిర్వహణ తదితర శాఖల మధ్య మెరుగైన సమన్వయం కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఫీల్డ్ యూనిట్లకు సంపూర్ణ కమ్యూనికేషన్ మద్దతు ఉంటుందన్నారు. గతంలో కచ్చలూరు, పోలవరం జిల్లాల్లో జరిగిన బోటు ప్రమాదం వంటి కీలక ఘటనల్లో ముఖ్యంగా కమ్యూనికేషన్ సౌకర్యాలు లేని కొండ ప్రాంతాల్లో రేస్ వాహనాలు ప్రత్యేక కమ్యూనికేషన్ సాధనాలుగా పనిచేసి, రక్షణసహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయి. 8 జిల్లాలకు రేస్ వాహనాల ప్రారంభంతో రాష్ట్రంలో అంతిమ పరిధి వరకు (లాస్ట్ మైల్) కమ్యూనికేషన్, విపత్తు సిద్ధత, శాంతి భద్రతల నిర్వహణ మరింత బలోపేతం కానుంది. ఇది ప్రజా భద్రతకు, ఆధునిక సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌కు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీసుకుంటున్న మరో కీలక ముందడుగుగా ఇది నిలుస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ (శాంతి భద్రతలు) ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజీపీ (టెక్నికల్ సర్వీసెస్) సి.హెచ్. శ్రీకాంత్, డీఐజీ (కమ్యూనికేషన్స్) ఎన్.ఎస్.జె. లక్ష్మి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బార్లపై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ సుంకం రద్దు

## మద్యం ధరలు పెంపు

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం విధానంలో కీలక మార్పులు చేసింది. బార్లపై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ సుంకం (ఏఆర్ఈటీ)ను రద్దు చేస్తూ, అదే సమయంలో కొన్ని రకాల మద్యం ధరలను పెంచింది.తాజా మంత్రిమండలి సమావేశంలో పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.ఈ నిర్ణయం ప్రకారం సామాన్యులు ఎక్కువగా వినియోగించే రూ.99 ఎంఆర్‌పీ (180ఎంఎల్) క్వార్టర్ బాటిళ్లు, బీర్లు, వైన్, రెడీ టూ డ్రింక్స్ (ఆర్‌టీడీ) ధరల్లో ఎలాంటి మార్పు ఉండదు. వీటిని మినహాయించి, మిగతా అన్ని సైజుల మద్యం బాటిళ్ల ఎంఆర్‌పీపై రూ.10 పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. మద్యం షాపులు, బార్ల మధ్య దిగుమతి ధరల్లో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించి, ఒకే ధరకు మద్యం అమ్మేలా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏఆర్ఈటీని రద్దు చేయడం వల్ల ప్రభుత్వానికి సుమారు రూ.340 కోట్ల ఆదాయ నష్టం వాటిల్లుతుందని అంచనా. అయితే, మద్యం ధరలను పెంచడం ద్వారా ఈ నష్టాన్ని భర్తీ చేయడంతో పాటు అదనపు ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులన్నింటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు అదనంగా రూ.506 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో పాటు మద్యం షాపుల లైసెన్సీలకు ఎమ్మార్పీపై మార్జిన్‌ను ఒక శాతం పెంచే ప్రతిపాదనకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధికి వెలుపల, 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న త్రీస్టార్ లేదా అంతకంటే ఎక్కువ స్థాయి హోటళ్లలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయాలతో రాష్ట్రంలో మద్యం అమ్మకాల విధానంలో సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయి.



# కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**తిరుమల,జనవరి 9ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల కల్తీ నెయ్యి కేసులో శుక్రవారం నెల్లూరు ఏసిబి కోర్టు లో ఏ 34విజయ భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్ ను సి బి ఐ తరపున న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం చెప్పడంతో న్యాయమూర్తి పిటిషన్ ను తోసి పుచ్చారు.

# ఎంఎస్‌ఎంఇల బలోపేతం దిశగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,జనవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూ.200కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన "ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ కు గురువారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఆమోదం లభించినట్లు రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ,సెర్ప్,ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రాబోయే 5సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 45కామన్ ఫెసిలిటీ సెంటర్లు స్థాపించబడతాయన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌కు శ్రీకారం

>> అనుమతులు ఇస్తున్నాం. మూడోది రాష్ట్రంలో, కేంద్రంలో ఖినమోఖి (నాయుడు, మోదీ) నేతృత్వంలోని డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" అని తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ అధినేత ఆదిత్య మిట్టల్‌తో ఒకేఒక్క జూమ్ కాల్ మాట్లాడి, వారి సమస్యను 24 గంటల్లో పరిష్కరించడం వల్లే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీకి తీసుకురాగలిగామని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పనులు ఫిబ్రవరిలో ప్రారం భమవుతాయని వెల్లడించారు. పరిపాలనలో టెక్నాలజీని వినియోగిస్తూ విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. "మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 36 శాఖలకు చెందిన వెయ్యి రకాల సేవలను అందిస్తున్నాం. ఏఐ టెక్నాలజీతో మంగళగిరిలో స్కిల్ సెన్సస్ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. త్వరలోనే భూ రికార్డులను కూడా బ్లాక్‌చైన్ టెక్నాలజీపైకి తీసుకొచ్చి, 24 గంటల్లో టైటిల్ మార్పు చేసేలా కసరత్తు చేస్తున్నాం" అని వివరించారు. ఐటీ పరిశ్రమలను ఆకర్షించేందుకు లిఫ్ట్ (ఎల్ఐఎఫ్‌టి) పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు. ఒక ఎకరాకు 500 ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు 99 పైసలకే భూమి కేటాయించేలా ఈ విధానాన్ని రూపొందించామని, కాగ్నిజెంట్ రాకతో పరిశ్రమల ప్రవాహం మొదలైందని చెప్పారు. పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను తానే స్వయంగా 26 వాట్సాప్ గ్రూపుల ద్వారా పర్యవేక్షిస్తున్నానని అన్నారు.

**సిఎం డ్రీమ్ ప్రాజెక్ట్ క్వాంటమ్ వ్యాలీ**

ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్వాంటమ్ వ్యాలీ అత్యంత ఇష్టమైన ప్రాజెక్ట్ అని లోకేశ్ అభివర్ణించారు. అమరావతిలో ఏర్పాటు కానున్న ఈ వ్యాలీ దేశానికే దిక్సూచిగా నిలుస్తుం దన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఐఐటీ మద్రాస్ వంటి సంస్థలను ఏకతాటిపైకి తెచ్చి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు విజన్‌ను అమలు చేసేం దుకు యువ మంత్రుల బృందంతో కలిసికట్టుగా పనిచేస్తున్నామని, రాష్ట్రానికి భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఆకర్షించడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

# 28 నుంచి పార్లమెంటు

>>పెడుతున్నారు. అంతకుముందు ప్రధాని మొరార్జీదేశాయి పదిసార్లు బడ్జెట్‌నుప్రవేశపెట్టారు. 1959నుంచి 1964వరకూ ఆ తర్వాత 1967 నుంచి 1969వరకూ మొరార్జీ బడ్జెట్‌ప్రవేశపెట్టారు. ఆర్థికమంత్రిగా పనిచేసిన పి.చిదంబరం కూడా బడ్జెట్‌ను తొమ్మిదిసార్లు ప్రవేశపెడితే ఆనాటి ఆర్థికమంత్రిప్రణబ్‌ముఖర్జీ ఎనిమిదిసార్లుప్రవేశపెట్టారు. 2017 నుంచి బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీ ఉదయం 11 గంటలకే ప్రవేశపెడుతున్నారు. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హయాంనుంచే ఈ విధానం అమలుకు వచ్చింది. కొత్తబడ్జెట్ ఏప్రిల్ ఒకటవ తేదీనుంచే అమలులోకి వచ్చేవిధంగా ఆయన నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి ఫిబ్రవరి 28వతేదీనే బడ్జెట్‌ప్రవేశపెట్టడంజరుగుతోంది. ఇదే సమయంలో ఎఐ ఇంపాక్ట్ సదస్సు ను కూడా నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల గ్రాంట్ల డిమాండ్లను కూడా పార్లమెంటరీ స్థాయీ సంఘాలు ఈలోపు పరిశీలనచేస్తాయి.



శుక్రవారం రాయవరంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# గొడవలకు నై..తెలుగుజాతికి జై

>> కట్టిన కాటన్ మహాశయుడ్ని ఇప్పటికీ ఆరాధిస్తున్నాం. మన దేశం కాకపోయినా మనకు మంచి చేసిన వారిని గుర్తుంచుకోవటం మన సంప్రదాయం. పోలవరాన్ని ఒక యజ్ఞంగా భావించి ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని, ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చేయటమే నా లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**కొండపై కుట్రలు చేస్తారా:** తిరుమల కొండపై ప్రసాదాన్ని కల్తీ చేశారు. కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. కూటమి వచ్చాక మళ్లీ ఇప్పుడు ఎలాంటి కల్తీ లేకుండా ప్రసాదాన్ని పవిత్రంగా తయారు చేస్తున్నాం. వ్యవస్థలు సక్రమంగా నడుస్తుంటే మళ్లీ కొన్ని వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి డిక్లరేషన్ కూడా ఇవ్వని వ్యక్తులు మద్యం బాటిళ్లను తిరుమల కొండపై వేసి అపవాదు వేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొందరు రాక్షసుల తరహాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు పనులు చేసి వాటిని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నానిని సీఎం పేర్కొన్నారు. సుస్థిరమైన పాలన ఉంటేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఐదేళ్లకు ఓ మారు ఒకర్ని మార్చేద్దామని అనుకుంటే నష్టమే జరుగుతుంది. రెవెన్యూ వివాదాలు పరిష్కరించడానికి రెండేళ్లు పట్టింది. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. 2021లోనే పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు 2027లో పూర్తి అవుతోంది. అమరావతిది కూడా అదే పరిస్థితి. ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి రాజకీయాలు చేస్తున్నారు. పీపీపీ మెడికల్ కాలేజీలపై అందరినీ బెదిరిస్తున్నారు. రహదారులు పీపీపీల ద్వారానే వస్తున్నాయి. భోగాపురం ఎయిర్ పోర్టును మేం పూర్తి చేస్తుంటే అది నాదే అంటున్నారు. కూటమి ప్రభుత్వానికి పేరు వస్తుంటే భరించలేక ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

# టెట్ ఫలితాలు విడుదల

>> చేసినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. టెట్‌లో 97,560 మంది (39.27 శాతం) ఉత్తీర్ణులు సాధించారు. ఈ పరీక్షకు 31,886 మంది ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు హాజరుకాగా వారిలో 47.82 శాతం (15,239) మంది ఉపాధ్యాయులు ఉత్తీర్ణులయ్యారు. టెట్ పరీక్ష ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్‌లోగాని, 9552300009 వాట్సప్ నెంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని టెట్ కన్వీనర్ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాసేందుకు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లకూ అవకాశం కల్పించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 2011కు ముందు టెట్ లేకుండా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన టీచర్లకూ టెట్ రాసుకునే అవకాశం కల్పించారు.

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు గత ఏడాది సెప్టెంబరు 1న తీర్పు వెలువరించింది. అప్పటి నుంచి 2 ఏళ్లలో ఉత్తీర్ణులు కావాలని స్పష్టం చేసింది. 5 ఏళ్లలో పదవీవిరమణ చేయబోయే వారికి అవసరం లేదని, అయితే వారు పదోన్నతి పొందాలంటే టెట్ పాసవ్వాలని సూచించింది.

సుప్రీంకోర్టు తీర్పుపై అప్పట్లో కొన్ని సంఘాలు రివ్యూ పిటిషన్లు వేశాయి. ఈ తీర్పు కోసం వేచి ఉండేవారికీ వెసులుబాటు కల్పిస్తారు. ఇంకా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, విభిన్న ప్రతిభావంతులకు డిగ్రీలో 40 మార్కులున్నా బీఈడీలో ప్రవేశం కల్పించారు.

ఈ సడలింపుతో బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులు ఆ తర్వాత టెట్ రాయాలంటే 45 అర్హత మార్కులు అవసరమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఈ నిబంధనను సడలిస్తూ 40 ఉన్నా టెట్ రాసేందుకు అవకాశం కల్పించారు. ఈసారి 45 అర్హత మార్కులనే అనుసరించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది.

# టిటిడి బోర్డుకు జంగా కృష్ణమూర్తి గుడ్‌బై

>> కొన్ని రోజుల ముందు వైసీపీకి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. అనంతరం ఆయన టీడీపీలో చేరారు. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దాంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. దాంతో టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడుని నియమించి.. పాలక మండలి సభ్యులుగా పలువురుని నియమించారు. ఆ జాబితాలో జంగా కృష్ణమూర్తికి స్థానం కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యత్వానికి తాను రాజీనామా చేశానని జంగా కృష్ణమూర్తి స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో జంగా కృష్ణమూర్తి విలేకర్లతో మాట్లాడుతూ తన రాజీనామాపై వివరణ ఇచ్చారు. 2005లో తాను టీటీడీ సభ్యుడిగా ఉన్న సమయంలో తిరుమలలో గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం భూమి ఇవ్వాలని కోరినట్లు జంగా తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు భూమిని ఇచ్చారని జంగా కృష్ణమూర్తి తెలిపారు. కానీ ఆ సమయంలో ఆర్థిక వెసులుబాటు లేక గెస్ట్ హౌస్ నిర్మించ లేకపోయానని తెలిపారు. మళ్లీ తనకు స్థలం కేటాయించాలని తాజాగా టీటీడీని కోరానని పేర్కొన్నారు. అందుకు టీటీడీ బోర్డు తీర్మానం చేసి ముఖ్యమంత్రికి పంపిందని చెప్పుకొచ్చారు. ఈ భూమిని తనకు కేటాయించాలా, వద్దా? అనేది ప్రభుత్వం నిర్ణయమన్నారు. ఈ తీర్మానంపై టీటీడీ బోర్డులో సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ ఒక్కరే వ్యతిరేకించారని పేర్కొన్నారు. తనకు స్థలం కేటాయించడం ద్వారా బోర్డు తప్పు చేసిందనే ఆలోచన రాకూడదనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి ప్రకటించారు. టీటీడీ బోర్డుకు స్థలం కేటాయించడానికి హక్కు లేదా? అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తనకు కేటాయించి.. రద్దు చేసిన భూమిని తాను చైర్మన్‌గా ఉన్న ఓం శ్రీ నమో వెంకటేశ్వర గ్లోబల్ ట్రస్ట్‌కు మళ్లీ కేటాయించాలని టీటీడీని కోరానంటూ జంగా కృష్ణమూర్తి ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. తాను టీడీపీకి రాజీనామా చేయలేదని స్పష్టం చేసారు.ఈ క్రమంలో ఆయనను శనివారం ఉండవల్లి సీఎంక్యాంపు కార్యాలయానికి రావాలని రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ ఫోన్ చేసినట్లు కీలక సమాచారం.

# కోర్టు ఆదేశాలంటే నవ్వులాటలా?

>> చూపిస్తాంమని. ఒక అధికా రిని లోపలికి పంపితే అందరూ దార్లోకి వస్తా రని, చట్టం కంటే తాము ఎక్కువని అధికారులు భావిస్తున్నారు. వారిని ఎక్కడ నిలబెట్టాలో మాకు తెలుసు అని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. తమ ఆదేశాలని పట్టించుకోని కమిషనర్ చర్యలు కోర్టు ధిక్కారం కిందకు వస్తాయని హెచ్చరించింది. వివరణ ఇస్తూ అఫిడవిట్ వేయాలని విచారణను ఫిబ్రవరి 9కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఆక్యుపెన్సీ ధ్రువపత్రం జారీ చేసే విషయంలో హై కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా మున్సిపల్ కమిషనర్ ఉత్తర్వులిచ్చారని కృష్ణా జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పేర్ని నాని హైకోర్టులో వ్యాజ్యం వేశారు.

తాము సమర్పించే డాక్యుమెంట్స్ పరిశీలించి సర్టిఫికెట్ జారీపై నిర్ణయం తీసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ పట్టించుకోలేదన్నారు. విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది వై.నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ పార్టీ కార్యాలయం విషయంలో అధికారులు కక్షతో వ్యవహరిస్తున్నారని అన్నారు. న్యాయస్థానాలు చెప్పినా పదే పదే వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారని తెలిపారు. అంతిమంగా ధ్రువపత్రం నిరాకరణకు ఉత్తర్వులిచ్చారని వివరించారు. నిర్మాణ పనులు ఆపాలంటూ నోటీసులిచ్చారని అన్నారు. న్యాయమూర్తి స్పందిస్తూ కమిషనర్‌కు ఆంగ్లం రాదనుకోవాలా? కోర్టు ఉత్తర్వులు అర్థం కాలేదా? అని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాలంటే నవ్వులాటగా ఉందా అని మండిపడ్డారు. కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు.

# అద్దె బస్సు యజమానులతో చర్చలు సఫలం

>> 5 ప్రధాన డిమాండ్లను ఈనెల 20లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎండీ హామీ మేరకు ఈనెల 12 నుంచి తలపెట్టిన సమ్మె విరమించుకుంటున్నట్టు అద్దె బస్సుల యజమానులు తెలిపారు. సంక్రాంతి వేళ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సమ్మె యోచన విరమించుకున్నట్టు చెప్పారు.

## వారం - వర్జ్యం

10-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
సప్తమి ఉ.8.25
హస్త మ.3.42
వర్జ్యం : రా.12.33-2.19
దు.ఉ.6.39-8.12
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మరుగున పడిన సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకువస్తాయి. ఋణ బాధలు తొలగుతాయి.

**వృషభం :** మీ ప్రతిభాపాటవాలను కనబరచి పరిష్కారమార్గాలను వెనువెంటనే అవలంభించగలుగుతారు.

**మిథునం:** కీలకమైన వ్యవహారాలలో తీసుకునే నిర్ణయాలు, మరుపులు వంటి అంశాలను తాత్కాలికంగా వాయిదా వేయండి.

**కర్కాటకం:** ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలపై సంప్రదింపులు జరుపుతారు. వస్తువు కొనుగోలు.

**సింహం:** శత్రువర్గం మరింత విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకో గలుగుతారు. పనులు పూర్తిచేస్తారు.

**కన్య :** విద్యార్థులు అధిక శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది. పరాభవం అధికంగా ఉంటుంది.

**తుల :** చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలను అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఎదురైన ఒడిదుడుకులు తొలగి ఊరటనొందుతారు. వివాహయత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు:** ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడతాయి. అధిక ధనార్జనకు విదేశీయానమే మేలని భావిస్తారు.

**మకరం:** అనుకున్న పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కుంభం:** కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. కొన్ని మొండిబాకీలు వసూలవుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

**మీనం :** ఉద్యోగులకు కొంత వరకు అనుకూలంగా ఉంటుంది. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరా, హైదరాబాద్

10-01Pg3exHMNWJQEPRLK.qxd:10-01Pg3exHMNWJQEPRLK.qxd 1/1/02 8:48 AM Page 1






రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందచేస్తున్న సిఎం చంద్రబాబు

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

**రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు**

**రీసర్వేలో తప్పులుంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**టెక్నాలజీతో ట్యాంపరింగ్ ఫ్రీ డాక్యుమెంట్లు**

**భూములను లాక్కోలేరు... రికార్డులు తారుమారు చేయలేరు**

**పాసుపుస్తకాల పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**

**మండపేట(తూర్పు గోదావరి జిల్లా), జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో):** మీ భూమిమీ హక్కు. ఇదీ రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రైతులకు వివాదాల్లేని క్లీన్ డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని... ఆ దిశగానే భూముల రీసర్వే చేపడుతున్నామని సిఎం వెల్లడించారు. మండపేట నియోజకవర్గం, రాయవరంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రాయవరంలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులతో సిఎం ముఖాముఖి మాట్లాడారు. క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి.. మీ హక్కు పేరిటి రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. క్యూఆర్ కోడ్ ద్వారా తక్షణం భూమి వివరాలు తెలుసుకునేలా పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ శాఖ ముద్రించిందని రైతులకు సిఎం వివరించారు. రైతులు, భూ యజమానుల ఆస్తులకు భద్రత కల్పించేలా కొత్త టెక్నాలజీతో ట్యాంపరింగ్ చేసేందుకు వీళ్ళేకుండా పట్టాదారు పాస్ పుస్తకం తయారు చేసినట్టు చెప్పారు. రీసర్వే పూర్తైన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలు ముద్రించగా... ప్రస్తుతం వాటిని పంపిణీ భూ యజమానులకు తప్పుల్లేని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. అనంతరం మీ భూమి మీ హక్కు ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... "పూర్వీకుల నుంచి సంక్రమించిన, స్వార్జితమైన భూమితో రైతులకు ఓ అనుబంధం ఉంది. కరోనా సమయంలో అంతా సెలవు తీసుకున్నారు. కానీ అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సెలవే లేదు. అలాంటి రైతులకు చెందిన భూ పత్రాల విషయంలో గత పాలకులు పాస్ పుస్తకాల జారీకి సంబంధించి అక్రమాలు చేశారు. గత పాలకుల్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించాను. కానీ వారి అహంకారం నెత్తికెక్కి మీ ఆస్తులపై ఆయన ఫోటో వేసుకున్నారు. పూర్వీకులు ఆర్జించిన భూమిపై నాటి పాలకుని ఫోటో ఏమిటి.? సరిహద్దు రాళ్లపై గత పాలకుని ముద్రలేమిటి? ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటూ ఓ చట్టాన్ని తెచ్చి వాళ్లకు నచ్చిన వాళ్ల ఆధీనంలోకి తీసుకువచ్చేలా చేశారు. దీనిని గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించాను. మీ భూముల వివరాలన్నీ గత కూటమి అధికారంలోకి రాకపోతే ప్రజల భూములన్నీ కాజేసేందుకు కుట్రపన్నారు. నిన్నా మొన్నా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. రైతుల భుంలపై వేరేవాళ్ల ఫోటోలెందుకని ప్రశ్నించాను. ప్రభుత్వంలోకి వచ్చాం... రాజముద్ర వేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాం. గత పాలకులు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ రెండో సంతకమే పెట్టాను. భూమి అనేది రైతుకు ఆస్తి మాత్రమే కాదు ఓ విశ్వాసం, కుటుంబంతో కలిసిపోయిన సెంటిమెంట్. గతంలో భూమి ఇవ్వకపోతే దానిని 22 ఏ రికార్డుల్లో పెట్టేశారు. అందుకే ప్రజలు ఆలోచించి సమయం వచ్చినప్పుడు చూద్దామని బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు. ఎపి ప్రాంతంలో ఉన్న రికార్డులు అన్నీ పక్కాగా ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ భూవివాదాలే. మున్సబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి ఎన్టీఆర్ రైతులకు, భూ యజమానులకు మేలు చేశారు. ఈ వ్యవస్థ రద్దైనప్పుడు తెలంగాణాలో పండుగ చేసుకున్నారు. గత పాలకుల తీరు కారణంగా ఎక్కడకు వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే వస్తున్నాయి. ఈ వివాదాలను పరిష్కరించేందుకు సంకల్పించి మీ వద్దకు వచ్చాను." అని సిఎం చెప్పారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు... గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. ఎక్కడా మోసం జరక్కుండా, వివాదాలకు తావివ్వకుండా రాజముద్రతో మీ భూమి మీహక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. పద్దతి ప్రకారం రీసర్వే చేయించి.. రికార్డులు అన్నీ అత్యంత సురక్షి తంగా ట్యాంపర్ చేయలేని విధంగా భద్రపరుస్తున్నాం. భూ రికార్డులు ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజిని వినియోగిస్తున్నాం. జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు మీ రికార్డు వచ్చేస్తుంది. ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షేత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరగాలి అన్నారు.

# తిరుమల సమాచారం

## 15నుండి శ్రీవారికి యధావిధిగా సుప్రభాతసేవ

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్రనుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పున:ప్రారంభంకానుంది. ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ కనుమ పర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవకు తెల్లవారుజామున గృహస్థభక్తులను అనుమతినిస్తారు.

## శ్రీవారిమెట్టు దారిలో చిరుత కలకలం

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారిమెట్టు మార్గంలో 400వ మెట్టు సమీపంలో చిరుత సంచారం భక్తులలో కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం మెట్టుమార్గంలో వెళుతున్న భక్తులు చిరుత కదలికలను గమనించి వెంటనే టిటిడి అధికారులకు సమాచారం అందించారు. భద్రత సిబ్బంది అక్కడికి చేరుకుని చిరుత సంచార ప్రాంతాన్ని అక్కడ పరిస్థితినే కాకుండా మొత్తం మార్గాన్ని జల్లేడపట్టారు. అయితే చిరుత కదలికలు లేవని నిర్ధారించుకుని భక్తులు అప్రమత్తంగా, ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్ళాలని అధికారులు సూచించారు.

## మొదటి ఘాట్‌లో గజరాజు కదలికలు



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికి ముందే శేషాచలం అడవుల్లో గజరాజులు దారితప్పి నడకమార్గంలో మొదటి ఘాట్‌లో సంచరిస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల నుండి తిరుపతికి దిగే ఘాట్‌లో అడవిలో నాలుగు ఏనుగులు కనిపించాయి. అడవిలో దారితప్పి రావడంతో ఆ సమయంలో వాహనదారులు అటుగా దిగుతుండటంలో భయపడ్డారు. చివరకు వాహనాల శబ్ధాలకు అవి మళ్ళీ అడవిలోకి వెళ్ళాయి. వాహనదారులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ వర్గాలు హెచ్చరించారు.

## ఎస్సీ కార్పొరేషన్ వాహనాల స్థితిపై కమిటీ

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ కార్పొరేషన్ జాతీయ సఫాయి కర్మచారి కార్పొరేషన్ నిధుల నుంచి 201819లో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, పవర్ ఆటోల స్థితిని పరిశీలించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ సాంఘిక సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. అప్పట్లో 42 హెచ్‌పీ ట్రాక్టర్లను డ్రైన్ల క్లీనింగ్ కోసం కొనుగోలు చేసి జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ల ఈడీలకు అప్పగించారు. వాటిని సరఫరా చేసేందుకు ఎన్నికల కమిషన్ అభ్యంతరం తెలపడంతో పలు వాహనాలను పంపిణీ చేయక అవి తుప్పుపట్టిపోయాయి. వాటిని ఏం చేయాలనే దానిపై పరిశీలించేందుకు ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్, ఎస్సీ గురుకులం సొసైటీ అడిషనల్ సెక్రటరీ సునీల్‌రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మి త్రి, ఆయా ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు, ఆయా జిల్లాల రవాణాశాఖ ప్రతినిధులను సభ్య లుగా కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలిచ్చారు.

# ఐదో రోజునా ఆరని మంటలు

**కోనసీమ గ్యాస్‌లీక్‌పై సిఎం చంద్రబాబు ఏరియల్ సర్వే**



**రాజోలు,జనవరి9, (ప్రభాత వార్త)** కోనసీమ ఓఎన్జీసీ బావి వద్ద ఐదో రోజు మంటలు ఘటనాస్థలిని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు కోనసీమ జిల్లా, ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్జీసీ బావి వద్ద ఐదో రోజు కూడా మంటలు కొనసాగుతుండటంతో ముఖ్య మంత్రి చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. గ్యాస్ బావి నుంచి ఎగిసిపడుతున్న మంటలను, పరిసర ప్రాంతాల్లోని పరిస్థితిని ఆయన గగనతలం నుంచి పరిశీలించారు. అనంతరం మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో ఆయన ఓఎన్జీసీ అధికారులు, కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎంపీ హరీశ్ బాలయోగి, ఎమ్మెల్యే వరప్రసాద్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సీఎం ఆరా తీశారు. మంటల వల్ల దెబ్బతిన్న కొబ్బరి చెట్లకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, బ్లోఅవుట్‌ను అదుపులోకి తెచ్చేందుకు ఆమోదించిన ప్రణాళిక ప్రకారం ముమ్మరంగా పనిచేస్తున్నామని ఓఎన్జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షోభ నిర్వహణ బృందం ఇప్పటికే బావి పరిసరాల్లోని శిథిలాలను చాలావరకు తొలగించి, బావి హెడ్ వద్దకు వెళ్లేందుకు మార్గం సుగమం చేసింది. బావిని క్యాపింగ్ చేసే దిశగా ఆపరేషన్ కొనసాగించేందుకు అడ్డంకిగా ఉన్న మాస్ట్, ఇతర పరికరాల భాగాలను తొలగించినట్లు పేర్కొంది.

బావి హెడ్ సమీపంలో సురక్షి తంగా పనిచేసేందుకు వీలుగా నిరంతరం నీటిని చల్లుతున్నామని వివరించింది. ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ సాధారణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించారు. కాగా, సోమవారం మధ్యాహ్నం మరమ్మతు పనులు చేస్తుండగా ఈ బావి నుంచి అకస్మాత్తుగా ముడిచమురుతో కూడిన గ్యాస్ భారీగా ఎగిసిపడిన విషయం తెలిసిందే. దీంతో ఇరుసుమండ, పరిసర గ్రామాల్లో దట్టమైన పొగ, గ్యాస్ వ్యాపించి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

## అద్దె బస్సుల యాజమానుల సమస్యల పరిష్కారానికి చర్యలు :మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:**అద్దె బస్సుల యాజమానుల సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రిని అద్దె బస్సుల అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కలిశారు. స్త్రీ శక్తి పథకం వల్ల పెరిగిన ప్రయాణికుల రద్దీకి సరిపడినన్ని ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డనరీ, అల్ట్రా పల్లె వెలుగు, పల్లె వెలుగు అద్దె బస్సులు లేకపోవడంతో కొన్నిచోట్ల ఓవర్ లోడింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు మంత్రికి తెలిపారు. అందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం, బస్సులో ప్రయాణికుల మధ్య వివాదాలు, సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుండటం, తదితర విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించినవేనని, వాటి అమలులో ఏర్పడే సమస్యలను సమీక్షి ంచి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. స్త్రీ శక్తి పథకంతో ప్రజా రవాణా వ్యవస్థపై ప్రభావం లేకుండా చూస్తామన్నారు. అద్దె బస్సుల యజమానుల సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



జాతీయ రోడ్డు భద్రతా దినోత్సవాల దృశ్యం

## వాహనాలను నడిపేటప్పుడు డ్రైవర్లు వారి కుటుంబాలను జ్ఞాపకం తెచ్చుకోవాలి: ఆర్టీఓ ఎం. పద్మావతి

**విజయవాడ,జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:**వాహనాలను నడిపేటప్పుడు డ్రైవర్లు వారి కుటుంబాలను జ్ఞాపకం తెచ్చుకోవాలని రోడ్డు రవాణా శాఖాధికారులు సూచించారు. వాహనాలను నడపడానికి సిద్ధమయ్యేటప్పటికే వాటి స్థితిని గమనించాలన్నారు. వేగ నియంత్రణ విషయంలో డ్రైవర్లు చాలా ఓర్పుతోను, సమయసూర్తితో వ్యవహరించాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఆర్‌టీఓ కార్యాలయంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల బస్సు డ్రైవర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎం. పద్మావతి గారు మాట్లాడుతూ, స్కూల్ బస్సులు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలి, అలాగే డ్రైవర్ మరియు అటెండర్ యూనిఫాం ధరించాలి అని తెలిపారు. అదేవిధంగా, అత్యవసర ద్వారం సక్రమంగా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. తదుపరి మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ మాట్లాడుతూ, స్కూల్ బస్సులో ఎటువంటి పరిస్థితుల్లోనూ పరిమితిని మించి విద్యార్థులను ఎక్కించరాదని స్పష్టం చేశారు. డ్రైవర్‌కు కనీసం 5 సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలి అని పేర్కొన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

## -24నుండి టైమ్‌స్లాట్ టోకెన్లు నిలుపుదల



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 25వతేదీ ఆదివారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేస్తుంది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. 25వతేదీ పూర్తిగా భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో కూల్‌పెయింటింగ్ ,ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. 25వతేదీ ఆదివారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. 24నుండి 26వరకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దు చేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. 25వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

## మంత్రి నారా లోకేష్ 'ఉద్యోగాల సృష్టికర్త' - 'ది వీక్' ప్రత్యేక కథనం




**విజయవాడ.జనవరి 9,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాలన దక్షత, దార్శనికత జాతీయ స్థాయిలో విస్తృత గుర్తింపు పొందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక జాతీయ వార పత్రిక "ది వీక్"తమ కొత్త సంచికలో లోకేశ్ ఫొటోను కవర్ పేజీపై ప్రచురించి, ఏపీకి చీఫ్ జాబ్ క్రియేటర్ (ఉద్యోగాల సృష్టికర్త) అని అభివర్ణించింది. ఉద్యోగాలు, నైపుణ్యాలు, పెట్టుబడిదారుల విశ్వాసంపై లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారని, ఇది ఆర్థిక వృద్ధిని ప్రజల ఉపాధిగా మార్చాలనే ఆయన బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా మారుస్తున్నారని కొనియాడారు. పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచడం, రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందన్న విశ్వాసాన్ని బలపరుస్తోందని ఆమె పేర్కొన్నారు. కాగా, ది వీక్ మ్యాగజైన్ కూడా లోకేశ్ గురించి పలు ఆసక్తికర విషయాలను తన కవర్ పేజీపై హైలైట్ చేసింది. కేవలం మాటలు చెప్పడమే కాకుండా, చేతలతో వేగం చూపిస్తూ పెట్టుబడులను ఆకర్షించడమే లోకేశ్ లక్ష్యమని పేర్కొంది. స్టాన్‌ఫోర్డ్, కార్నెగీ మెలన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో ఆయన పొందిన ఉన్నత విద్య, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఊతమిస్తోందని తెలిపింది.

## 19 నుండి 31వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు**

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ నెల19 నుండి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపుదల, వ్యాధుల నియంత్రణ మరియు పశుపోషణ ఖర్చులను తగ్గించడం. పశు పోషణ పై అవగాహన కలిగించడానికి రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం



**విజయవాడ,జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయ భవనంలోని స్టోర్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. కార్యాలయం లోపలి నుంచి భారీగా పొగలు రావడం గమనించిన సిబ్బంది.. వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో స్టోర్ రూమ్‌లో భద్రపరిచిన పలు ప్రభుత్వ రికార్డులు కాలిపోయినట్లు ప్రాథమిక సమాచారం. అయితే ఏ రకమైన రికార్డులు, ఎంత నష్టం జరిగిందనే వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా? లేక మరే ఇతర కారణాలున్నాయా? అనే విషయాలపై అధికారులు విచారణ చేపట్టారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## డాక్టర్ సుధాకర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం, కుమారుడికి పదోన్నతి

**- మంత్రి పార్థసారథి**

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:**గత ప్రభుత్వ హయంలో కరోనా సమయంలో తీవ్ర మనస్థాపానికి గురై మృతి చెందిన ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నటు మంత్రి కొలుసుపార్థసారధి తెలిపారు. ఈ విష యాన్ని మంత్రి కొలుసు పార్థసారథి మీడి యాకు వివరించారు. ఈ సందర్భంగా పార్థ సారథి మాట్లాడుతూ... ఇది డాక్టర్ సుధాకర్ కుటుంబానికి కేవలం డబ్బు సహాయం మాత్ర మే కాదని, ఆయన కుటుంబానికి ఆర్థిక భద్రత, ఉద్యోగ స్థిరత్వం కల్పించే నిర్ణయమని అన్నారు.. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణ యం తీసుకున్నామన్నారు. వైసీపీహయాంలో వేధింపులకు గురై మరణించారన్నారు.

# నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా 12న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

**- రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు**



వడ్డే శోభనాద్రీశ్వరరావు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పిడి యాక్ట్ పెట్టడం ప్రజా సమస్యలపై చంద్రబాబు ప్రభుత్వం పనితీరుకు అద్దం పడుతుందన్నారు. అప్పలరాజుపై 19 కేసులు ప్రజా సమస్యలపై పనిచేసిన సమయంలో పెట్టినవేనన్నారు. అనకాపల్లిలో మిట్టల్ ఐరన్ కంపెనీ, బల్క్ డ్రగ్ కంపెనీకి రైతులు భూములు కట్టబెట్టడాన్ని తాను, అప్పలరాజు, పలు రైతు సంఘాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. హోంమంత్రి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఆమెకు ఎదురైన నిరసన సెగ తట్టుకోలేక, కార్పొరేట్‌లకు రైతుల భూములు కట్టబెట్టేందుకు, వారి మెప్పు పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పిడి యాక్ట్ పెట్టారని విమర్శించారు. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులపై రౌడి షీట్లు తెరిచారన్నారు.. ఈ కేసులతో పోరాటాలు, ఉద్యమాలు చేసే వారిని బెదిరించాలని ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా ఆందోళనల్లో భాగంగా మండల కేంద్రాల్లో నిరసన తెలియజేయాలన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ.. విబి జి ఆర్ఎం జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఛైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ.. కార్పొరేట్ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు అనుకూల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 668-669/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 06.01.2026
శ్రీకాకుళం జిల్లాలో 02 పనులకు అంచనా విలువ: రూ.20.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. గ్రాంట్ : CBRO (Special repairs). టెండరు డాక్యుమెంట్స్ లభించు తేది: 09.01.2026, ఉ.11.00 గం.ల నుండి 13.01.2026 మ.3.00 గం.ల వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120666.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం శాఖ, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం
DIPR.No.18738/CL/Advt/1/1/2022-23, తేది: 09.01.2026

# రావినూతల స్టేడియం అభివృద్ధికి సహకరిస్తా



- మంగళగిరిలో అంతర్ జాతీయ క్రికెట్ పోటీలు నిర్వహించేలా కృషి
- మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్
- ఆర్ఎస్‌సిఏ అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీల ప్రారంభం

అద్దంకి (కొరిసపాడు), జనవరి 9 ప్రభాతవార్త: ప్రకాశం జిల్లా, అద్దంకి నియోజకవర్గం కొరిసపాడు మండలం, రావినూతల గ్రామంలో రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32వ అంతర్రాష్ట్రీయ టి20 క్రికెట్ పోటీలు శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. భారత బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి కరణం చెంచు పున్నయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో దామచర్ల సత్య మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామంలో అన్ని హంగులతో ఇంత పెద్ద క్రికెట్ స్టేడియాన్ని నిర్మించి గత మూడు దశాబ్దాలకు పైగా క్రమం తప్పకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందుకు ఆర్ ఎస్ సి ఏ అధ్యక్షుడు కారుసాల బాబు పాలకవర్గ సభ్యుల నిరంతర కృషి ఎంతైనా అభినందనీమన్నారు. తన చిన్నతనం నుంచి ఈ క్రికెట్ పోటీలను గురించి విన్నాను అని సత్య అన్నారు. గ్రామస్థాయి నుంచి మండలానికి, అనంతరం జిల్లా స్థాయికి, పెరిగి నేడు అంతర్రాష్ట్రీయ క్రికెట్ పోటీలను నిర్వహించే స్థాయికి ఆర్ ఎస్ సి ఎ పాటుపడిందన్నారు. రావినూతల క్రికెట్ స్టేడియం అభివృద్ధికి పలువురు సహకరించారని, అందులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి ఎంతో ఉందన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ఉండటం మనకు అదృష్టమన్నారు. సభలో పాల్గొన్న మరొక అతిథి కొమ్మారెడ్డి పట్టాభిరాం మాట్లాడుతూ త్వరలో మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లను నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తాము ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్నితో సంప్రదించి, రావినూతల క్రికెట్ స్టేడియం అభివృద్ధికి పాటుపడుతామన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను పట్టాభి రామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌సిఏ అధ్యక్షులు కారుసాల బాబు, పాలకవర్గ సభ్యులు, డిఎల్‌డిఓ సువార్తమ్మ, ఎంపీడీవో రాజేశ్వరి, మేదరమెట్ల గ్రామంలోని సింథైట్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ అమరనేని ఆంజనేయులు, పలువురు గ్రామస్తులు పరిసర గ్రామాల క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జరిగిన క్రికెట్ పోటీలలో ఉదయం యాస్ ఫైర్ 11 హైదరాబాద్ ఎసిసి 11 విజయవాడ జట్లు తలపడగా విజయవాడ జట్టు విజయం సాధించింది. సాయంత్రం జరిగిన పోటీలలో జీడిసిఎ క్లాసిక్ లెవెన్ సిసిలు తలపడగా జీడీసీఎ 11 విజయం సాధించింది.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డెయిరీ వెన్నెముక



- మహిళా సాధికారత, గ్రామీణ ఉపాధులకు ప్రధాన ఆధారం
- కేరళలో సదరన్ డెయిరీ, ఫుడ్ కాన్‌క్లేవ్‌లో మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ. జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డైరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంతంలో సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్-2026 కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ ఉత్పత్తులను పరిశీలించి సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులకు నిత్య ఆదాయం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడంలో డైరీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పశుపోషణ ఆర్థిక భద్రతనిచ్చే మార్గంగా మారిందని, పాల ఉత్పత్తి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే పశుపోషణ మరియు డైరీ రంగం భారతీయ నాగరికత యొక్క ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా డైరీ రంగం జాతీయ ఆర్థిక వ్యవస్థకే కాకుండా గ్రామీణ జీవనోపాధులకు, మహిళా సాధికారతకు, పోషకాహార భద్రతకు కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అందువల్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ అభివృద్ధులను అన్వయిస్తూ డైరీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం మన అందరి సమిష్టి బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. డైరీ రంగాన్ని మరింత లాభదాయకంగా, సార్థకంగా మార్చేందుకు శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతిని సమన్వయం చేస్తూ రంగాన్ని శక్తివంతం చేస్తున్న ఇండియన్ డైరీ అసోసియేషన్ చేసిన కృషిని మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్-2026 గొప్ప విజయాన్ని సాధించి, దేశ డైరీ రంగం పురోగతికి గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షి ంచారు. ఫెలిసిటేషన్‌కు సరైన వ్యక్తిని ఎంపిక చేసినందుకు కూడా ఇండియన్ డైరీ అసోసియేషన్‌ను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. నారా భువనేశ్వరి, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అలాగే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అని మంత్రి పేర్కొన్నారు. మూడు దశాబ్దాల కృషి మరియు దూరదృష్టి గల నాయకత్వంతో హెరిటేజ్ ఫుడ్స్ భారతీయ డైరీ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడి) ద్వారా ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్‌ను హెరిటేజ్ ఫుడ్స్ మూడు సార్లు పొందిందని మంత్రి గుర్తు చేశారు. నారా భువనేశ్వరి గారు కేవలం విజయవంతమైన వ్యాపారవేత్త మాత్రమే కాకుండా, దయాగుణాలు కలిగిన ఉత్తమ మానవీయ విలువలు గల వ్యక్తి కూడా అని అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, విద్య, ఆరోగ్యం, మహిళా యువజన అభివృద్ధి, విపత్తు సహాయం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆమె అంకితభావంతో సామాజిక సేవ చేస్తూ ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు.

## తూకాలు, కొలతలపై 1100కు ఫిర్యాదు చేయొచ్చు

విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: తూకాలు, కొలతలు, ప్యాకేజ్డ్ ఉత్పత్తులు మొదలైన వాటికి సంబంధించి ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100కు కాల్ చేసి వెంటనే నమోదు చేసుకోవచ్చని, అలా అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని లీగల్ మెట్రాలజీ శాఖ జాయింట్ కంట్రోలర్ కృష్ణచైతన్య అంగోతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నున్న జాయింట్ కంట్రోలర్లు, డిప్యూటీ కంట్రోలర్లు అందరూ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా నమోదు చేయడానికి పెట్రోల్ బంకులు, రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లు మొదలైన బహిరంగ ప్రాంగణాల్లో హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

### రాయలసీమ జిల్లాలకు వర్షసూచన

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందింది. దీని ప్రభావంతో నేటి నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. ఈ తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపైనా పడింది. పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు తోడు కావడం వల్ల ఇప్పుడున్న చలి తీవ్రత మరింత పెరుగుతుందని భారత వాతావరణ కేంద్రం సూచించింది. ఈ నెల 5వ తేదీన బంగాళాఖాతం నైరుతి ప్రాంతంలో ఈ ఆవర్తనం ఏర్పడింది. తమిళనాడు దక్షి ణ ప్రాంతం, శ్రీలంక తీరం మీదుగా విస్తరించింది. క్రమంగా ఇది అల్పపీడనంగా మారింది. తదనంతరం వాయుగుండంగా ఆవిర్భవించింది. గురువారం అర్ధరాత్రి తీవ్ర వాయుగుండంగా అవతరించింది. ఈ వ్యవస్థ ప్రస్తుతం శ్రీలంకలోని హంబన్‌టోటాకు 410, చెన్నైకి నైరుతి దిశగా 980 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పశ్చిమవాయువ్య దిశగా కదులుతోంది. ఫలితంగా తమిళనాడు, కేరళల్లో భారీ వర్షాలు కురుస్తోన్నాయి. డెల్టా ప్రాంతం, కోస్తా, ఉత్తర తమిళనాడులోని పలు ప్రాంతాల్లో వచ్చే 48 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయి ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

నాగపట్టణం, తిరువారూర్, కారైకల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, రామనాథపురం, తంజావూరు, మైలాడుతురై, పుదుక్కోట, కడలూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. వీటితో పాటు శని, ఆదివారాల్లో అరియలూర్, విల్లుపురం, కాల్లకురిచి, చెంగల్పట్టు, చెన్నై, కాంచీపురం, తిరువళ్ళూరు, తంజావూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఆదివారం వరకూ వర్షాలు కొనసాగుతాయి. ఈ తడి వాతావరణం ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో కేరళ ఉత్తర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. కాసర్ గాడ్, కన్నూర్, ఇడుక్కి జిల్లాలపై దీని ప్రభావం ఉంది. ఇడుక్కి జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. అలాగే తమిళనాడును ఆనుకుని ఉన్న ఏపీ దక్షి ణ ప్రాంతం, రాయలసీమ జిల్లాలపైనా వర్షాలు పడనున్నాయి. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.



## అమరావతిలో అభివృద్ధి పరుగులు

### మంత్రులు బిసి జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, జనవరి 9, ప్రభాతవార్త: అభివృద్ధి కాముకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో మహాకూటమి ప్రభుత్వం అమరావతిని అభివృద్ధిలో పరిగెత్తిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. బల్లికురవ మండలంలో పర్యటించి ఆయన రాష్ట్ర అభివృద్ధిపై గళం విప్పారు. గడచిన ఐదేళ్ల కాలంలో గుంతలను కూడా పూడ్చలేకపోయిన గత ప్రభుత్వం ప్రజలు రహదారులపై నడవలేని పరిస్థితిని కల్పించిందన్నారు. కానీ నేడు ఒక్క విశాఖపట్నం నగరానికి రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయంటే అభివృద్ధి ఎలా పరిగెడుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. అమరావతి పరిధిలోని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం రూ.900 కోట్లు కూటమి ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ప్రజలకు అనుకూలమైన ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అమరావతిలో అభివృద్ధి లాగా అద్దంకి నియోజకవర్గంలో కూడా ఇంధన శాఖ మంత్రి రవికుమార్ సారధ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రహదారుల శాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మలినేని గోవిందరావు, ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సంతమాగులూరు పార్టీ అధ్యక్షుడు చేవూరు వాసిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, ఎంపీటీసీ శ్రావణి పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రప్పా.. రప్పా బ్యాచ్‌లపై చట్టపరమైన చర్యలు

రాష్ట్ర హోం మంత్రి అనిత



నెల్లూరు క్రైమ్, జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో రప్పా... రప్పా... అనే బ్యాచ్‌లు, ఇతర రౌడీమూకల ఆట కట్టించామని, చట్ట వ్యతిరక కార్యకలాపాలకి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె తొలుత జిల్లా కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. అనంతరం పోలీస్ కవాతు మైదానంలోని పోలీస్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ఎస్పి సిహెచ్ సౌజన్యతో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జైళ్లు, ఫైర్ శాఖల్లో నియామకాలు చేపట్టలేదని, అందుకే ఎక్కువ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం సుమారు 6వేల పోలీస్ కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేసిందని గుర్తు చేశారు. వారికి గతంలో ఇచ్చే రూ.4,500 స్టైపండును ముఖ్యమంత్రి రూ.12 వేలకు పెంచారని, దీంతో శిక్షణలో ఉన్న కానిస్టేబుల్ అభ్యర్థులందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలోనే జైళ్ల శాఖలోనూ నియామకాలు చేపడుతామని వెల్లడించారు. నెల్లూరు పోలీసుల పనితీరును హోంమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రౌడీయిజాన్ని రూపు మాపేందుకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని కితాబిచ్చారు. తరచూ నేరాలకు పాల్పడేవారు, రౌడీషీటర్లు, గంజాయి మూకల్లో పరివర్తన తీసుకొచ్చేందుకే వారిని రోడ్లమీద నడిపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తొలుత నెల్లూరు జిల్లాలోనే ఎస్పీ చేపట్టారాని, ఈ ఒరవడి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని తెలిపారు.

## నెల్లూరు సెంట్రల్ జైల్‌ని తనిఖీ చేసిన హోం మంత్రి

వెంకటాచలం ( నెల్లూరు) జనవరి 9 ప్రభాతవార్త: నెల్లూరు సెంటర్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీలు పట్ల అధికారులు గానీ నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత తెలిపారు. శుక్రవారం సెంటర్ జైలను హోం మంత్రి అనిత తనిఖీ చేశారు. ఖైదీల వసతులు భోజన సదుపాయాలు తదితర విషయాలను ఖైదీల వద్ద నుంచి ఆరా తీశారు. జైల్లో ఉన్న ఖైదీలు పలు రకాల ప్రొడక్షన్ తయారు చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో జైలు శాఖ, ఫైర్ శాఖ, ఖాళీలు భర్తీ చేయలేదు. త్వరలో నియామకాలు చేపడతామన్నారు. రౌడీ మూకలు ఆట కట్టించి రౌడీ షీటర్ల పై పీడీ యాక్ట్, గంజాయి పై ఉక్కు పాదం మోపడం నెల్లూరు పోలీస్ శాఖ పనితీరు బాగుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై 18 నుండి ఇంటింటి ప్రచారం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఉపాధి హామీ చట్టం విషయంలో 100 రోజులను 150 రోజులు చేసినట్లుగా ప్రత్యేకంగా చెబుతున్నారు. కానీ దీనికోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురానక్కరలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పాత చట్టాన్నే 150 చేస్తే సరిపోద్ది కదా అన్నారు. శుక్రవారం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ... వామపక్షాలు కూలీలతో కలిసి ఉపాధి హామీ చట్టం విషయంలో 200 రోజులు చేయాలని, రూ.600 కనీసం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. అయితే ఈరోజు ఆచరణలో కనీసం 50 రోజులు కూడా లేవన్నారు. కనీస వేతనాన్ని నిర్ణయిస్తే రూ.250 కూడా రావడం లేదన్నారు. దాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి మొత్తాన్నీ నాశనం చేసి చట్టాన్నే మార్చేసి పథకాన్ని ఎత్తేసే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి 31వ తేదీ వరకు ర్యాలీల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు. ప్రతీ ఇంటికి తిరిగి కరపత్రం ఇచ్చి వారికి వాస్తవాలను చెప్పి సంతకాలను సేకరించి అధికారులకు కూడా మహజర్లను ఇస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, పాత చట్టాన్ని పునరుద్ధరించకపోతే ఒక జాతీయ స్థాయి ఉద్యమాన్ని చేపట్టేందుకు వామపక్ష పార్టీలన్నీ సన్నద్ధమవుతున్నాయని ఉద్ఘాటించారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, చేతి వృత్తిదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అత్యధిక పేద ప్రజానీకం ఈ వాస్తవాలను గుర్తించి సిపిఎం చేపట్టనున్న ఇంటింటికి ప్రచారాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీ సంఘాలు, ఉపాధి సంఘాలు కలిసి గ్రామగ్రామాల్లో సమావేశాలు పెట్టి వారందరినీ చైతన్యవంతం చేయాలని కోరారు. 14వ తేదీ భోగి పండుగ రోజున ఉపాధి హామీ చట్టాన్ని నాశనం చేస్తున్న కొత్త చట్టాన్ని కూడా భోగి మంటల్లో దగ్ధం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యతుంటే మేలు

### సిపిఐ డాక్టర్ కె.నారాయణ

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణం ఉంటేనే ఉభయ రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల ప్రయోజనాలకు మేలు జరుగుతుందని సీపీఐ కేంద్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ డాక్టర్ కె.నారాయణ అన్నారు.. అనవసరమైన సెంటిమెంట్లు రెచ్చగొట్టడం అవసరం లేదన్నారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేసి తెలంగాణ ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ముందుకు వచ్చి జల వివాదాలు, పోర్టులు, రవాణా వంటి అంశాలను పరస్పరం అనుసంధానంగా చర్చిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. "హైదరాబాద్ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఉపయోగపడాలి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని సహజ వనరులు హైదరాబాద్ అభివృద్ధికి దోహదపడాలి. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి కూర్చొని చర్చించుకోవడమే తెలుగు రాష్ట్రాలకు, తెలుగు ప్రజలకు శాశ్వత పరిష్కారం. అనవసరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం లేదు. అక్కడా, ఇక్కడా ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి తప్ప, నిజంగా తెలుగు ప్రజల శ్రేయస్సు కోరడం లేదు. ఈ విషయంలో ధైర్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని చర్చించి పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ఎవరి బెదిరింపులకు, బ్లాక్‌మైలింగ్‌కు లోబడాల్సిన అవసరం లేదు. ఈ దిశగా ముందడుగు వేయాలి" అని కమ్యూనిస్టు పార్టీ కోరుతోందన్నారు.

## టిటిడికి చంద్రబాబు అభినందన

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), జిల్లా యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఉత్తర ద్వార దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు కల్పించిన ఉత్తర ద్వార దర్శనంలో మొత్తం 7.83 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని సిఎం తెలిపారు. దర్శనం చేసుకున్న వారిలో 97 శాతం మంది సామాన్య భక్తులే ఉండటం ఎంతో సంతోషకరమని, ఇది అభినందనీయమని పేర్కొన్నారు. క్యూలైన్ల పర్యవేక్షణ, అన్నప్రసాదం అందించడం నుంచి భక్తులకు కల్పించిన ప్రతి సౌకర్యంలోనూ యంత్రాంగం తీసుకున్న జాగ్రత్తలు మంచి ఫలితాలను ఇచ్చాయని చంద్రబాబు కొనియాడారు. శ్రీవారి భక్తులు పూర్తి సంతృప్తి చెందేలా వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో, తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేందుకు భక్తులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## దుర్గమ్మవారిసేవలో గణపతి సచ్చిదానంద స్వామి

ఇంద్రకీలాద్రి, జనవరి 8, ప్రభాతవార్త: దుర్గమ్మవారిని శుక్రవారం అవధూత దత్త పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి, శిష్యులు శ్రీ దత్త విజయానంద స్వామి దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి ఆహ్వానం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వాదాలు అందించారు.

## ఓటమి భయంతో జగన్ నీతులు

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అరాచక పాలనతో అతలాకుతలం చేసిన జగన్‌మోహన్ రెడ్డి, ఇప్పుడు ఓటమి భయంతో నీతులు మాట్లాడటం హాస్యాస్పదమని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. నిన్న జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు టిడిపి కేంద్ర కార్యలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ప్రజలు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారంటేనే సమాజం ఆయన్ని ఎంతగా అసహ్యించుకుంటుందో అర్థమవుతోంది. ఆ ఓటమికి బాధ్యత వహించాల్సింది పోయి, అది ప్రజల తప్పే అన్నట్లుగా జగన్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం. సభ్య సమాజం తిరస్కరించిన వ్యక్తి కూడా బుద్ధి తెచ్చుకోకుండా ఇంకా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో ఉనికి కోసం జగన్ పడుతున్న పాట్లు చూస్తుంటే జాలి వేస్తోందన్నారు. గత ఐదేళ్లలో రాయలసీమ ప్రజల జీవితాలను నాశనం చేసి, ఇప్పుడు రాయలసీమ ఉద్ధారకుడిలా మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మీ అరాచకాలు చూసి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా ప్రజలు మిమ్మల్ని ఓడించే పరిస్థితికి వచ్చారు. అయినా మీలో ఏమాత్రం మార్పు రాలేదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 63 మంది మావోల లొంగుబాటు

నయారాయ్‌పూర్, జనవరి 9: ఛత్తీస్‌గఢ్‌లో జనజీవన స్రవంతిలో కలిసేందుకు 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జిల్లా ఎస్‌పి గౌరవ్‌రాయ్ ఎదుట లొంగిపోయిన వారిలో 36 మంది మావోయిస్టులపై ఒక కోటి 19 లక్షల 50 వేల రూపాయలు రివార్డులు కూడా కొనసాగుతున్నాయి. లొంగిపోయిన వారిలో 18 మంది మహిళా కేడర్ కూడా ఉన్నారు దర్భా డివిజన్‌లో వీరంతా క్రియాశీలకంగా ఉన్నారని, పశ్చిమబస్తర్, దక్షిణ బస్తర్, మాడ్ ప్రాంతాల్లో లొంగిపోయిన మావోయిస్టులుచురుకుగా పనిచేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పొరుగుననే ఉనన ఒడిశాలో కూడా మావోయిస్టులు లొంగిపోతున్నారని, ప్రస్తుతం లొంగిపోయిన వారిలో ఏడుగురు మావోయిస్టులు 8 లక్షలు చొప్పునరివార్డులు ఉన్నాయన్నారు. మరో ఏడుగురిపై రూ.5 లక్షల చొప్పున రివార్డులున్నాయి. ఎనిమిది మందిపై రెండులక్షలుచొప్పున రివార్డులుంటే 11 మంది మావోలపై లక్ష చొప్పున రివార్డులు కొనసాగుతున్నట్లు ఎస్పీ రాయ్ తెలిపారు. తీవ్రస్థాయి మావోయిస్టు సంఘటనల్లోనే వీరంతా పాల్గొన్నారు. పోలీసులతో ఎదురుకాల్పులు, ఐఇడిపేలుళ్ల, అరాచకం, హత్య, కాల్పులు జరిపిన సంఘటనల్లో పాల్గొన్నారన్నారు.

## ఫెమా కేసులో కాకినాడ సీపోర్ట్స్‌కు ఊరట

### జరిమానాతో విచారణ ముగింపు

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్‌పై ఫెమా (ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్) నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి కొనసాగుతున్న విచారణ ప్రక్రియ ముగిసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి ఖినో అబ్జెక్షన్‌ఖి సర్టిఫికెట్ పొందిన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2025 డిసెంబర్ 12న కాంపౌండింగ్ ఆర్డర్‌ను జారీ చేసింది. ఈ మేరకు ఈడీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అధికార వర్గాల సమాచారం ఆధారంగా, కాకినాడ సీపోర్ట్స్‌పై ఈడీ ఫెమా నిబంధనల కింద దర్యాప్తు చేపట్టింది. విచారణ అనంతరం 2024 సెప్టెంబర్ 5న అడ్జుడికేటింగ్ అథారిటీ ముందు ఈడీ ఫిర్యాదు చేసింది. సుమారు రూ. 22.88 కోట్ల విదేశీ చెల్లింపుల సమాచారం ఆలస్యంగా నివేదించడం, రూ.23.31 కోట్ల విలువైన షేర్ల జారీ తర్వాత ఫారం ఎఫ్‌సిజీపీఆర్ దాఖలులో జాప్యం, రూ. 7.21 కోట్ల విలువైన షేర్ల కేటాయింపులో ఆలస్యం వంటి ఉల్లంఘనలు జరిగినట్టు ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో 2024 సెప్టెంబర్ 30న కంపెనీతో పాటు సంబంధిత డైరెక్టర్లకు అడ్జుడికేటింగ్ అథారిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆ తర్వాత, కంపెనీ ఫెమా సెక్షన్ 15 ప్రకారం ఉల్లంఘనల పరిష్కారానికి ఆర్బీఐకి కాంపౌండింగ్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఆర్బీఐ సూచన మేరకు ఈడీ దీనికి అభ్యంతరం లేదని తెలిపింది. ఫలితంగా, రూ. 21.68 లక్షల జరిమానాను ఒక్కసారిగా చెల్లించాలనే షరతుతో ఆర్బీఐ కాంపౌండింగ్ ఆర్డర్ ఇచ్చింది. ఈ ఆదేశాలతో కంపెనీపై ఫెమా కింద కొనసాగుతున్న విచారణ ప్రక్రియతో పాటు తదుపరి న్యాయపరమైన చర్యలన్నింటికీ తెరపడినట్టు ఈడీ తన ప్రకటనలో స్పష్టం చేసింది.



# ఇరాన్‌లో ఖమేనీ వ్యతిరేక నిరసనలు ఉద్ధృతం

## పెహ్లవీ ప్రవాసంనుంచి రావాలని నిరసనకారుల నినాదాలు

### ఇంటర్నెట్ సేవలు బంద్ చేసిన సర్కార్

**టెహ్రాన్, జనవరి 9:** ఇరాన్ ప్రభుత్వంపై ఆ దేశ ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. పడిపోతున్న ఆర్థిక వ్యవస్థ, ఆకాశాన్ని తాకుతున్న ధరలు, నిరుద్యోగంతో విసిగిపోయిన ప్రజలు సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ నాయకత్వంలోని ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చారు. గత మూడు సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా టెహ్రాన్ వీధులు నిరసనకారులతో కిక్కిరిసిపోయాయి. నిరసనలు ఉద్ధృతం కావడంతో అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఆందోళనకారులు ఒకరు ఒకరికి కనెక్ట్ కాకుండా ఉండేందుకు దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. అంతర్జాతీయ టెలిఫోన్ కాల్స్, ల్యాండ్‌లైన్ సేవలు కూడా పనిచేయడం లేదు. గతంలో ఇలా ఇంటర్నెట్ ఆపివేసిన ప్రతిసారీ ప్రభుత్వం భారీ స్థాయిలో హింసాత్మక అణచివేతకు పాల్పడిందని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ప్రవాసంలో ఉన్న యువరాజు రెజా పహ్లవీ ఇచ్చిన పిలుపుతో నిరసనలు మరింత ఊపందుకున్నాయి. టెహ్రాన్ లోని పలు ప్రాంతాల్లో ప్రజలు 'పహ్లవీ తిరిగి రావాలి ఇస్లామిక్ రిపబ్లిక్ నశించాలి'అంటూ నినాదాలు చేశారు. 1979 విప్లవానికి ముందున్న రాచరికాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలు నినదించడం ప్రభుత్వంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇప్పటివరకు జరిగిన హింసలో 42 మంది మరణించగా, 2,270 మందికి పైగా నిరసనకారులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. శాంతియుత నిరసనకారులను చంపితే ఊరుకోబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. నిరసనకారులను చంపితే ఇరాన్ నరకాన్ని చూడాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై ఇరాన్ స్పందిస్తూ విదేశీ శక్తుల ప్రోద్బలంతోనే ఈ అల్లర్లు జరుగుతున్నాయని, శత్రువులకు సహకరించే వారిపై కనికరం చూపేది లేదని ఆ దేశ ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. మరోవైపు, డ్రోన్ల సహాయంతో నిరసనకారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తోంది.

# ముందు మీ దేశంపై దృష్టి పెట్టండి

## ట్రంప్ తీరుపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

**టెహ్రాన్, జనవరి 9:** ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోటువేసుకుంటున్న అల్లర్లపై ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు. తమ దేశంలో ఆందోళనకారులను హెచ్చరించిన ఆయన.. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తే లేదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉద్దేశిస్తూ.. ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారంటూ ఆందోళనకారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లవీ (గతంలో అమెరికా మద్దతుతో దేశాన్ని పాలించిన 'షా' వారసుడు) ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. గురువారం మొదలైన ఈ నిరసనలు శుక్రవారం ఉదయం వరకు కొనసాగాయి. ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ప్రభుత్వం నిలిపివేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం గమనార్హం.

ఈ నేపథ్యంలోనే స్పందించిన సుప్రీం లీడర్.. యువత ఏకతాటిపై ఉండాలని, దేశం ఐకమత్యంగా ఉన్నప్పుడే ఎలాంటి శత్రువునైనా ఎదుర్కోవచ్చన్నారు.

# క్రిమినల్ సిండికేట్‌లా లాలూ కుటుంబం: ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 9:** భూ కుంభకోణం కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ కోర్టు ఆర్జేడీ నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఐఆర్‌సిటిసి ఐఆర్‌సిటిసి కుంభకోణంలో లాలూ కుటుంబం క్రిమినల్ సిండికేట్‌లా వ్యవహరించిందని పేర్కొంది. ఈ కేసులో తమను నిర్దోషులుగా విడుదల చేయాలని లాలూ కుటుంబం వేసిన పిటిషన్ ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. సిబిఐ అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం లాలూ కుటుంబసభ్యులను, సహాయకులను కుట్రదారులుగా పేర్కొంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి, కుమారులు తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్, కుమార్తె మిసా భారతితో సహా ఆయన కుటుంబ సభ్యులు ఉద్యోగానికి బదులుగా భూమిని స్వాధీనం చేసుకున్నట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ కోర్టు పేర్కొంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌తో పాటు ఇతరులపై అవినీతి నిరోధక చట్టం కింద అభియోగాలు నమోదు చేసింది. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాల కేటాయింపులో అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి.

ఆ సమయంలో భారతీయ రైల్వేలోని వివిధ జోన్లలో అనేక మందిని గ్రూప్ డి పోస్టుల్లో నియమించారు. దీనికి బదులుగా వారి భూములను లాలూ ప్రసాద్ కుటుంబసభ్యులతో పాటు ఓ ప్రైవేట్ కంపెనీకి బదిలీ చేశారని సిబిఐ ఆరోపించింది. దీంతో మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద ట్రయల్ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు మోపింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ లాలూ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు.

# గుజరాత్‌ను 12సార్లు వణికించిన భూప్రకంపనలు



**అహ్మదాబాద్, జనవరి 9:** గుజరాత్ రాజ్‌కోట్‌ను వరుస భూకంపాలు వణికించాయి. కేవలం 24 గంటల వ్యవధిలోనే పదికిపైగా సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత స్వల్ప స్థాయిలోనే నమోదైంది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సౌరాష్ట్ర ప్రాంతంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ దాదాపు 12 సార్లు భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 2.6 నుంచి 3.8 మధ్య నమోదైంది. రాజ్‌కోట్ జిల్లాలోని మూడు తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు గాంధీనగర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మోలాజికల్ రీసెర్చ్ తెలిపింది.

ఉప్లేటా, ధోరాజీ, జెట్‌పూర్ తాలూకాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు పేర్కొంది. ఉప్లేటాకు తూర్పు ఈశాన్య దిశలో 27 నుంచి 30 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది.

# ట్రేడ్ డీల్‌పై ఎడతెగని 'వార్'



- పరస్పర ప్రయోజనాలుండాలి: భారత్ - ట్రంప్‌కు మోడీ ఫోన్ చేస్తే ఓకే: యుఎస్
- గత యేడాది 8సార్లు ఫోన్ సంభాషణ - భారత్ విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన - వెనిజులా చమురు భారత్‌కు సరఫరా - ట్రంప్ సర్కార్ తాజా యోచన
- అందుకే రష్యా చమురుపై ఆంక్షలు - 500శాతం సుంకాల హెచ్చరికలు

**న్యూఢిల్లీ/వాషింగ్టన్, జనవరి 9:** భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మాటల యుద్ధం మొదలైంది. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేయకపోవడంతోనే వాణిజ్య ఒప్పందం ఆలస్యానికి ప్రధాన కారణమని యుఎస్ వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆరోపించారు. లుట్నిక్ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఖండించారు. గతేడాది మోడీ-ట్రంప్ 8 సార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారని ఆధారాలతో సహా బయటపెట్టారు. ఆ సంభాషణల్లో వాణిజ్య ఒప్పందంలోని పలు అంశాలు చర్చకు వచ్చాయని తెలిపారు. ద్వైపాక్షిక భాగస్వామ్యం బలోపేతంపైనా వారు చర్చించారన్నారు. ఇరు దేశాధినేతల మధ్య పరస్పర గౌరవంతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కూడా చెప్పారు.

పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందాన్ని అమెరికాతో కుదుర్చుకునేందుకు భారత్ సిద్ధమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పునరుద్ఘాటించారు. దీనిపై గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయని, కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామని ఆయన తెలిపారు. ఈ చర్చలకు తప్పుడు వ్యాఖ్యానాన్ని జోడిస్తూ దుష్ప్రచారం జరిగిందన్నారు. శుక్రవారం రోజు దిల్లీలో భారత విదేశాంగ శాఖ వారాంతపు మీడియా సమావేశంలో ఈ వివరాలను రణధీర్ జైస్వాల్ చెప్పారు. సమతూకంగా, పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందం కోసం గత ఏడాది కాలంగా వివిధ విడతల్లో అమెరికా, భారత్ సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక అనుబంధాన్ని కలిగిన భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థల మధ్య వీలైనంత త్వరగా ట్రేడ్ డీల్ జరగాలని కోరుకుంటున్నట్లు రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపై తమకు అవగాహన ఉందని, ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.

**మోడీ మౌనం వల్లే వాణిజ్య ఒప్పందం ఆలస్యం: లుట్నిక్**

భారత్-అమెరికా ట్రేడ్ డీల్ చర్చల వేళ అగ్రరాజ్య వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోడీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణమని వెల్లడించారు. 'మామూలుగా అయితే ఒప్పందం కొలిక్కి వచ్చింది. స్పష్టంగా చెప్పాలంటే.. ఇది ఆయన (ట్రంప్) ఒప్పందం. దానికి ముగింపు రావాలంటే.. ట్రంప్‌కు మోడీ కాల్ చేయాల్సి ఉంది. అయితే ఇది భారత ప్రభుత్వానికి రుచించలేదు. మోడీ చివరకు ఫోన్ చేయలేదు. మేము ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, వియత్నాంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. భారత్‌తో వాటికంటే ముందే ఒప్పందం జరుగుతుందని ఊహించాం. అలా జరగకపోవడంతో ఇంతకుముందు అంగీకరించిన వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా వెనక్కి తీసుకుంది. దానిపై ఇప్పుడు మేం ఆలోచించడం లేదు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం చర్చలు కొలిక్కి వస్తోన్న సమయంలో ఆ దేశ ప్రధాని కీర్‌స్టార్మర్ ట్రంప్‌నకు కాల్ చేశారు.

ఆ రోజే డీల్ ముగింపునకు వచ్చింది. తర్వాతి రోజు మీడియా సమావేశంలో దాని గురించి ఇరువురు నేతలు ప్రకటించారు' అంటూ భారత్, బ్రిటన్ మధ్య పోలిక తెచ్చారు.

మోడీ ఫోన్ చేయడానికి నిరాకరించినప్పటికీ.. ఇంకా ఫోన్ చేయడానికి అవకాశం ఉందని లుట్నిక్ ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేయడం


## భారత్‌కు వెనిజులా చమురు!

రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించుకోవాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి తీసుకువస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌కు వెనిజులా చమురు విక్రయించడానికి ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. అమెరికా నియంత్రణలో ఉన్న కొత్త చట్టం కింద భారత్‌కు చమురును విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. వెనిజులా నుంచి అమెరికాకు 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును అప్పగించనున్న నేపథ్యంలో దానిని ప్రపంచ దేశాలకు విక్రయించాలని అమెరికా యోచిస్తోందని.. అందులోభాగంగా భారత్‌కు కూడా చమురును అమ్మడానికి సిద్ధంగా ఉందని తెలిపాయి. వెనిజులా చమురుపై యుఎస్ రిఫైనరీలే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొన్నాయి. వెనిజులాలోని తాత్కాలిక అధికారులు అధిక నాణ్యత గత 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును యుఎస్‌కు అప్పగించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం. వెనిజులా నుంచి సేకరించిన చమురును మార్కెట్ ధరకే విక్రయిస్తామని.. ఆ డబ్బు తమ నియంత్రణలోనే ఉంటుందని ఆయన తెలిపారు. ఆ డబ్బును వెనిజులా, అమెరికా ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ ప్రణాళికను తక్షణమే అమలు చేయాలని ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్‌కు తాను ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చమురు నిల్వలను నౌకల ద్వారా రవాణా చేసి.. నేరుగా అమెరికా ఓడరేవులలో దించనున్నట్లు వెల్లడించారు.

# 'ఐప్యాక్' ఆఫీస్‌లో ఇడి సోదాలు - సిఎం మమత మెగా ర్యాలీ

**కోల్‌కతా, జనవరి 9:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ శుక్రవారం భారీ స్థాయిలో ఆందోళనను చేపట్టారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ మెగా ర్యాలీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోల్‌కతాలో ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ సహా ఆ సంస్థ కార్యాలయాలపై నిన్న ఇడి దాడులను నిరసిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కార్యాలయం బయట తృణమూల్ ఎంపిలు ఇప్పటికే నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ ప్రాంతంలో ఉన్న ఐ ప్యాక్ కార్యాలయంలో ఢిల్లీ లోని నాలుగుచోట్ల ఇడి సోదాలు చేసింది. కొన్ని హవాలా లావాదేవీలు, నగదు వ్యవహారాలు ప్రతీక్ జైన్ ద్వారా జరిగినట్లు నిర్దిష్ట ఆధారాలు ఉన్నాయని ఇడి చెబుతోంది. బొగ్గు స్మగ్లింగ్ రాకెట్‌తో సంబంధం ఉన్న ఒక హవాలా ఆపరేటర్ ద్వారా ఐప్యాక్‌కు చెందిన ఇండియన్ పిఎసి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.కోట్లలో లావాదేవీలు జరిగాయని ఇడి వర్గాలు వెల్లడించాయి. సోదాల గురించి తెలిసిన వెంటనే జైన్ నివాసానికి మమత హుటాహుటిన చేరుకున్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఈ సోదాలు జరిగాయని, ఇవి రాజ్యాంగ విరుద్ధమని దీదీ మండిపడ్డారు. మా పార్టీ పత్రాలను, హార్డ్‌డిస్క్‌లను ఇడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల సమాచారం కూడా ఉంది. అందుకే వాటిని నేను వెనక్కి తెచ్చేశాను అని మమత తెలిపారు. అయితే చట్టపరమైన దర్యాప్తును మమత అడ్డుకున్నారని, ఆమెతో కలిసి రాష్ట్ర పోలీసులు కీలక ఆధారాలను బలవంతంగా తీసుకుపోయారని ఢిల్లీలోని ఇడి కార్యాలయం ఆరోపించింది. ఈ పరిణామాలపై ఇరు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యవహారంలో తక్షణ విచారణ చేపట్టాలని కోల్‌కతా హైకోర్టును ఇడి కోరింది. అయితే దీనిపై న్యాయస్థానం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చట్టబద్ధమైన పాలనకు బెంగాల్ అతీతమని మమత చూపించే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి విమర్శించింది.

ప్రతి ఎన్నిక ముందు ఆమె ఇలాంటి డ్రామాలే చేస్తుంటారని ఎద్దేవా చేసింది. ఈ ర్యాలీని ముందే ఊహించామని పేర్కొంది.



# అమిత్‌షా ఆఫీసు ముందు టిఎంసి ఎంపిల ధర్నా



**న్యూఢిల్లీ, జనవరి 9:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయం ఎదుట తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు నిరసనకు దిగారు. మహువా మొయిత్రా, శతాబ్ది రాయ్, కీర్తి ఆజాద్, డెరెక్ ఒబ్రియన్ తదితరులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన సోదాలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈడీని ఆయుధంగా మారుస్తోందని తృణమూల్ నేతలు ఈ సందర్భంగా ఆరోపించారు. బెంగాల్‌లో ఓటమిని జీర్ణించుకోలేకే బీజేపీ ఇటువంటి సోదాలు చేయిస్తోందని విమర్శించారు. అమిత్ షా ఆదేశాల మేరకే ఈడీ పనిచేస్తోందని నినాదాలు చేశారు. నిరసన ఉద్ధృతంగా మారడంతో పోలీసులు ఎంపీలను అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. తాము పూర్తిగా శాంతియుతంగా ఆందోళన చేపట్టామని, అయినా పోలీసుల తీరు దురుసుగా ఉందని మహువా మొయిత్రా, డెరెక్ ఒబ్రియన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసనలకు కూడా చోటు లేకుండా చేస్తున్నారని వారు అన్నారు. ఈ పరిణామాలపై తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ ఎక్స్ వేదికగా స్పందించారు. నేరగాళ్లకు రివార్డులు, అత్యాచార నిందితులకు బెయిల్ ఇస్తూ, నిరసన వ్యక్తం చేసిన వారిని జైలుకు పంపే విధానం బీజేపీ పాలనలో కొనసాగుతోందని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుతూ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధానాలను బెంగాల్ ప్రజలు అంగీకరించరని, బీజేపీని ఓడించేందుకు తాము శక్తిమేర కృషి చేస్తామని ఆయన అన్నారు.

# వాతావరణ మార్పులతో వేడెక్కుతున్న మహాసముద్రాలు

**న్యూయార్కు, జనవరి 9:** వాతావరణ కాలుష్యంలో సంభవిస్తున్న పెను మార్పుల కారణంగా ప్రపంచదేశాల చుట్టూ ఉన్న మహాసముద్రాలు గత ఏడాది రికార్డు స్థాయిలో వేడెక్కాయి. ఆధునిక పద్ధతుల్లో రికార్డులను నమోదు చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇదే అత్యధికమని శుక్రవారం విడుదలైన ఒక అంతర్జాతీయ అధ్యయనం వెల్లడించింది. అడ్వాన్సెస్ ఇన్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ నివేదిక, సముద్ర గర్భంలో పెరిగిన ఉష్ణం పెను ప్రమాదాలకు సంకేతమని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా 31 పరిశోధనా సంస్థలకు చెందిన 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. వారి విశ్లేషణ ప్రకారం గతేడాది సముద్రాలు గ్రహించిన ఉష్ణం ఏకంగా 23 జెట్టా జౌల్స్‌గా నమోదైంది. 2023 వరకు 37 ఏళ్ల పాటు ప్రపంచం వినియోగించిన విద్యుచ్ఛక్తితో సమానం. సముద్ర ఉపరితలం నుంచి 2,000 మీటర్ల లోతు వరకు ఉష్ణోగ్రతలు చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయని పరిశోధకులు నిర్ధారించారు. ముఖ్యంగా అట్లాంటిక్, నార్త్ పసిఫిక్, దక్షిణ మహాసముద్ర ప్రాంతాల్లో ఈ వేడి అత్యంత వేగంగా పెరిగింది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత 2025లో మూడో అత్యధికంగా నమోదైంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు భూమిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సముద్రపు నీరు ఎక్కువగా ఆవిరై, వాతావరణంలో తేమ పెరగడానికి ఇది కారణమవుతోంది. దీని ఫలితంగా ఆగ్నేయాసియా, మెక్సికోలలో భారీ వరదలు, మధ్యప్రాచ్యంలో తీవ్ర కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సముద్రాలు ఇలా వేడెక్కడం వల్ల నీరు వ్యాకోచించి సముద్ర మట్టాలు పెరుగుతాయని, తుపానులు మరింత బలపడతాయని వారు హెచ్చరించారు. భూమిపై వేడి తగ్గేంత వరకు సముద్ర ఉష్ణోగ్రతలు ఇలాగే రికార్డులు సృష్టిస్తూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# సంక్షిప్తంగా..

## ఊగిసలాడుతోన్న విదేశాంగ విధానం : ఖర్గే



**న్యూఢిల్లీ, జనవరి 9:** ప్రధాని నరేంద్రమోడీ సర్కారు విదేశాంగ విధానం ఊగిసలాడుతోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. విదేశాంగ విధానంలో స్థిరత్వం లేకపోవడం వల్ల దేశ ప్రజలు మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం చైనా కంపెనీలు బిడ్స్ దాఖలు చేయకుండా ఐదేళ్ల క్రితం అమలులోకి తెచ్చిన పరిమితులను తొలగించాలనే కేంద్రం యోచనను ఖర్గే తప్పుపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. 'దేశాన్ని తలవంచనివ్వను' అని ప్రధాని మోడీ చెప్పగా, ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా కనిపిస్తోందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. రెండు తాజా ఉదాహరణలను చూస్తే, చైనా కంపెనీలకు భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కేటాయింపుపై ఐదేళ్లుగా ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే యత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## శబరిమల ఆలయ ప్రధాన పూజారి అరెస్టు



**తిరువనంతపురం, జనవరి 9:** శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శబరిమల తంత్రి కందరారు రాజీవరును సిట్ అధికారులు అరెస్టు చేశారు. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్‌పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన సిట్ అధికారులు బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఉన్ని కృష్ణన్ పొట్టిని శబరిమలకు తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు.

## బ్రిటన్ బయలుదేరిన విమానాలు దారిమళ్లింపు

**న్యూఢిల్లీ, జనవరి 9:** బ్రిటన్ బయలుదేరిన రెండు ఎయిర్ ఇండియా విమానాలు దారి మళ్లాయి. ప్రతికూల వాతావరణం కారణంగా బ్రిటన్‌లోని వేర్వేరు ఎయిర్‌పోర్టుల్లో అవి ల్యాండ్ అయ్యాయి. ఎయిర్ ఇండియా సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. గతేడాది డిసెంబరు 8న ముంబై నుంచి లండన్‌లోని హీత్రూకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా హీత్రూ ఎయిర్‌పోర్ట్‌పై ఆ విమానం చక్కర్లు కొట్టింది. చివరకు ఆ విమానం దారి మళ్లింది. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. అదే రోజున పంజాబ్‌లోని అమృత్‌సర్ నుంచి బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌కు మరో ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా బర్మింగ్‌హామ్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కాలేకపోయింది. గాలిలో రౌండ్లు కొట్టిన ఆ విమానాన్ని చివరకు లండన్‌లోని హీత్రూకు మళ్లించారు. ఆ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఆ రెండు విమానాలు గమ్యస్థానాలు మారినట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది.

## పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు బెదరింపులు




**కోల్‌కతా, జనవరి 9:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రైడ్స్‌పై హై డ్రామా తర్వాత పశ్చిమ బెంగాల్ గవర్నవర్ సీవీ ఆనంద బోస్‌కు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. ఆయనను పేల్చివేస్తామని అందులో బెదిరించారు. దీంతో గవర్నర్ కార్యాలయం, అధికారిక నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. గవర్నర్ బోస్‌కు వచ్చిన బెదిరింపు ఈమెయిల్ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని హోం మంత్రిత్వ శాఖకు సమాచారం అందించారు. బొగ్గు అక్రమ రవాణా కేసుకు సంబంధించి అధికార టీఎంసీ రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ ప్యాక్ కార్యాలయంపై ఈడీ అధికారులు గురువారం రైడ్ చేశారు. దీంతో టీఎంసీ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. సీఎం మమతా బెనర్జీ వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆమె పార్టీకి సంబంధించిన కీలక ఫైల్‌ను తీసుకెళ్లారు. తమ రాజకీయ వ్యూహాలను కొల్లగొట్టేందుకు బీజేపీ ప్రయత్నించినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు.

# నెహ్రూ అంటే ఎంతో గౌరవం..ఆయన విధానాలు పూర్తిగా ఏకీభవించలేను:కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్

**తిరువనంతపురం, జనవరి 9:** భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలంగా నాటారని చెప్పిన కాంగ్రెస్ సీనియర్‌నేత శశిథరూర్ ఆయన విధానాలని గుడ్డిగా సమర్థించనని వ్యాఖ్యానించారు. కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలకు అర్హమైనవని పేర్కొన్నారు. 1962లో చైనా విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాల్లో తప్పులు ఉన్నాయన్నారు. దాని సాకుగా బీజేపీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఆయన పేరును దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. దేశంలోని సమస్యలన్నింటికీ ఆయనను మాత్రమే నిందించడం అన్యాయమని పేర్కొన్నారు. సమస్య ఏదైనా.. ప్రతిదానికీ నెహ్రూపైనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నేను నెహ్రూ అభిమానిని. ఆయన్ని ఆరాధిస్తాను. ఆయన పట్ల నాకు చాలా గౌరవం ఉంది. అలా అని ఆయన నమ్మకాలు, విధానాలన్నింటినీ నేను వంద శాతం సమర్థించను. నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలకు అర్హమైనవే. ముఖ్యంగా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని చాలా దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు మోదీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రజాస్వామ్య వ్యతిరేకులని నేను అనను. వారు ఖచ్చితంగా నెహ్రూ వ్యతిరేకులు. తమకు అను కూలంగా ఆయన పేరును దుర్వినియోగం చేస్తున్నారు.

# రేపే పిఎస్ఎల్‌వి-సి62 ప్రయోగానికి కౌంట్‌డౌన్


అన్వేష్ ఉపగ్రహం

సూళ్లూరుపేట, జనవరి 9 (ప్రభాతవార్త): ఎల్‌వీఎం3-ఎం6 భారీ విజయం తర్వాత మరో గగన విజయానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి పిఎస్‌ఎల్‌వి-సి62 రాకెట్ ద్వారా "ఎస్‌ఎల్‌వి-సి62 రాకెట్ ద్వారా జనవరి 12న ఉదయం 10 గంటల 17 నిముషాలకు అన్వేష్ (ఇఒఎస్-ఎన్1) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నది. దీనితో పాటు మరో 15 వాణిజ్య ఉపగ్రహాలను కూడా రోదశిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 10 గంటల 17 నిము షాలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. 24 గంటల పాటు ఈ కౌంట్ డౌన్ ప్రక్రియ కొనసాగి సోమవారం పిఎస్‌ఎల్‌వి-సి62 రాకెట్ నింగిలోకి ఎగురుతుంది. శ్రీహరికోట లోని ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఐఎఫ్)లో రాకెట్ అనుసంధాన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ ప్రయోగంలో 1,485 కేజీల బరువు ఉన్న అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రయోగి స్తున్నారు. ఇది అత్యంత కీలకమైన ఉపగ్రహం. ఇప్పటి వరకు భారత రక్షణ వ్యవస్థకు మూడోనేత్రంలా పనిచేసే భూపరిశీలన ఉపగ్రహాలను అనేకం ఇస్రో అంతరిక్షంలోకి పంపి ఉంది. భూపరిశీలన చేసిన తర్వాత సమాచా రాన్ని భూమికి చేరవేసే ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని ఈ ఉపగ్రహానికి అన్వేష్ అనే నామకరణం చేశారు. ఈ ఉపగ్రహం సైనిక అవసరాల నిఘా నిమిత్తం భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తూ సమాచారాన్ని భూతలంలోని కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది. ఈ ప్రయోగంలో స్పానిష్ చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కేజీల బరువు గల క్రిస్టల్ ఇనిషియల్ డెమాన్‌స్ట్రేటర్ (కెఐడి) క్యాప్సూ ల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. ప్రయోగా త్మకంగా ప్రయోగించిన క్యాప్సూల్‌ను తిరిగి భూవాతా వరణంలోకి ప్రవేశించడం కోసం దక్షిణ పసిఫిక్ మహాస ముద్రంలో ఓ స్ప్లాష్ డౌన్ జోన్‌ను గుర్తించారు. పిఎస్ ఎల్వి ప్రయోగాల్లో ఇది 64వది. ఇస్రో ప్రయోగిస్తున్న 104వ ఉపగ్రహ ప్రయోగం ఇది. చంద్రయాన్-1, మార్స్ ఆర్బిటల్ మిషన్, ఆదిత్య ఎల్1, ఆస్ట్రోశాట్ మిషన్ అనే ముఖ్యమైన ప్రయోగాల్లో ఉపగ్రహాలను గమ్యస్థానానికి చేర్చడంలో పిఎస్‌ఎల్‌వి రాకెట్ తన సత్తా చాటింది. 2017 సంవత్సరంలో ఒకేసారి 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఇస్రో రికార్డు సృష్టిం చింది. ప్రస్తుతం ఈ ప్రయోగంపై పార్ శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ నెలకొని ఉంది. పిఎస్‌ఎల్‌వి-సి61 మూడో దశలో ప్రయోగం ఆశించినంత విజయవంతం కాలేదు.


అనుసంధానం చేస్తున్న దృశ్యం

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి సమాచారశాఖ: మంత్రి పార్థసారథి



ఏలూరు, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో: పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థ వంతంగా ప్రజలలోనికి తీసుకు వెళ్లాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ముసునూరు ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం సందర్భంగా సమాచార శాఖ రాష్ట్ర కార్యాలయం ఏలూరు జిల్లా కార్యాలయానికు అందించిన వీడియో కెమెరాను సమాచార శాఖ సిబ్బందికి మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి సమాచార శాఖ వారధి లాంటిదన్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడం, వాటిపై ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం సమాచార శాఖ విధి అన్నారు. సమాచారశాఖను మరింత పటిష్టం చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. డివిజనల్ పౌర సంబంధాధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, గంగాధర్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శనం చేసే శక్తి సాహిత్య విమర్శకు ఉంది

### ప్రముఖ విమర్శకులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: సమాజానికి మార్గదర్శనం చేసే దిశానిర్దేశం చేసే శక్తి సాహిత్య విమర్శకు ఉందని ప్రముఖ విమర్శకులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో పాతికేళ్ల సాహిత్య విమర్శపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచపాళెం మాట్లాడుతూ.. సమాజమూ, సాహిత్యమూ, సాహిత్య విమర్శ, పరస్పర ఆధారితాల న్నారు. అయితే విమర్శ కూడా విమర్శకు నిలబడే స్థాయిలో ఉండాలన్నారు. రచయిత, సాహితీవేత్త తెలకపల్లి రవి మాట్లాడుతూ.. విమర్శను అర్థం చేసుకోవడం, అందులోనూ సాహిత్య విమర్శను అర్థం చేసుకోవడం అంత తేలిక కాదన్నారు. ఒక సృజనాత్మక ప్రక్రియను కొన్ని నిర్దిష్ట కొలబద్దలతో కొలవడం అనేది సరైనదా, కాదా అనేదే పెద్ద ప్రశ్నగా ఉందన్నారు. పునరుద్ధరణ కావాలా? పునర్వికాసం కావాలా? అనేది విమర్శకులు, సృజనశీలులు తేల్చుకోవాలన్నారు. ప్రముఖ సాహితీవేత్త గుంటూరు లక్ష్మీ ్మ నరసయ్య మాట్లాడుతూ.. గత పాతికేళ్లలో ప్రాంతీయ స్పృహతో, అస్తిత్వ స్పృహతో వచ్చిన విమర్శలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక మహోత్సవం అధ్యక్షులు మనోహర్ నాయుడు, చినుకు మాస పత్రిక సంపాదకులు నందూరి రాజగోపాల్ పాల్గొనానరు.

### చిరస్థాయిగా కమ్యూనిజం, మార్క్సిజం

ప్రపంచ పరిస్థితులు ఎంత మారినా కమ్యూనిజం, మార్క్సిజం చిరస్థాయిగా ఉంటాయని వక్తలు అభిప్రాయపడ్డారు. పుస్తక మహోత్సవంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తకాలను ఆవిష్కరించారు. సభకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో ఆర్వీ రామారావు రాసిన శతవసంతాల అరుణ పథ్మం, డాక్టర్ దేవరాజు మహారాజు రాసిన మానవ చరిత్ర ఎక్కడ ప్రారంభమైంది?, సైన్స్‌కు దేశంలో గడ్డుకాలం పుస్తకాలను, నికొలై ఇవనోవ్ రాసిన కార్ల్ మార్క్స్ జీవిత సంగ్రహాంలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ.. శతవసంతాల అరుణపథం అనే పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ దేశానికి కమ్యూనిస్టులు ఏం చేశారనే ప్రశ్నకు సమగ్ర సమాధానం ఈ పుస్తకంలో లభిస్తుందన్నారు. ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ.. ప్రస్తుత కార్పొరేట్ యుగంలో శాస్త్రవిజ్ఞాన పరిశోధనలు వాణిజ్యాత్మకంగా మారాయన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య సి.నరసింహారావు... కారల్‌మార్క్స్ జీవిత సంగ్రహం పుస్తకాన్ని పరిచయం చేస్తూ మార్క్సిజానికి వైఫల్యం లేదనీ, దాని అమలులోనే వైఫల్యాలున్నాయన్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల శ్రీరామ్‌కు జన నీరాజనం

- జగ్గయ్యపేటలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన శ్రీరామ్
- ఎమ్మెల్యే రాజగోపాల్, నెట్టెం రఘురామ్‌తో కలిసి విగ్రహావిష్కరణ
- హెలికాప్టర్‌తో పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న నేతలు



అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో: ఎన్టీఆర్ జిల్లా పర్యటనలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్‌కు అభిమానులు నీరాజనాలు పలికారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వత్సవాయి మండలం దబ్బాకుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ముందుగా శ్రీరామ్‌కు చిలకల్లు టోల్గేట్ దగ్గర నుంచే పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ స్వాగతం పలికారు. కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీతో భారీ జన సందోహం కనిపించింది. జగ్గయ్యపేటలో పాటిబండ్ల ప్రభాకర్ నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలతో సమావేశమై అక్కడే అల్పాహారం చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) నివాసానికి వెళ్లగా.. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన వెంట తరలివచ్చారు. ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్‌తో కలసి టి.డి.జనార్దన్ స్వగ్రామం లింగాలకు వెళ్లారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మక్కపేటలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముందుకు సాగారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి లోని చిల్లకల్లు సెంటర్‌లో వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేయగా అక్కడ అభిమానులు హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. ర్యాలీ మొదలైనప్పటి నుంచి వేలాది మంది శ్రీరామ్ వెంట కదిలారు. ఎక్కడ చూసినా జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై లోకేష్, జై పరిటాల, జై శ్రీరామ్ అన్న నినాదాలు వినిపించాయి. ఆ తర్వాత భారీగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ హెలికాప్టర్‌తో పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. జగ్గయ్య పేటలో మీరు చూపించిన అభిమానాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్‌లో యువత భవిష్యత్‌లో మార్పుకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నుంచి పుట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. శ్రీరాముడు అయోధ్య నుంచి అరణ్యంలోకి వచ్చాకనే దేవుడయ్యాడన్నారు. దేవుడు ఎలా ఉంటారో తెలియని వారికి తన సినిమాల ద్వారా ఎన్టీఆర్ చూపించారన్నారు. అలాగే ఆయన ప్రజల్లోకి వచ్చి నిజమైన దేవుడ య్యారన్నారు. నందమూరి తారకరామరావు అమ్ములపొదిలో అనుభవాలు మాత్రమే ఉంటాయనుకుంటే పొరపాటని.. అందులో పరిటాల రవి లాంటి బ్రహ్మాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. పరిటాల రవికి రాజకీయ భిక్ష పెట్టడమే కాదు.. ప్రాణ భిక్ష కూడా పెట్టారన్నారు. పరిటాల రవి ఎన్టీఆర్‌ను తన తండ్రిగా భావించి చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆ రోజు పరిటాల రవి ప్రాణం కాపాడి మా కుటుంబానికి మాత్రమే మేలు చేయలేదని ప్రజల కోసం మా ప్రాంతాన్నే కాపాడారన్నారు. పరిటాల రవికి ప్రాణం పోసి అనంతపురం జిల్లాను కాపాడుకున్నారన్నారు. 1983 జనవరి 9న రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని పారద్రోలిన రోజన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సంతకం చేసి ఉమ్మడి రాష్ట్ర దిశ, దశను మార్చారన్నారు. ఆ తర్వాత గత ఐదేళ్లలో అప్పటి పరిస్థితులు కనిపించాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అరాచకపాలన చూసి మమ్మల్ని కాపాడే వారు లేరా అని భయపడుతూ, ఆందోళన తో ప్రజలు బ్రతికారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల నుంచి వచ్చిన నాయకుడే నారా లోకేష్ అన్నారు. యువగళం అనేది పాదయాత్ర కాదు అది ఒక తిరుగుబాటు అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజు ప్రజల రక్తంలో ఎలా వేడి పుట్టించారో అలాగే యువగళంతో లోకేష్ ప్రజల్ని ముందుకొచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరోసారి గత పరిస్థితులు రాకుండా నారా లోకేష్ నాయకత్వంలో మనం ముందుకు నడుద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు.



## భవానీ ద్వీపంలో సంప్రదాయ కళా వైభవం

విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం రెండో రోజు భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు నగర ప్రజలు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాలు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. యువత ప్రదర్శించిన నైపుణ్యం అందరినీ ఆకర్షించింది. అలాగే, ప్రసిద్ధ నగాడా వాయిద్య కళాకారుల ప్రదర్శన ఉద్రూతలూగించి, కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ ్మశ పాల్గొని కళాకారులను అభినందించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా సరదాగా నగాడా వాయిద్యం వాయించి ప్రేక్షకులను అలరించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో ఇలాంటి ఉత్సవాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న అమరావతోత్సవం ప్రజల్లో మంచి స్పందన పొందుతోందని నిర్వాహకులు తెలిపారు. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా వంటకం భేష్!

- ప్రపంచానికి తెలుగువారిచ్చిన విలువైన బహుమతి కొండపల్లి బొమ్మలు
- యూరోపియన్ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్



విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రాచీన చరిత్ర, సహజసిద్ధమైన రంగులు, పర్యావరణహితమైన తయారీ విధానం అంతర్జాతీయ స్థాయిలో కొండపల్లి హస్తకళల పేరు ప్రఖ్యాతలకు ముఖ్య కారణమని యూరోపియన్ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్ తెలిపారు. తెలుగువారి కళా వైభవానికి నిలువుటద్దం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి హస్తకళలను శుక్రవారం కొండపల్లిలోని ఎపి టూరిజం శాఖ నిర్వహిస్తున్న కొండపల్లి ఎక్స్పీరియన్స్ సెంటర్ ను యూరోపియన్ యూనియన్ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీ ్మశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి పరిశీలించారు. ఐరోపా దేశాలకు, భారతీయ గ్రామీణ కళలకు ముఖ్యంగా తెలుగువారి సాంస్కృతిక వైభవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహం ఎంతో అద్భుతంగా ఉందనటానికి ఈ పర్యటన ఒక గొప్ప సాంస్కృతిక వారధిలా నిలుస్తుందని, హస్తకళాకారుల నైపుణ్యం ప్రపంచ స్థాయి ప్రశంసలకు అర్హమని అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్ పేర్కొన్నారు. స్థానిక సభ్యులు రమణరావు, తదితరలు రాయబారికి కొండపల్లి బొమ్మలను బహుకరించారు. కొండపల్లి కళాకారుల వేళ్ల కొనల్లో అద్భుతమైన మ్యాజిక్ ఉంది. ఒక సామాన్యమైన చెక్క ముక్కను అపురూపమైన కళాఖండంగా మార్చడం నిజంగా అద్భుతం. ఈ వారసత్వాన్ని కాపాడుతున్న కళాకారులకు నా అభినందనలు. ఈ పర్యటనలో ఆయన కళాకారులతో ముచ్చటించి, బొమ్మల తయారీలోని మెళకువలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

గుణదల పార్క్ హయత్ హోటల్‌లో ఈయూ రాయబారి హెర్వే డెల్ఫిన్ ఆంధ్రా వంటకాలు సాంప్రదాయమైన అరటికాయ అరిటాకులో భోజనం చేశారు. ఘాటైన గుంటూరు గోంగూర పచ్చడి, నాటుకోడి పులుసు రుచికి ఆయన ఆశ్చర్యపోయారు. రాయలసీమ స్పెషల్ ఉలవచారు, నెల్లూరు చేపల పులుసు విశేషంగా ఆకట్టుకున్నాయి. నోరూరించే పూతరేకులు, వేడి వేడి బొబ్బట్లు, పులిహోరా తిన్న తర్వాత, "యూరప్ డెజర్ట్‌లకు ఇవి ఏమాత్రం తీసిపోవు" అని అంబాసిడర్ ప్రశంసించారు. "ఆంధ్ర వంటకాల్లోని సుగంధ ద్రవ్యాలు, వాటి వెనుక ఉన్న సంప్రదాయం అద్భుతం. ఇక్కడి ప్రజల ఆత్మీయత ఆ వంటకాల్లో కనిపిస్తోందని అని అంబాసిడర్ పేర్కొన్నారు. స్టార్ హోటల్స్ అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి కూడా రాయబారితో ఉన్నారు.

## ఫ్లెమింగోకు సర్వం సిద్ధం



సూళ్లూరుపేట, జనవరి 9 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సర్వం సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన జూనియర్ కాలేజి మైదానంలో విలేఖరులతో మాట్లాడారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను అందరి విజ్ఞప్తుల మేరకు రెండురోజులకు పరిమితం చేయకుండా మూడురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతారని తెలిపారు. జూనియర్ కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు హైలైట్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఏడు మెగా ఫెస్టివల్స్‌లో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను చేర్చినట్లు తెలిపారు. ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిలో భాగంగా ఇరకం దీవికి బోటు షికార్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెద్దసంఖ్యలో ఉన్నాయని, వీటితో పాటు టూరిజం అభివృద్ధి చేస్తే మంచి అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. లేక్ టూరిజంలో భాగంగా ఫ్లెమింగో ఫెస్టివల్ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ సీఎం రాక సందర్భంగా సామాన్యులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆర్డీఓ కిరణ్మయి, డిఎస్పీ చెంచుబాబు, టూరిజం అధికారి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిక్కోలులో రథసప్తమికి అంకురార్పణ

- ఏడు రోజులు.. ఏడు రంగులు.. ఏడు చక్రాల స్ఫూర్తితో వేడుకలు
- జనవరి 19 నుంచి 25 వరకు ఉత్సవాలు
- ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



శ్రీకాకుళం, జనవరి 9 ప్రభాతవార్త: సూర్య భగవానుడి జన్మదినోత్సవమైన రథసప్తమి వేడుకలను ఈ ఏడాది ఏడు రోజుల పాటు రాష్ట్ర పండుగగా వైభవంగా నిర్వహిస్తున్నామని, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక చైతన్యం నింపేలా ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం అరసవల్లి దేవస్థాన ప్రాంగణంలో కర్టెన్ రైజర్ కార్యక్రమంతో రథసప్తమి ఉత్సవాలకు అధికారికంగా అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుని ఏడు గుర్రాలు, ఏడు రంగులు, శరీరంలోని ఏడు చక్రాలకు ప్రతీకగా జనవరి 19 నుంచి 25 వరకు ఏడు రోజుల పాటు విభిన్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అనంతరం ఉత్సవాల విశిష్టతను చాటిచెప్పే 'అరసవల్లి ప్రచార రథాన్ని' వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడు రోజుల ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ముందెన్నడూ లేని విధంగా శోభాయాత్రలు, హెలికాప్టర్ రైడ్స్, హాట్ ఎయిర్ బెలూన్ వంటి ప్రత్యేక ఆకర్షణలు ఉండనున్నాయని, కేఆర్ స్టేడియంలో సాంస్కృతిక ప్రదర్శనలు, ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో 'ఫుడ్ ఫెస్టివల్'ను నిర్వహిస్తామని చెప్పారు. ఈ అంకురార్పణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, జిల్లా ఆయుష్ వైద్యాధికారి జగదీష్, యోగా గురువులు కె. మురళీధర్, పాండ్రంకి మురళి, తంగి స్వాతి, మంత్రి సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, అరసవల్లి ఈఓ ప్రసాదరావు, సూర్య పతంజలి యోగా సెంటర్ విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఫిబ్రవరి 8 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- ఖచ్చితమైన ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి: కలెక్టర్




శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 9, ప్రభాతవార్త: శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 8వ తేదీ నుండి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా, స్వామిఅమ్మవార్లను సౌకర్యవంతంగా దర్శించుకునేలా ఖచ్చితమైన ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ శరణ్‌తో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం డీఎఫ్వోలు విగ్నేష్ అపోవా, నీరజ్, భవిత కుమారి, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరద్వాజ శర్మ, అనిల్ కుమార్, గుండ్ల గంగమ్మ, కాశీనాథ్, రేఖ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ శరణ్ మాట్లాడుతూ, సుమారు 3 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



## రాయచోటి-గాలివీడు రింగ్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**స్కూటర్ రైడర్ మృతి**

రాయచోటి టౌన్, జనవరి 9 ప్రభాతవార్త: రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్ రోడ్డు, ఆంధ్ర స్పైస్ హోటల్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు బస్సు ప్రమాదాన్ని తలపించే రీతిలో జరిగిన ఈ ఘటనలో స్కూటర్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో స్కూటర్‌లో ఉన్న పెట్రోల్ చిందరబడడంతో అగ్నిప్రమాదం కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో ఘటన స్థలంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.




# తెలుగు ప్రజలకు ప్రీతికరమైనది సంక్రాంతి పండుగ

**పైడా విద్యా సంస్థల అధినేత కృష్ణ ప్రసాద్ -సాంప్రదాయ దుస్తుల్లో అచ్చ తెలుగు పాటలకు దుమ్ము దులిపిన విద్యార్థిని విద్యార్థులు**

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ అంటేనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతికరమైన పండుగ అని పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం జైలు 8వ పేజీలో

## విశాఖ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగేలా

# అభివృద్ధి కార్యాచరణ

**ఇప్పటికే గ్లోబల్ స్థాయి గుర్తింపున్న నగరంలో వసతులు పెంపొందించాలి.. .. భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చేనాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు..డీఆర్సీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి డోలా బ్రాల వీరాంజనేయ స్వామి దిశానిర్దేశం..పలు అభివృద్ధి అంశాలపై సూచనలు అందజేసిన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**

విశాఖపట్నం- ప్రభాతవార్త

మహా విశాఖ నగరం కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేలా సమ్మిళిత అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యాచరణ రూపొందించాలని, మాస్టర్ మైండ్‌తో కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సూచించారు. ఇప్పటికే గ్లోబల్ స్థాయి గుర్తింపున్న మహా నగరంలో వసతులను మరింత పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల దశబ్దాల కల అయిన భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లన్నింటినీ పూర్తి చేయాలని నిర్దేశించారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించిన జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశంలో ఇన్చార్జి మంత్రి పాల్గొని, జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జీవీఎంసీ పరిధిలో ఎలాంటి యాడ్వెర్స్ న్యూస్ రాని విధంగా, జాతీయ స్థాయిలో అవార్డులు పొందే విధంగా పని చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులకు మద్యం సేవించి హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ, పట్టణ 8వ పేజీలో






## ఏపీ తీరప్రాంత సంస్కృతికి దర్పణంగా

# లైట్ హౌస్ ఫెస్టివల్

**లైట్ హౌస్ పర్యాటకం మంచి ఆలోచన -ఇలాంటి ఉత్సవాలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం -భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు -కనుల విందుగా విఖాఖ తీరంలో లైట్ హౌస్ ఉత్సవాలు ప్రారంభం**




# సంక్రాంతి వేళ 'చైనీస్ మాంజా'పై ఉక్కుపాదం

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్పీ తుహిన్ సిన్హా**

(నక్కపల్లి-ప్రభాతవార్త)

రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) అమ్మకాలు, నిల్వ, రవాణా వాడకంపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం దీనిపై పూర్తి నిషేధం ఉందని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సింథటిక్ దారం ద్విచక్ర వాహనదారుల మెడకు తగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. గాలిపటాలు ఎగురవేసే క్రమంలో చిన్నారుల వేళ్లు తెగి తీవ్ర రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకాశంలో ఎగిరే పక్షులు, వన్యప్రాణులు ఈ దారంలో చిక్కుకుని విలవిల్లాడి మరణిస్తున్నాయిని గుర్తు చేశారు. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందిఇది అగ్నిప్రమాదాలకు దారితీస్తుందని చెప్పారు. ఇది భూమిలో కలిసిపోని పదార్థం కావడం వల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుందని మాంజా అనేది పండుగ ఆటవస్తువు కాదు, అది ఒక ప్రాణాంతక ఆయుధం. మన ఆనందం ఇతరుల ప్రాణాలకు సంకటంగా మారకూడదు అని సూచించారు. జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా...జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది. బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం. నిషేధిత మాంజాను విక్రయించినా లేదా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

**తల్లిదండ్రులకు విజ్ఞప్తి..**

పిల్లలు కేవలం సాంప్రదాయ నూలు (కాటన్) దారంతో మాత్రమే గాలిపటాలు ఎగురవేసేలా చూడండి.పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో పెద్దలు పర్యవేక్షంచడం 8వ పేజీలో



# సింహాచలం మాజీ ఈవో త్రినాథరావుపై చర్యలకు ఆదేశం

**-పది రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం మెమో**



(ప్రభాతవార్త - సింహాచలం)

సింహాచలం దేవస్థానంలో గత ఏడాది చందనోత్సవం రోజున.. రక్షణగోడ కూలి ఏడుగురి మృతి చెందిన ఘటనపై అప్పటి ఈవో త్రినాథరావును బాధ్యుడిని చేస్తూ.. ఆయనపై చర్యలకు ప్రభుత్వం ప్రతిపాదించింది. 'ప్రసాద్ పథకం' అమలులో నిర్లక్ష్యం వహించడంపైనప్రభుత్వం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా త్రినాధరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తుంది. భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో త్రినాధరావు అలసత్వం వహించారని ఆ గతలపై వేసిన విచారణ కమిటీ రిపోర్టులో స్పష్టం చేసినట్టు తెలుస్తుంది. ఈ మేరకు త్రినాధరావును బాధ్యుడిని చేస్తూ చర్యలకు ప్రభుత్వం ప్రతిపాదించడంతో పాటు.. మెమో అందిన 10 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం త్రినాధరావుని ఆదేశించింది.

# 14న ముగ్గుల పోటీలు



(నక్కపల్లి, ప్రభాతవార్త )

రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా జరగనున్నాయి. అందులో భాగంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నక్కపల్లి మండలం ఉపమాక శివారు సారిపల్లిపాలెంలోని హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు అందజేయనున్నారు. నియోజకవర్గంలోని మహిళలు భారీ ఎత్తున సంక్రాంతి సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సహజ వనరుల స్థిర వినియోగమే..

# సమిష్టి భవిష్యత్తుకు మార్గం

**ఐ.ఐ.పి.ఇ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్**




# రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత




**10వేల కిలోమీటర్ల రోడ్లకు 3వేల కోట్లు కేటాయింపు : ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు**

# చింతూరు సిహెచ్‌లో స్వచ్ఛందంగా మార్చురి గదిని నిర్మించిన జమాల్ ఖాన్




## అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో..

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వార్షిక తనిఖీ




## పిండ్రంగి మోడల్ ప్రైమరీ పాఠశాలలో..

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



## నైతిక విలువలు, విశ్వసనీయతే జర్నలిస్టుకు అసలైన బలం

**వాస్తవ నిర్ధారణ జర్నలిజంలో అత్యంత కీలకం -జర్నలిస్టుల ఆరోగ్యశ్రీపై దృష్టి సారించాలి -వారికి వృత్తి నైపుణ్య శిక్షణ అందేలా చూడాలి -రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి -మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎస్ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు.. అసోసియేషన్ డైరీ అందజేత**

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



భావితరాలకు నాణ్యమైన, విశ్వసనీయ సమాచారం అందించాలంటే జర్నలిస్టులు మరింత రాటుదేలాల్సిన అవసరం ఉందని రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి అన్నారు. ఇందు కోసం జర్నలిస్టులకు నిరంతర వృత్తి నైపుణ్య శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన డైరీని ఆయనకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిజంలో వస్తున్న మార్పులు, మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లు, రిపోర్టర్ల పాత్ర వంటి అంశాలపై చర్చించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ప్రస్తుత కాలంలో జర్నలిస్టులు కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని లీడర్ రమణమూర్తి సూచించారు. వృత్తిపరమైన విలువలు, నైతిక ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు వాస్తవాలను చేరవేయడమే నిజమైన జర్నలిజమని ఆయన అన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాకుండా సమాజాన్ని దిశానిర్దేశం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. వాస్తవ నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్) జర్నలిజంలో అత్యంత కీలకం అన్నారు. నైతిక విలువలు, విశ్వసనీయతే జర్నలిస్టుకు అసలైన బలం అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ మీడియా పరిజ్ఞానంపై పట్టు సాధించాలి అన్నారు. నిరంతర శిక్షణ ద్వారానే జర్నలిస్టులు వృత్తిలో ముందుకు సాగగలరని, భావితరాలకు సరైన సమాచారం అందించే బాధ్యత మీడియాపై ఉందని గుర్తుంచుకోవాలని సూచించారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జర్నలిస్టుల సమస్యలను రమణమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి రైటర్స్ అకాడమీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు రమణమూర్తిని దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, కార్యదర్శి ఎన్. అనేష్ కుమార్,ఎస్. సంతోష్ కుమార్ తో పాటుగా వైయస్సార్సీపి విశాఖ జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వంకాయల మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## చింతూరు సిహెచ్‌సిలో స్వచ్ఛందంగా మార్చురి గదిని నిర్మించిన జమాల్ ఖాన్

**లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి -జెకె సిటీ ఆవరణలో అగ్ని ప్రమాద బాధితులకు వితరణ -జమాల్ ఖాన్ సేవలను కొనియాడిన ఎమ్మెల్యే -ప్రతి కార్యకర్త జమాల్ ఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి**



చింతూరు, జనవరి 9, ప్రభాతవార్త:

చింతూరు సిహెచ్‌సిలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మార్చురీ గదిని నిర్మించారు. శుక్రవారం చింతూరులో ప్రజా దర్బార్ లో పాల్గొనడం కోసం చింతూరు వచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మార్చురీ గదిని లాంచనంగా ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్లో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించవలసిందిగా అధికారులకు సూచనలు జారీ చేశారు. అనంతరం చింతూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జెకె సిటీ చైర్మన్ మమ్మద్ జమాల్ ఖాన్ ఇంటివద్ద ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త జమాల్ ఖాన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, తన సొంత నిధులతో అనేక గ్రామాల్లో చిన్న చిన్న రోడ్లు, మంచినీటి బోర్లు, అగ్ని ప్రమాదానికి గురైన గృహాల నిర్మాణానికి రేకులు,పైపులు, ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం చేయడం, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు కార్యకర్తలకు నేనున్నాను అనే భరోసా కల్పిస్తున్న జమాల్ ఖాన్ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి కార్యకర్త జమాల్ లాగా ప్రజాసేవలో పాల్గొంటూ ప్రజలకు వెన్ను దున్నుగా నిలవాలని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని పంచాయతీలు కైవసం చేసుకోవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. రాష్ట్రంలో ప్రజా సంక్షమంలో కూటమి ప్రభుత్వం దూసుకొని పోతుందని, ప్రజా శ్రేయసే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, కార్యకర్తలు కూడా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని తాను కూడా రంపచోడవరంలో రోగుల కోసం ఒక అంబులెన్స్ వాహనాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేశానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు నిరుపేదలకు కుట్టు మిషన్లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం అగ్నికి ఆహుతి అయిన అగ్ని ప్రమాద బాధితులకు కోసం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన పది గృహాలకు సరిపోయే రేకులు పైపులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ తో పాటు టిడిపి సీనియర్ నాయకులు జహంగీర్, చిన్నారెడ్డి, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, చిన్న ముత్తయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. కైలాసగిరి చేరుకున్న ఎస్పీకి జిల్లా రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూల మొక్కలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు బలగాల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. తనిఖీల్లో భాగంగా నిర్వహించిన 'స్టాఫ్ పీరియడ్'లో ఎస్పీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది ఎదుర్కొంటున్న ఉద్యోగ, ఆరోగ్య మరియు వ్యక్తిగత సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వినతులపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ , పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**విభాగాల వారీగా సమగ్ర తనిఖీ..**

కార్యాలయ నిర్వహణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఎస్పీ విభాగాలను తనిఖీ చేశారు. ఆయుధాగారం..ఆయుధాల నిల్వ, నిర్వహణ మరియు రిజిస్టర్లను పరిశీలించారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల పనితీరు, ఫిట్‌నెస్ మైలేజీ రికార్డులను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ ఁ విఐపి సెక్యూరిటీ,భద్రతా శిక్షణ , విధి నిర్వహణ తీరును సమీక్షించారు. సంక్షమ విభాగం లో భాగంగా రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి పలు సూచనలు చేశారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బి.రామకృష్ణారావు, ఎల్.మన్మథరావు, బి.రమణమూర్తి, సిహెచ సంజీవ రావు, ఆర్.ఎస్.ఐ ఎం.ఆదినారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు తీరిననూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా 28.01.2026 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమచేసుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా వివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

దాబాగార్డెన్స్ బ్రాంచ్ (0620), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 83310 15624
ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలిసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0000620

| | | |
|---|---|---|
| 160163769383 | తురకవ్వాడి భారతి, భర్త: లేటు టి. నాగేశ్వరరావు, డి.నెం. 44 15 18/104 శ్రీనివాస్ నగర్, తాటిచెట్లపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016 | 20.2 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.28.01.2026 బుధవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 27.01.2026 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 83310 15624 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది: 09.01.2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## పిండ్రంగి మోడల్ ప్రైమరీ పాఠశాలలో..

కె. కోటపాడు, జనవరి 9, ప్రభాతవార్త:

మండలం పరిధి పిండ్రంగి గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గొబ్బెలు పంపిణీ చేయడం జరిగింది. పిల్లల్లో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొబ్బిలి శ్రీరామ్ మూర్తి, ఉపాధ్యాయులు పోతల నాయుడు బాబు, కసిరెడ్డి బంగారు నాయుడు, పిల్లల రమేష్, బొద్దు ధనలక్ష్మి, అలాగే ఎంపీటీసీ పిండ్రంగి గోపి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పిల్లలకు భారతీయ సంప్రదాయాలు, పండుగల విలువలను తెలియజేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వక్తలు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు ప్రీతికరమైనది సంక్రాంతి పండుగ

7వ పేజీ తరువాయి ..

రోడ్డులోని పైడా కళాశాలలో ' అచ్చ తెలుగు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో పంచె పట్టు వస్త్రాలు ధరించి భోగి సంక్రాంతి విశిష్టత ను తెలిపే రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత యువతరానికి మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలిపే అవకాశం ఎంతైనా ఉందన్నారు. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## సహజ వనరుల స్థిర వినియోగమే..

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ప్రస్తుతంతో పాటు రాబోయే తరాల భవిష్యత్తును సురక్షతంగా, ఆరోగ్యకరంగా నిలబెట్టేందుకు సహజ వనరుల స్థిర వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐ.ఐ.పి.ఇ) వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ), విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "మెరుగైన పర్యావరణం కోసం వ్యర్థాల నుంచి సంపద" అనే అంశంపై ప్రసంగించారు. స్థిరత్వం (సస్టైనబిలిటీ) అనే భావనను అర్థం చేసుకోవడం, దాని ప్రాముఖ్యతను గుర్తించడం, దానికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనడం ద్వారా మెరుగైన ప్రపంచానికి దారి సుగమమవుతుందని ఆయన తెలిపారు. స్థిరమైన వనరుల నిర్వహణ వలన వ్యర్థాలు, కాలుష్యం తగ్గడమే కాకుండా ఉత్పత్తులకు అవసరమైన వనరులు నిరంతరం అందుబాటులో ఉండటం ద్వారా ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన చెప్పారు. కాగితం, ప్లాస్టిక్, గాజు, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ వంటి బలమైన పునర్వినియోగ కార్యక్రమాలు వ్యర్థాల తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలోనూ బాధ్యతాయుత చర్యలు పెరుగుతున్నాయని తెలిపారు. స్థిరత్వం కేవలం సంస్థల బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తులు కూడా వనరుల సంరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు.వ్యక్తిగత స్థాయిలో రీసైక్లింగ్ చేయడం, విద్యుత్‌ను ఆదా చేసే లైటింగ్ ఉపయోగించడం, మళ్లీ ఉపయోగించగల వస్తువులను ఎంచుకోవడం, రీసైకిల్ చేయలేని ప్యాకేజింగ్‌ను నివారించడం, ఇంట్లో విద్యుత్, నీటి వినియోగాన్ని తగ్గించడం, నడక, సైక్లింగ్, కార్‌పూలింగ్ లేదా ప్రజా రవాణా వంటి స్థిరమైన రవాణా మార్గాలను ఎంచుకోవడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పుకు దారితీస్తాయని ఆయన సూచించారు. నగర ప్రాంతాల్లో వాహనాల కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందని, ఇది వీధి స్థాయిలో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రొఫెసర్ ప్రసాద్ అన్నారు. రోడ్లపై కాలుష్యాన్ని తగ్గించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే అణు విద్యుత్ కేంద్రాలు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు దేశంలోని పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని చెప్పారు. డేటా సెంటర్ల విషయానికొస్తే, నీరు మరియు శక్తి వినియోగంపై సరైన ప్రణాళిక అవసరమని, అప్పుడే వాటి చుట్టుపక్కల నివసించే ప్రజల్లో ఉన్న ఆందోళనలు తొలగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఎస్.ఐ. విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ ఎం.కే.వి.ఎల్. నరసింహం, వైస్ చైర్మన్ ఆర్.పీ. శర్మ, కార్యదర్శి ఎ. గోవిందరావు, డెహ్రాడూన్ చాప్టర్ కార్యదర్శి అనిల్ సాథి తో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన సీనియర్ పీఆర్ నిపుణులు పాల్గొన్నారు.. కార్యదర్శి ఆదపు రెడ్డి గోవిందరావు మాట్లాడుతూ. నేషనల్ కాన్ఫరెన్స్ కి విచ్చేసిన మెంబర్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యఅతిథి శ్రీ వి ఎస్ ఆర్ కే ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మునుముందు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రజల్లో అవగాహన వస్తుందని అన్నారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, FAHIMIDA SHAIK D/O SALEEM SHAIK previously called FAHIMIDA ALI R/O 43-18-1/5, TSN COLONY, AKKAYYAPALEM, VIZAG now changed my name from FAHIMIDA ALI to FAHIMIDA SHAIK. Henceforth I will be called as FAHIMIDA SHAIK for all purposes.
(Ro.No.38061)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**Paper Publication**
[Substituted Service]
**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/801/2017 — 02.01.2026

Canara Bank, Siripuram Branch, Visakhapatnam.
Versus
M/s Jayan Sai Infra & others

To,
(CD-1) M/s Jayan Sai Infra, Rep. by its Prop. Smt. P Bala Bharathi, D No. 4-59-17/12, Flat No. 501, Sri Sai Sampath Apartment, Near Gowtham International School, Visakhapatnam.
(CD-2) Smt. P Bala Bharathi, D No. 4-59-17/12, Flat No. 501, Sri Sai Sampath Apartment, Near Gowtham International School, Visakhapatnam.
(CD-3) Sri. P Satya Santhosh Kumar, S/o Sri. Pilla Satya Rao, D No. 4-59-17/12, Flat No. 501, Sri Sai Sampath Apartment, Near Gowtham International School, Visakhapatnam.
(CD-4) Smt. P Vara Lakshmi, W/o Sri. Pilla Satya Rao, D No. 4-59-17/12, Flat No. 501, Sri Sai Sampath Apartment, Near Gowtham International School, Visakhapatnam.
(CD-5) M/s N & N Constructions, Rep. by its Managing Partner Sri. P Satya Santhosh Kumar, D No. 10-1-9/1, Flat No. 503, Vinayagar Heights, Waltair Uplands, Visakhapatnam.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/904/2016 an amount of **Rs. 81,82,542/- (Rupees eighty one lakhs eighty two thousand five hundred and forty two only)** along with pendentellite and future interest @ 13.70% p.a compounded with quarterly rests from the date of application i.e. 27.09.2016 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
**16 (2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal,
Visakhapatnam on this day 02nd January 2026)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam


## రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి మూడువేల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు రవాణా, రోడ్లు , భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లాలో జరుగుతున్న రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తో కలిసి పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. కె.జె. ప్రభాకర్, ఇఇ ఎన్. సాంబశివరావు పాల్గొన్నారు.

## ఏపీ తీరప్రాంత సంస్కృతికి దర్పణంగా

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న అద్భుతమైన తీరప్రాంతం, ఇక్కడి విశిష్ట సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని, అటువంటి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా విశాఖపట్నంలో 'లైట్‌హౌస్ ఫెస్టివల్ 2026' నిర్వహించడం అభినందనీయమని భారత గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు పేర్కొన్నారు. కేంద్ర జలరవాణా, ఓడరేవుల మంత్రిత్వ శాఖ, లైట్‌హౌస్‌ల డైరెక్టరేట్ జనరల్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం విశాఖ తీరంలోని ఎంజీఎం పార్కులో నిర్వహించిన లైట్ హౌస్ ఫెస్టివల్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 లైట్‌హౌస్‌లలో ఇప్పటికే 10 ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత పర్యాటకానికి కొత్త గుర్తింపు లభించిందని చెప్పారు. ఏపీలోని వంటకాలు, ఆచారాలు, జీవనశైలి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, విశాఖపట్నంలో నిర్వహిస్తున్న మూడవ లైట్ హౌస్ ఫెస్టివల్ లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చరిత్రలో లైట్ హౌస్‌లు కీలక పాత్ర పోషించాయని లైట్ హౌస్ లను ప్రజలలోకి తీసుకువెళ్లాడనికి ఈ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆజాది కా అమృత్ భారత్‌లో భాగంగా దేశంలోని 75 లైట్ హౌస్ లను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా మార్చామని. దీన్ని కారణంగా లైట్ హౌస్ పర్యాటకం గడిచిన 11 ఏళ్ళు లో 500 శాతం పెరిగిందని ప్రస్తుతం లైట్ హౌస్ లను సందర్శించడానికి 20 లక్షలు మంది వస్తున్నారు. దుగ్గరాజపట్నం లో షిప్ బిల్డింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేసినట్లు తెలిపారు.

**అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా లైట్ హౌస్ ప్రాంతాలు : మంత్రి కందుల దుర్గేష్**

రాష్ట్రంలోని లైట్ హౌస్ ప్రాంతాలను అద్భుతమైన పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, దీని ద్వారా స్థానిక మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గోవా (2023), పూరీ (2024) తర్వాత మూడవ లైట్ హౌస్ ఫెస్టివల్ కు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన విశాఖపట్నం వేదిక కావడం సంతోషకరమన్నారు. "ఆంధ్రప్రదేశ్ కు 1050 కి.మీల సుదీర్ఘ తీరప్రాంతం ఉంది. మన రాష్ట్రంలోని 17 లైట్ హౌస్‌లు పర్యాటక పరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. వీటిని అభివృద్ధి పరిచే క్రమంలో స్థానిక మత్స్యకారులను భాగస్వామ్యం చేసి, వారికి కొత్త ఉపాధి అవకాశాలు కల్పిస్తాం," అని హామీ ఇచ్చారు.


కెనరా బ్యాంక్ Canara Bank — శాంతిపురం బ్రాంచ్ (04488) విశాఖపట్నం. ఫోన్: 8331015772

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్కవెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.
ఇ-వేలం తేది మరియు సమయం: 28.01.2026 మ॥ 03.00 గం॥ల నుండి 04:00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 28.01.2026, మ॥ 01:00 గం॥లు వరకు
బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 1,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

| నెం | ఋణగ్రహీత పేరు & బకాయి | వాహనం వివరములు | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | M/s తాడి ట్రావెల్స్, ప్రొప్రయిటర్: శ్రీ తాడి రామకుమార్ చెల్లించవలిసిన బకాయి: తేది 07.01.2026 నాటికి రూ. 7,14,125.82/- | MAHINDRA SUPRO REG. NO: AP 39 TE 4586 ENGINE NO: HLK6J37075 CHASIS NO: MA1FW2HLWK6J22344 MODEL : 2019 | రూ. 2,47,000/- |

బిడ్లు సమర్పించే ముందు రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ శాంతిపురం బ్రాంచ్ అకౌంట్ నెం.209272434, IFSC Code: CNRB0004488 కు చెల్లించవలెను.

నియమ నిబంధనలు: (1) వాహనములను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. (2) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంక్ వారికి అధికారం కలదు.

వాహనముల తనిఖీ మరియు మరిన్ని వివరముల కొరకు కెనరా బ్యాంక్ శాంతిపురం బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం నందు ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.

తేది: 08.01.2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## విశాఖ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగేలా అభివృద్ధి కార్యాచరణ

7వ పేజీ తరువాయి ..

పరిధిలో భూముల సర్వే పక్కాగా నిర్వహించి, సంబంధిత స్కెచ్‌లను వెంటనే అందజేయాలన్నారు. వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సచివాలయా ల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని మంత్రి సూచించారు. ప్రింటర్ల కొనుగోలుకు టెండర్లు పిలిచామని, ఇంటర్నెట్, స్టేషనరీ అవసరాల కోసం ప్రతి సచివాలయానికి నెలకు రూ.1,000 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు ఒకేచోట ఉన్న సచివాలయాలను వికేంద్రీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 22ఎ భూములు, కన్వేయన్సెన్స్ డీడ్ అంశాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.టిడ్కో గృహ నిర్మాణాల్లో వేగం పెంచేందుకు ముఖ్యమంత్రి, మంత్రి నారాయణలను కలిసి నివేదిక ఇస్తానని మంత్రి వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలవరం నీరు అందుబాటులోకి వచ్చే నాటికి నిల్వ సామర్థ్యాలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. దబ్బందలో పెండింగ్‌లో ఉన్న 120 మీటర్ల అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో ఐరన్ విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీపం పథకం అమలులో పారదర్శకత పాటిస్తూ మెరుగైన ఫలితాలు సాధించినట్లు మంత్రి సమావేశంలో గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తదితర మాదక ద్రవ్యాల వినియోగం, వ్యాపారంపై కఠిన నిఘా ఉంచాలని, నైట్ పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తుల సంరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆరోగ్య రంగంపై మాట్లాడిన మంత్రి మాతా, శిశు మరణాల సంఖ్య తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యులు కృషి చేయాలని, సిజేరియన్ కేసులు తగ్గించాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా ముందుగానే ఇండెంట్లు పెట్టుకోవాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని, కాలుష్యం తగ్గించి గాలి నాణ్యత పెంచేలా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. దక్షి ణ నియోజకవర్గ పరిధిలో రైతు బజారు ఏర్పాటు చేయాల్సి ఉందని, మిగిలిన ప్రాంతాల్లో మాదిరిగా ఎక్కువ స్థలం ఇక్కడ లభ్యమవదని, కావున తక్కువ స్థలంలోనే కార్యకలాపాలు ప్రారంభించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జ్ఞానాపురం మార్కెట్‌కు సమీపంలో ఉన్న అదనపు స్థలాన్ని కేటాయించాలని సూచిం చారు. ఒన్ టౌన్ ప్రాంతంలో గ్రంథాలయాన్ని నిర్మించాలని చెప్పారు. నియోజకవర్గం పరిధిలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు విజ్ఞప్తి చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల విషయంలో భూములు కోల్పోయిన రైతులతో అధికారులు మాట్లాడాలని సూచించారు. ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, గాదె శ్రీనివాసులు నాయుడు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ గ్రోవర్స్ అండ్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీర్ వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు.పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ 'చైనీస్ మాంజా'పై ఉక్కుపాదం

7వ పేజీ తరువాయి ..

ఉత్తమం అని చెప్పారు. మీ పరిసరాల్లో ఎవరైనా చైనీస్ మాంజా అక్రమంగా విక్రయిస్తున్నా లేదా నిల్వ చేసినా వెంటనే డైల్ 100/112 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని. మానవ ప్రాణాలకు ముప్పు కలిగించకుండా, ప్రకృతిని ప్రేమిస్తూ బాధ్యతాయుతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ప్రభు కిరణ్ తాడి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.97410 02184, ఆస్తి తనిఖీ కొరకు : 98496 36969

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ వెంకట కృష్ణ ఎంటర్ ప్రైజెస్, ప్రొప్రయిటర్: తంద్రంగి వెంకట లక్ష్మి, డి.నెం. 13-14-1/1, క్రింది అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, లక్ష్మి నరసాయమ్మ నగర్, చిన్న ముషిడివాడ, విశాఖపట్నం - 530051. 2. మెస్సర్స్ వెంకట కృష్ణ ఎంటర్ ప్రైజెస్, ఫ్లాట్ నెం.505బి, 4వ అంతస్తు, బ్లాక్-బి, బాలాజీ హిల్స్ వ్యూ ఎన్‌క్లేవ్, వేపగుంట, విశాఖపట్నం. 3. శ్రీమతి తంద్రంగి వెంకట లక్ష్మి, భర్త: తంద్రంగి వెంకట కృష్ణ, 2-226, శ్రీనివాస్ నగర్, ఫ్లోర్ మిల్లు దగ్గర, గోపాలపట్నం, గోపాలపట్నం రూరల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027. డిమాండ్ నోటీసు తేది: 28-04-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.27.04.2025 నాటికి రూ.80,79,293/- + తేది.28.04.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వేపగుంట గ్రామం, సర్వే నెం.161/1, టి.డి. నెం.3146 ప్రకారం అప్పన్నపాలెం వద్ద టాట్-లాట్ ఏరియా 1425.25 చ॥గ॥లు (1191.7 చ॥మీ॥లు) విస్తీర్ణంతో కలిపి 14235.09 చ॥గ॥లు కంబైన్డ్ విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు : మందవ రవి కుమార్ గారికి చెందిన భూమి, దక్షిణం : ప్రభుత్వ భూమి / పోరంబోకు భూమి, పడమర : 25 అ॥ల రోడ్డు కొంతమేర / 10 అ॥ల రోడ్డు కొంతమేర, ఉత్తరం: అమ్మకందారు నెం.లు 150,151 & 152 ద్వారా జీవీఎంసి కి బహుమతిగా ఇవ్వబడిన స్థలం మరియు ఆ తరువాత సింహాచలం నుండి వేపగుంట బీఆర్‌టిఎస్ రోడ్డు. మొత్తం 14235.09 చ॥గ॥లలో 1425.25 చ॥గ॥లు (1191.7 చ॥మీ॥లు) విస్తీర్ణం 'టాట్-లాట్ ఏరియా' ఐటమ్‌గా విభజించబడి అంకితం చేసిన తరువాత మిగిలిన 12809.84 చ॥గ॥లు షెడ్యూలు స్థలమునకు సంబంధించి, ఇప్పుడు సేల్ డీడ్ ప్రకారం విక్రేతలకు బదిలీ చేయబడుతున్న మొత్తం విస్తీర్ణంలో 45.74 చ॥గ॥లు లేదా 38.244 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణంతో "బాలాజీస్ హిల్ వ్యూ ఎన్‌క్లేవ్" బ్లాక్-బి లోని నాల్గవ అంతస్తు నందు 1340 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.1163272175 - 002324, జీవిఎంసి ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.1086573584, నివాస యూనిట్ డి.నెం.27-8/141బి-505తో గల ఫ్లాట్ నెం.బి-505 యావత్తు ఆస్తి డీడ్ డాక్యుమెంట్ నెం.1907/2024 ప్రకారం శ్రీమతి వెంకటలక్ష్మి తంద్రంగి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు పైన : ఓపెన్ టెర్రాస్, క్రింద : మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.బి-405.

రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 12-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 11-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:09-01-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



ఆనందపురం, జనవరి 9, ప్రభాతవార్త:

గుడిలోవ శ్రీ సరస్వతి విద్యా విహార్ ఆధ్వర్యంలో మండలంలోని సొంట్యాం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కోరాడ వెంకట రమణరావు, పల్ల రమణ, కోరుకొండ రామలక్ష్మి, కె.సత్యనారాయణ, అచ్చిబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కనుమరుగవుతున్న సంక్రాంతి సంబరాల ప్రాముఖ్యతను మన సంస్కృతి సంస్కారాలు, సాంప్రదాయాలు, ఆడపిల్లల కట్టు బొట్టు గురించి వివరించారు. గొబ్బిల్లు, కోడిపందాలు, గాలి పటాలు ఎగురవేయుట, భోగి పళ్ళు భోగిమంటలు, హరిదాసు, గంగిరెద్దులు వంటి అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఆనందపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులందరూ వివిధ రకాల ఆకర్షణీయమైన సాంప్రదాయ వస్త్రాలును ధరించి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పి.పైడిరాజు, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, ప్రవీణ, ఉదయ రాణి, వరలక్ష్మి, సహిత విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస్ రావు, నాగమణి పాల్గొన్నారు. గంభీరం మండల పరిషత్తు మోడల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు జరిపారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దులు, రైతులు వేషాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థినులు గొబ్బియల్లో గొబ్బియల్లో అంటూ చేసిన నృత్యం చేసి అలరించింది. ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్, ఉపాధ్యాయులు లలితా కుమారి, శివగంగ, వరలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ భేష్ : ఉత్తరాంచల్ సీఈసీ పురుషోత్తం

ఆనందపురం, జనవరి 9, ప్రభాతవార్త



ఉత్తరాంచల్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ పురుషోత్తం శుక్రవారం ఆనందపురం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ పార్టీషన్ డీడ్ దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ స్లాట్ విధానానం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ను పద్ధతిలో నాలుగు సబ్ రిజిస్టర్ కార్యాలయాల నుంచి అప్రూవల్ ద్వారా సమాచారం తీసుకొని సులభంగా రిజిస్ట్రేషన్ చేయడం ఆనందంగా ఉందన్నారు. అలాగే అతి తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడం, అవినీతి రహితంగా, నిష్పక్షపాతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సేవలు అందించడం అభినందించ దగ్గ విషయమన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా కేవలం 15 నిమిషాల్లో పూర్తి చేయగా స్కానింగ్ చేసిన దస్తావేజులను వెను వెంటనే తీసుకోవడం జరిగిందని మెచ్చుకున్నారు. ఆనందపురం సబ్ రిజిస్టర్ కసిరెడ్డి బాలాజీ, సీనియర్ అసిస్టెంట్ పి.సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ వై.రవికుమార్ ఇతర సిబ్బందిని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియపై తీసుకున్న చర్యలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## తండ్రిని మించిన తనయుడు "నారా లోకేష్ బాబు"



గాజువాక, జనవరి 9,ప్రభాతవార్త

ది వీక్ పత్రిక కవర్ పేజీలో ప్రచురితమైన 'తనయుడుగా నారా లోకేష్ బాబు' అనే వార్తా ప్రకటనను గాజువాక నియోజకవర్గ టీడీపీ శ్రేణులు గోడపత్రిక రూపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ తండ్రి నారా చంద్రబాబు నాయుడు స్పూర్తితో విద్యా, ఐటీ శాఖల మంత్రిగా నారా లోకేష్ బాబు ప్రజల మన్ననలు పొందుతూ, తండ్రిని మించిన తనయుడిగా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారని అన్నారు. అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డి తండ్రిని మించి అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారని, ప్రజల మధ్య నవ్వుల పాలు అవుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిరి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.వి. సత్యారావు, 64వ వార్డు ఇన్‌చార్జి గంట అబ్బాయి, 65వ వార్డు ఇన్‌చార్జి బి గాంధీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## షిప్ యార్డ్ కార్మిక సమస్యలపై చర్యలు : రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు

గాజువాక జనవరి 9,ప్రభాతవార్త



హిందూస్తాన్ షిప్ యార్డ్ వైఎస్సార్ టి.యు.సి నాయకులు శుక్రవారం సాయంత్రం రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావును ఆయన నివాసంలో కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని పాకెట్ క్యాలెండర్ విడుదల చేశారు.ఎంపీ మాట్లాడుతూ షిప్ యార్డు మినిరత్న స్థాయికి ఎదుగుదలలో కార్మికులు-యాజమాన్యం కృషి ప్రశంసనీయమన్నారు. ఎల్ అండ్ ఎం సిరీస్ కార్మికుల సమస్యలపై ఉన్నతాధికారులతో చర్చించి పర్మినెంట్ నియామకాలు, ప్రమోషన్లు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. షిప్ యార్డు అభివృద్ధికి వైఎస్సార్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేయవద్దు ..హుదూద్ కాలనీ వాసులు డిమాండ్



ఆరిలోవ, జనవరి 9, ప్రభాతవార్త

హుదూద్ సైక్లోన్ హౌసింగ్ కాలనీ ముడసర్లోవ లేఔట్ లో ఉన్న గృహాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు పై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సుమారు 320 గృహాలు ఉన్నాయని, ప్రభుత్వ రికార్డులో మా ఇళ్లలకు సంబంధించి అన్ని రికార్డులు ఆన్లైన్లో పొందుపరిచి ఉన్నాయని, హ్యాండ్ ఓవర్ సర్టిఫికెట్లు, హౌస్ టాక్స్ రసీదులు, చెల్లుబాటు అయ్యే కరెంటు బిల్లులు ఉన్నాయన్నారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్లు అధికారులకు సమర్పించడానికి కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై హైకోర్టు తీర్పు కోసం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే హైకోర్టు తీర్పు ప్రకారం విద్యుత్ సరఫరా జీవన హక్కులో భాగంగా ప్రభుత్వ గృహ పథకాల లబ్ధిదారులపై పరిపాలన కారణాలతో కరెంట్ కట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. హుజూద్ కాలనీ వాసులకు ఎలాంటి విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని, కోర్టు తుది ఉత్తర్వులు వచ్చేవరకు ఎటువంటి బలవంతపు చర్యలు పాల్పడవద్దని అధికారులను కోరుతున్నారు.

## లంకవానిపాలెంలో గర్భవతులకు పోషక ఆహారం పంపిణీ

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



లంకవానిపాలెం గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని 40 మంది గర్భవతులకు, పోషక ఆహారం కార్యక్రమంలో భాగంగా, గౌరవ ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం శ్రీ లచ్చన్న ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఆకుకూరలు, కాయగూరలు, బెల్లం తదితర పోషక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైలజా సురేష్ కుమార్, డాక్టర్ శశి ప్రియాంక, ఎంపీటీసీ గోపి, వెలుగు ఏపీఎం చిన్నబాబు డీసీ కె. గోవింద్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పద్మనాభంలో విజయవంతంగా ముగిసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



పద్మనాభం, జనవరి 9,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం తహశీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో నేటితో విజయవంతంగా ముగిసింది. గత వారం రోజుల నుండి జరుగుతున్న ఈ కార్యక్రమంలో చివరిగా శుక్రవారం విజయరామపురంలో 308 రైతులకి పాస్ పుస్తకాలను సర్పంచ్ వాజిగాన ఆదిలక్ష్మి, ఆర్ఎస్. డిటి, విఆర్వో శామ్యూల్ అందజేసారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఆనందరావు మాట్లాడుతూ మండలానికి 2830 పాస్ పుస్తకాలు రాగా తొమ్మిది గ్రామాలలో 1915 పుస్తకాలను రైతులకి అందజేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు కూడా సహకరించారని ఆయన అన్నారు.

## వశిష్ట పాఠశాలలో సరదాగా సాగిన సంక్రాంతి సంబరాలు

పద్మనాభం, జనవరి 9, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న వశిష్ట పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పల్లె వాతావరణం తలపించేలా కార్యక్రమాలను నిర్వహించారు. భోగి మంటలు, బొమ్మల కొలువు, కోలాటాలు, హరిదాసుల వేషధారణలతో సంబరాలు సరదాగా సాగించారు. పిల్లలకు భోగిపళ్లు పోసారు.అలాగే బాలురు పంచెకట్టులు,బాలికలు చీరకట్టు అందరినీ ఆకర్షించాయి. తల్లిదండ్రులు వేసిన రంగవల్లుల్లో గెలుపొందిన వారికి యాజమాన్యం బహుమతులను అందజేశారు.

## గీతంలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల విభాగం ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం దంత కళాశాల ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలు, విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గీత మూడు రోజులు గా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమం ద్వారా అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించడం, ప్రాథమిక అగ్ని మాపక చర్యలపై శిక్షణ ఇవ్వడంతో పాటు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో అధునాతన అగ్నిమాపక సాంకేతికతల వినియోగంపై ప్రత్యక్ష అవగాహన కలిగించారు. విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో అగ్ని భద్రత, విపత్తు, నిర్వహణపై ప్రాయోగిక జ్ఞానం మరియు సన్నద్ధితను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని గీతం సేఫ్టి అధికారి కె.పి.చక్రదర్ తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.రేణుకేష్, ఇతర సహయ అధికారులు ఎమ్.వరప్రసాద్, కె.వి.టి.ప్రసాద్, ఎన్.గోపికృష్ణ, గీతం కేంపస్ లైఫ్ సహయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, విజిలెన్స్ అధికారి ఆర్.గోపికుమార్ విద్యార్థులు సందేహలను నివృత్తిచేశారు.

## భక్తి శ్రద్ధలతో అనంతపద్మనాభస్వామికి గోస్తనీ నది జలాలతో జలాభిషేకం

పద్మనాభం, జనవరి 9, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న ఎత్తైన శిఖరంపై శాలిగ్రామ శిలపై స్వయంభూ వెలసిన అనంత పద్మనాభస్వామికి శుక్రవారం ఆలయ ఈ ఒ.పి. ఎల్ ఎన్.రాజు ఆధ్వర్యంలో భక్తులు భక్తి శ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా 108 మహిళలు ఉదయం సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలతో గోస్తనీ నది నుండి సేకరించిన నీళ్ల బిందెలతో పద్మనాభం జంక్షను మీదుగా ఘాట్ రోడ్డు గుండా నడిచి వెల్లి శిఖరంపైన ఉన్న స్వామి వారికి అర్చకులు పవనకుమార్ వేదమంత్రాలతో జలాభిషేకం నిర్వహించారు. ఇలాగున జలాభిషేకం చేయడం స్వామికి ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్దు, ఎర్రినాయుడు, పైడిరాజు పాల్గొన్నారు.

## చిరుతో సందడి చేసిన చిచ్చరపిడుగు వరుణవి

ఆరిలోవ, జనవరి 9, ప్రభాతవార్త

బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన జీ తెలుగు సింగింగ్ రియాలిటీ షో 'సరిగమప లిటిల్ చాంప్స్ తుది అంకానికి చేరుకుంది. ఈ మెగా గ్రాండ్ ఫినాలే జనవరి 10 (శనివారం) రాత్రి 9 గంటలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంటున్న చిన్నారి వరుణవిని కలిసి ఆశీర్వదించారు. షో ఆరంభం నుంచీ తన గాత్రంతోనే కాకుండా బుజ్జిబుజ్జి మాటలతో ఎందరో అభిమానులను సంపాదించుకుంది వరుణవి. తన ముద్దుముద్దు మాటలతో, అద్భుతమైన గాత్రంతో మెగాస్టార్ చిరంజీవిని కూడా ఫిదా చేసింది. ముఖ్యంగా 'ఏం పిల్లో.. నీ ముక్కు మీద కోపం' అంటూ ఈ చిన్నారి పాడిన తీరుకు మెగాస్టార్ ముగ్ధులయ్యారు. వరుణవి ప్రతిభను చూసి ఆశ్చర్యపోయిన ఆయన, ఆమె భవిష్యత్తు బాధ్యతను, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని ఆమె తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. వరుణవి ప్రతిభను కొనియాడుతూ, ఆశీస్సులు అందజేశారు. ఈ అపురూప కలయికలో సరిగమప లిటిల్ చాంప్స్ కార్యక్రమాన్ని హోస్ట్ చేస్తున్న యాంకర్ సుధీర్, జడ్జీలుగా వ్యవహరిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్, వరుణవి తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారి వరుణవి చిరంజీవితో కలిసి చేసిన అల్లరి మిస్ కాకుండా ఈ శనివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే సరిగమప లిటిల్ చాంప్స్ గ్రాండ్ ఫినాలేలో చూసేయండి.

## వ్యక్తిని ఢీకొన్న జీవీఎంసీ వ్యాన్ .. ప్రమాదంలో వ్యక్తి మృతి



ఆరిలోవ, జనవరి 9, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్మెంట్ రోడ్‌లో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై. కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. శుక్రవారం ఉదయం మజ్జి రామారావు(66)అనే వ్యక్తి మార్నింగ్ వాకింగ్ నిమిత్తము స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వైపు వెళుతుండగా వాకింగ్ అనంతరం తిరిగి వచ్చి సమయంలో ఏపీ 39 టీజెడ్ 4402 జీవీఎంసీ వ్యాన్ డ్రైవర్ తూర్పాటి మురళి వాహనాన్ని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి మజ్జి రామారావును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రామారావు తలకు బలమైన గాయం అవడంతో చెవి నుంచి ముక్కు నుంచి రక్తస్రావం జరిగింది. గాయపడిన అతన్ని విమ్స్ హాస్పిటల్‌కి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని భార్య మజ్జి రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్కు తరలించారు. ఆరిలోవ సీఐ. హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడివివరం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

### పదవ తరగతి విద్యార్థులకు డిసిఇబి మెటీరియల్ పంపిణీ

గోపాలపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రేమ్ కుమార్ డిసిఇబి డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు మెటీరియల్ పంపిణీ చేశారు. డీఈవో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులంతా 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి సబ్జెక్టుకు ఇస్తున్న ప్రశ్నలకు సంబంధించిన జవాబులను బాగా చదవాలని, సబ్జెక్టు నిష్ణాతులచే తయారు చేయబడిన డిసిఇబి మెటీరియల్ మరింత ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులంతా పరీక్షల వరకు మిగతా విషయాలను పక్కనపెట్టి పూర్తిగా చదువు మీదే శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఇంటి వద్ద తల్లితండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ముఖ్యంగా టీవీ సెల్ ఫోన్ వంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. డీఈఓ సౌజన్యంతో ఇస్తున్న డి సి ఈ బి మెటీరియల్ విద్యార్థులకు తెలియజేశారు. అడవివరం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులందరికీ సంక్రాంతి పండుగ విశిష్టతను, ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయుడు ఈమంది పైడిరాజు విద్యార్థులకు వివరించారు. తెలుగువారి సాంప్రదాయానికి,సాంస్కృతికి సంక్రాంతి పండుగ ప్రతిబింబమనిఅన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే వివిధ వేషధారణలతో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. భోగి పండుగ విశిష్టతను తెలిపే భోగి మంటను జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు ఈమంది పైడిరాజు వెలిగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌తో కరెంటు బిల్లులకు కత్తెర -ఏపీఈపిడీసీఎల్ ఈఈ బికే నాయుడు




గాజువాక,జనవరి 9,ప్రభాతవార్త

సౌర పలకల ద్వారా స్వయంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే కరెంటు బిల్లుల భారం గణనీయంగా తగ్గుతుందని ఏపీఈపిడీసీఎల్ ఈఈ బికే నాయుడు తెలిపారు. జీవీఎంసీ 65వ వార్డు వికాస్‌నగర్ ఇండోర్ స్టేడియం ఆవరణలో, కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సౌర విద్యుత్ కాలుష్య రహిత శక్తి వనరని, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు తగ్గడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ నియంత్రణకు దోహదపడుతుందని చెప్పారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువ కాలం ఉపయోగం లభిస్తుందని, ప్రభుత్వ రాయితీలతో ఇంటికి కావాల్సిన విద్యుత్తును సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ పలకలు అమర్చడం పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించినట్లేనని వ్యాఖ్యానించారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ లేదా సమీప విద్యుత్ శాఖ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ మాధవి, ఏఈలు ఆర్‌వి రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, వార్డు టీడీపీ అధ్యక్షుడు రట్టి వాసు, ఇంచార్జి బైపిల్లి గాంధీ, సీఓ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పండుగలకు ఊర్లు వెళ్లే వాళ్లు అప్రమత్తంగా ఉండాలి : క్రైమ్ సీఐ చక్రధర్

ఆరిలోవ జనవరి 9 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన సొత్తు నివాసాలు పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని క్రైమ్ సీఐ చక్రధర్. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆరిలోవ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లేవాళ్లు తమ ఇంట్లోనే బంగారు ఆభరణాలు నగదు ఇతర విలువైన సామాగ్రిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్ లో భద్రపరుచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమని,ఇది పగలు, రాత్రి సమయాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనను గుర్తించడంలో పోలీసులకు ఎంత దోహదపడుతుందన్నారు. ఊళ్ళకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే లార్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి భద్రతను స్థానిక పోలీసులు పర్యవేక్షస్తారని తెలిపారు.

## బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా సమాజానికి మేలు జరుగుతుంది ..

### ప్రజలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది -విశాఖ రూరల్ తహసీల్దార్ పాల్ కిరణ్ -ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



విశాఖపట్నం రూరల్ తహసిల్దార్ (ఎంఆర్‌వో) ఎం.పాల్ కిరణ్‌ను స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని తహసిల్దార్‌కు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యకలాపాలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో పాల్ కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా సమాజానికి మేలు జరుగుతుంది. జర్నలిస్టుల సంక్షమానికి, అలాగే ప్రభుత్వ కార్యాలయాల నుంచి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షస్తున్నానని ఎమ్మార్వో పాల్ కిరణ్ తెలిపారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మార్వో ను దుస్సాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సప్పిడి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బార్ అసోసియేషన్‌కి డిస్పెన్సర్ బహూకరణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ బార్ అసోసియేషన్‌కి సీనియర్ న్యాయవాది అడపా సుధాకర్ రావు కూల్ హాట్ వాటర్ డిస్పెన్సర్ కు శుక్రవారం బహుకరించారు. సుధాకర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని అందరికీ ఉపయోగపడే లా డిస్పెన్సెర్ కి కూల్ హాట్ వాటర్ అందించినట్టు తెలిపారు. డిస్పెన్సెర్ ప్రారంభం కార్యక్రమంలో విశాఖ బార్ అసోసియేషన్ సెక్రెటరీ ఎల్.పి.నాయుడు, సీనియర్ న్యాయవాదులు రాఘవేంద్ర రావు, అడపా సుధాకర్‌రావు, కృష్ణమూర్తి, సంపెంగల అశోక్, మహిళా న్యాయవాదులు మహిళా రెప్రజెంటేటివ్ కింజరాపు నాగమణి, సకల మీనా కుమారి, కొణతాల పద్మలత, బలగ ధరణి, పాల్గొన్నారు.

## జనవరి 11, 12, 13 తేదీలలో 65వ గురుపూజోత్సవాలు!

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



అంతర్జాతీయ ఆధ్యాత్మిక, సేవా సంస్థ ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) జనవరి 11, 12, 13 తేదీలలో "65 వ మాస్టర్ సీ వీవీ గురుపూజోత్సవా లను" జిల్లా పరిషత్ సమీపంలో గల ఆంకోషా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కార్యనిర్వాహక సభ్యులు చింతలపాటి సత్యదేవ్ ,అజ్జరపు శ్రీనివాస్ తెలిపారు. 1962 సం.లో ప్రప్రథ మంగా ఈ గురుపూజలను మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య '(ఇ.కె) గుంటూరులో ప్రారంభించారన్నారు. దేశం నలుమూలల నుండి 2500 మంది సాధకులు ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నారన్నారు. అర్జెంటీనా, జర్మనీ, స్పెయిన్, అమెరికా దేశాలనుండి 33 మంది విదేశీయులు కూడా ఈ ఉత్సవాలకు హాజరౌతున్నారనని చెప్పారు. ఈ వేడుకలలో దేశ,విదేశాల యోగ సాధకులు 2500 మంది వస్తున్నట్లు సత్యదేవ్ తెలిపారు.' 'మాస్టర్ ఇ.కె. శత జయంతి (ది1926-2026 )ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను కూడా ఈ గురుపూజలలో నిర్వహిస్తున్నారు. "సుదర్శనం" అనే పేరిట శత జయంతి సంచికను సంస్థ అధ్యక్షులు సి.హెచ్.యస్.యన్. రాజు, సలహా సంఘసభ్యుడు రాంప్రసాద్ జోషి ( బెంగుళూరు) ఆవిష్కరిస్తారు. మాస్టర్ ఇ.కె. 1926 సం?లో ఆగస్ట్ 11 వ తేదీన బాపట్లలో జన్మించారు.1971 సం?లో నవంబరు 18 వ తేదీన ఆయన జగద్గురుపీఠాన్ని స్థాపిం చారు. శతాధిక గ్రంథలను రచించారు .మాస్టర్ హెూమియో వైద్యాలయాలను రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పారు. బాలభాను విద్యాలయాలను స్థాపించారు. మాస్టర్ ఇ.కె. 1984 సం?లో ఆయన దేహపరిత్యాగం చేసారు. ఆయన తదనంతరం మాస్టర్ పార్వతీకుమార్ సంస్థ బాధ్యతలను 2022 సం ? వరకూ భౌగోళికంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో నారాయణహెూమం, రుద్రాభిషేకం, సామూహిక లలితా సహస్ర నామ పూజాదులను జగద్గురుపీఠం సోదరబృందం జరుపుతుంది. మాస్టర్ ఇ.కె. గ్రంథలపై, మాస్టర్ పార్వతీకుమార్ పుస్తకాలపై ప్రముఖుల ప్రసంగాలుంటాయి. ఉభయ సంధ్యలలో మాస్టర్ సీ వీవీ ప్రార్థనలు జరుపుతారు. శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసారు.

### ప్రముఖుల రాక :

ఢిల్లీ చిన్మయ మిషన్ నిర్వాహకులు స్వామి చిద్రూపానంద, న్యూమెక్సికో స్టేట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా? లక్ష్మ నారాయణ రెడ్డి (అమెరికా), ఇనకంటాక్స్ కమీషనర్ బి.యస్. యన్.రాజు (కలకత్తా) ప్రభృతులు గౌరవఅతిథులుగా పాల్గొంటున్నారు. ఈగురుపూజలలో సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె రాజు, ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి గురుప్రసాద్, సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ అధ్యక్షుడు యన్.వి.యస్.మూర్తి, 33 మంది జగద్గురుపీఠం ప్రాంతీయ గణపతులు ఈ ఉత్సవ నిర్వహణలో తమవంతు బాధ్యతలను నిర్వర్తిస్తాని అజ్జరపు శ్రీనివాస్ పేర్కొన్నారు.

## సంక్రాంతి పండుగ వేళ ప్రయాణికుల నుండి అధిక ధరలు వసూల్ చేస్తే చర్యలు

మాధవధార, జనవరి 9, ప్రభాతవార్త




రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖలో ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ప్రైవేట్ ట్రావెల్స్, కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు యజమానులు,ఆపరేటర్లతో ఉప రవాణా కమీషనర్ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్ సమా వేశం నిర్వహించారు. ప్రయాణికుల భద్రతే ప్రాధా న్యతగా ఉండాలని స్పష్టం చేశారు.సంక్రాంతి పండుగ వేళ ప్రయాణికుల నుండి అధిక ధరలు వసూల్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా,స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ముందుగా ప్రకటించిన ప్రయాణ షెడ్యూల్ ఎటువంటి కారణాలతోనైనా రద్దు చేయడం లేదా వాయిదా చేయరాదన్నారు.వాహనాల నడపటంలో అతివేగం అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయరాదన్నారు.ప్రమాదాలను నివారించేందుకు ప్రతి బస్సులో అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని,దూర ప్రయాణాల కోసం తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలని ఆదేశించారు.బస్సులో తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చడంతో పాటు, అవి సక్రమంగా పనిచేసే స్థితిలో ఉండాలన్నారు.ప్రయాణికులు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సహాయం పొందేందుకు ప్రభుత్వం ప్రకటించిన హెల్ప్ లైన్ నంబర్- 9281607001ను బస్సులో స్పష్టంగా, చదవదగిన రీతిలో ప్రదర్శించాలని ఆదేశించారు.వాహనాలకు సంబంధించిన పన్నులు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు పర్మిట్లు, ఇన్సూరెన్స్ తదితర రికార్డులు ఉండాలని రవాణా శాఖ తనిఖీలు కొనసాగుతాయని నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేద విద్యార్థి ప్రాణాలు కాపాడిన సీఎం చంద్రబాబు : మంత్రి స్వామి

### విశాఖలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి, తల్లిదండ్రులు

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



గత ఏడాది నవంబర్‌లో జీబీ సిండ్రోమ్ వ్యాధికి గురైన శ్రీకాకుళం జిల్లా కొల్లివలస అంబేద్కర్ గురుకులం విద్యార్థి బోనెల చరణ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామికి విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్వామి ప్రత్యేక చొరవతో విశాఖ మెడికవర్ ఆస్పత్రిలో విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించగా, ఇటీవల వ్యాధి నుంచి పూర్తిగా కోలుకుని చరణ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ సందర్భంగా శుక్ర వారం విశాఖఅబశ్రీశ్రీలో మంత్రి స్వామిని కలిసి విద్యార్థి చరణ్‌తో పాటు అతని తల్లిదండ్రులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షమం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనే దానికి ఈ సంఘటన స్పష్టమైన నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్రంలో ఇలాంటి పిల్ల శ్రీను 37 మందిని కాపాడుకోగలిగామని గుర్తు చేశారు. బోనెల చరణ్‌కు వైద్య సేవలందించిన డా.రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

ong-6_ong-6.qxd 1/10/2026 12:09 AM Page 1






# స్వచ్ఛందంగా మార్చురి గదిని నిర్మించిన జమాల్ ఖాన్

- లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**చింతూరు, జనవరి 9, (ప్రభాతవార్త)**

చింతూరు సిహెచ్‌సిలో జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మార్చురీ గదిని నిర్మించారు. శుక్రవారం చింతూరులో ప్రజాదర్బార్‌లో పాల్గొనడం కోసం చింతూరు వచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మార్చురీ గదిని లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్లో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించవలసిందిగా అధికారులకు సూచనలు జారీ చేశారు. అనంతరం చింతూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జెకె సిటీ చైర్మన్ మమ్మద్ జమాల్ ఖాన్ ఇంటివద్ద ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త జమాల్ ఖాన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, తన సొంత నిధులతో అనేక గ్రామాల్లో చిన్నచిన్న రోడ్లు, మంచినీటి బోర్లు, అగ్ని ప్రమాదానికి గురైన గృహాల నిర్మాణానికి రేకులు,పైపులు, ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం చేయడం,



పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు కార్యకర్తలకు నేనున్నాను అనే భరోసా కల్పిస్తున్న జమాల్ ఖాన్ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి కార్యకర్త జమాల్ లాగా ప్రజాసేవలో పాల్గొంటూ ప్రజలకు వెన్ను దున్నుగా నిలవాలని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు క్రికెట్ మరియు వాలీబాల్ కిట్లు నిరుపేదలకు కుట్టు మిషన్లను ఆమె



చేతుల మీదుగా పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం అగ్నికి ఆహుతి అయిన అగ్ని ప్రమాద బాధితులకు కోసం జమాల్కాన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన పది గృహాలకు సరిపోయే రేకులు పైపులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జమాల్ ఖాన్ తో పాటు టిడిపి సీనియర్ నాయకులు జహంగీర్, చిన్నారెడ్డి, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, చిన్న ముత్తయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీడీసీ మర్రిపాలెంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**కొయ్యూరు, జనవరి 9 (ప్రభాతవార్త)**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ అధ్యక్షత వహించారు. వేడుకలు దీప ప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ డా. సుధ సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది పంటల పండుగగా, ప్రకృతితో మానవుడి అనుబంధాన్ని చాటే విశిష్ట పర్వదినమని తెలిపారు. అనంతరం లక్ష్మీదేవిని పుష్పమాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపప్రిన్సిపాల్ డా. వి.కె.టి. మహాలక్ష్మి హరిదాసులుగా వేషధారణ చేసిన విద్యార్థినులు జీవిత, దయామణిలకు రూ.116 నగదు అందజేసి అభినందించారు. అలాగే ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మంగమ్మ మేడం హరిదాసులుగా వేషం ధరించిన విద్యార్థినులకు ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. విద్యార్థినులను ప్రోత్సహించేందుకు రంగోలి పోటీలు నిర్వహించగా, అందులో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. రెండో సంవత్సరం బీఎస్సీకి చెందిన పార్వతి, సునీత ప్రథమ బహుమతి సాధించగా, రెండో సంవత్సరం బీకామ్‌కు చెందిన ఎన్. ధనలక్ష్మి, ఆర్. సునీత ద్వితీయ బహుమతి పొందారు. అలాగే మొదటి సంవత్సరం బీఎస్సీ విద్యార్థినులు గంగా భవాని, ప్రియాంక తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధ విద్యార్థినులకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలను సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో డా. జి. పుష్ప ధనుంజయ్ మరియు భువనేశ్వరి దేవి (చరిత్ర అధ్యాపకురాలు) సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## ఐటీడీపీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

**అరకులోయ, జనవరి 9, (ప్రభాతవార్త):**



ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక గిరిజన మ్యూజియం వద్ద భోజన విరామ సమయంలో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కై ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన మ్యూజియం లో 20 నుండి 30 సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికులకు సరైన వేతనాలు చెల్లించడం లేదన్నారు. చట్ట ప్రకారం కార్మికులకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు చేయకుండా ఐటీడీఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే సమ్మెకు వెళ్లేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే వినతిపత్రం రూపంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దాడి రాజు, బృంద, కమల, వంతల రాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**పాడేరు,జనవరి 9, (ప్రభాతవార్త)**



స్థానిక గిరిజన భవన నిర్మాణ కార్మికులకు, ముఖ్యంగా ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి అవకాశాలు దూరమవుతున్న పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం పాడేరు పట్టణంలోని స్థానిక పాత పెట్రోల్ బంకు వెను క్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ అసోసియేషన్, గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు అధ్యక్షతన ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనుల్లో బయట ప్రాంతాల నుంచి వలస కార్మికులను నియమించడం వల్ల స్థానిక గిరిజన భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కోల్పోతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన / స్థానిక ప్రాంతాలకు వర్తించే లేబర్ చట్టాలు, పీసా యాక్ట్, ఐదవ షెడ్యూల్ నిబంధనలు సరిగా అమలు కావడం లేదని సంఘ సభ్యులు అభిప్రాయపడ్డారు. స్థానిక కార్మికులకు ముందుగా ఉపాధి అవకాశాలు కల్పించేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఈ అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు కూడా సమావేశం నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘంఅధ్యక్షులు,కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అనర్థాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన అవసరం

- గంగవరం, కించవానిపాలెం గ్రామస్తులతో మంప ఎస్సై శ్రీనివాస్

**కొయ్యూరు, జనవరి 9 (ప్రభాతవార్త)**



డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన మండలంలోని మంప పంచాయితీ గంగవరం, కించవానిపాలెం గ్రామాలను తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గంగవరం గ్రామస్తులతో మాట్లాడుతూ సామాజిక ఆర్థిక స్థితిగతులను, గ్రామ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలను నిరోధించే అవసరం ఎంతైనా ఉందన్నారు. అటుపై కించవానిపాలెం గ్రామాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వర్షాకాలంలో భారీ వర్షాలు, తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన కల్పించి, తీసుకోవాల్సి న ముందు జాగ్రత్తలపై చర్చించారు. ఈ రెండు గ్రామాలలో పలువురు గిరిజనులు, రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**పాడేరు,జనవరి9, ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నేడు కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు తెలుగు సంస్కృతి ..సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగి మంటలు నిర్వహించి, సంప్రదాయ పొంగలి వంటకాన్ని సిద్ధం చేశారు. పంటల పండుగగా ప్రసిద్ధి చెందిన సంక్రాంతి ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. కళాశాల ప్రాంగణం అంతా పండుగ సందడి మరియు సాంస్కృతిక ఉత్సాహంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.చిట్టబ్బాయి ముఖ్య అతిథిగా పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అవసరాన్ని తన ప్రసంగంలో ఆయన ప్రస్తావించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ డా. టి. ఎన్.రసూల్ మాట్లాడుతూ తెలుగు విభాగం సాంస్కృతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బోధనా మరియు బోధనేతర సిబ్బంది అందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడంలో సహకరించారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు విద్యార్థులు భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలను రాబోయే తరాలకు పరిరక్షించి, ప్రచారం చేయాలని సంకల్పం చేశారు.



## గిరిజన ప్రాంతాల్లో 400 దుప్పట్ల పంపిణీ

**హుకుంపేట, జనవరి 9,ప్రభాతవార్త**




గిరిజన ప్రాంతాల్లో వివేక స్ఫూర్తి ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ట్రస్ట్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన కుటుంబాలకు 400 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల్లోని 17 మారుమూల గిరిజన గ్రామాల్లో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. కుసుమవలస, కంభవలస,లోచ్చులపుట్టు,కిటింగపుట్టు, ఎగసంతరి, జలగలబంధ, గట్టు, చీకటిపుట్టు, మద్దిపుట్టు, జంగంపుట్టు, దుర్గం, దాలిపుట్టు, కరకవలస, బొడ్డపుట్టు, పట్టం, వెంగడ తదితర గ్రామాల్లో దుప్పట్లు అందజేశారు. వివేక స్ఫూర్తి ఫౌండేషన్ ట్రస్టీ అనిల్ కుమార్ నేతృత్వంలో ఫౌండేషన్ సభ్యులు, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం కార్యదర్శి వంశీ మోహన్‌తో కలిసి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన కుటుంబాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్యం, పరిశుభ్రత, సుస్థిర జీవన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమం గిరిజన ప్రాంత ప్రజల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది

## అవినీతిపై ఉక్కుపాదం: డబ్బులు అడిగితే వేటు తప్పదు

: ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ

**పాడేరు,జనవరి9, ప్రభాతవార్త:**



ప్రభుత్వ సేవల విషయంలో అల సత్వం వహించినా, ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించినా లేదా అదనపు వసూళ్లకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ హెచ్చరించారు. ముఖ్యంగా సచివాలయాల పరిధిలోని అగ్రికల్చర్, ఇంజనీరింగ్,ఆరోగ్య, రెవెన్యూ విభాగాల సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించిన సందర్భంగా పలు కీలక అంశాలపై వెలుగులోకి వస్తున్నాయని అలాంటి వారిపై చర్యలు తప్పవని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఐటిడిఏలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ మాట్లాడుతూ కేవలం అర్జీ దారుని పై దురుసు ప్రవర్తన లేదా పిలవలేదనే, వేరే కారణాలు నేరాలుచూపి కాకపోవచ్చు కానీ, సేవలకు సంబంధించి అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తే అది అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించబడుతుందని అధికారులకు స్పష్టం చేశారు. ఈ చట్టం కింద ఒకసారి కేసు నమోదైతే, తాము లంచం తీసుకోలేదని నిరూపించుకోవాల్సి న బాధ్యత సదరు ఉద్యోగిపైనే ఉంటుందని, అది అత్యంత కష్టతరమైన ప్రక్రియ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత, ఆర్డిఓ లోకేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హుకుంపేట జనవరి 9,ప్రభాతవార్త:**



మండలం కేంద్రంలో గల స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి భోగి ఏర్పాటు చేసి మంటలు వెలిగించి గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో దింసా నృత్యాలు చేస్తూ. భోగి మంట చుట్టున నృత్యాలు చేపట్టారు. అనంతరం కుండలోని పొంగలి వంటకాలు చేపట్టారు. అనంతరం కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు కలిగిన భారత దేశంలో ఉంటూ ఆచారాలు సాంప్రదాయాలు పాటిస్తూ పండగ చేసుకోవడం శుభపరిమాణం అన్నారు. నిత్యం పాఠాలు బోధించే ఎందుకు బిజీ బిజీగా ఉండి ఉపాధ్యాయులు అలాగే పుస్తకాలు చదవడం రాయడంలో బిజీగా ఉండే విద్యార్థులు అందరూ కలిసి ఆహ్లాదకరంగా మానసిక ఉల్లాసం పెంపొందించుకుంటూ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందాయికంగానే ఉందని ఆమె అన్నారు. సెలవులకు విద్యార్థులు అందరూ జాగ్రత్తగా ఇంట్లోకి చేరుకొని సెలవులు ముగించిన అందరూ చక్కగా తిరిగి రావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రతిభవంతులకు చేయూత

- లబ్ధిదారులకు ఉపకారణాలు పంపిణి చేసిన జేసి శ్రీపూజ:

**పాడేరు,జనవరి 9, ప్రభాతవార్త:**



దివ్యాంగులకు చేయూతలో భాగంగా వీల్ చైర్స్, ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సమాజంలోని దివ్యాంగులకు అండగా నిలవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారి తిరుమణి శ్రీ పూజా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని దివ్యాంగులకు అవసరమైన పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇలాంటి పరికరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. లబ్ధిదారులకువీల్ చైర్స్ 10 మందికి ట్రై సైకిల్స్ ముడు చక్రాల సైకిళ్లు 02 మందికి హ్యాండ్ ట్రిక్స్ (చేతి స్టిక్స్) 02 మందికి అందించారు. కార్యక్రమంలో వివిధ ప్రతిభావంతుల సహకార సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మరియు జిల్లా మేనేజర్ కె కవిత, వివిధ ప్రతిభావంతుల కౌన్సిలింగ్ అండ్ మోని టరింగ్ అధికారి కె అప్పలనాయుడు ఇతర సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

**పాడేరు, ప్రభాతవార్త**



పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేతులు మీదగా 2026 సంవత్సర నూతన కేలండర్ ఆవిష్కరించారు. వారానికి మూడు రోజులు జరిగే అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రద్ధగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ,దన్నెటి పలాస రాము, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, బింగినపల్లి హరి బాబు,లకే రత్నబాయి, పలాసి రమణమ్మ ,కూర రాము, మోద స్వరూప, చంపరంజి సత్తిబాబు, చిన్నబ్బాయి, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాఠశాలకు మొబైల్ మైక్ సెట్ సౌండ్ బాక్స్‌లు బహుకరణ


**రాజవొమ్మంగి,జనవరి 09, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో లోగడ విధులు నిర్వహించిన చప్పా సత్యనారాయణ మూర్తి వారి తల్లిదండ్రులైన చప్పా నూకరాజు, సూర్య కాంతం దంపతులు జ్ఞాపకార్థం పాఠశాలకు అవసరమయ్యే సుమారు రూ.18వేలు విలువగల మొబైల్ మైక్ సౌండ్ బాక్స్ లను ప్రధానోపాధ్యాయులు ఎ. ఆదిలక్ష్మికు అందజేశారు. ఈ మేరకు ఆమె, ఉపాధ్యాయులు వారి ఉదార స్వభావాన్ని అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సి హెచ్ శివకృష్ణ, టి బొజ్జయ్య, ఉదయ్, కొండబాబు, పాల్ బాబు, హరిచంద్రప్రసాద్. విఘ్నేశ్వరరావు, విజయలక్ష్మి, అప్పారావు, పార్వతీ, స్వామి, ప్రశాంతి, శాంతిప్రియ, సింహాచలం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ నిధి రుణ బకాయిలు పూర్తిగా వసూలు చేయాలి

**రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త**



శ్రీనిధి రుణ మొండి బకాయిలు ఈ నెల 24 తేదీ నాటికి వసూలు చేయాలని యం. పి. డి. ఓ లోకుల యాదగిరేశ్వర రావు ఆదేశించారు. శుక్రవారం వెలుగు ఏ. పి. యం. రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంక్ రుణ లక్ష్యం పూర్తవ్వాలన్నారు. పి.యం.ఇ.జి.పి రుణాలుపై చర్చించారు. సి. సి లు పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.పి.యం. రామాంజనేయులు, సి.సి.లు లింగమ్మ, చిలకమ్మ, సూర్యనారాయణ, రామకృష్ణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్,విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలండర్ డైరీ ఆవిష్కరణ

**రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త**



పోలవరం నూతన జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య చేతులు మీదుగా 2026 జన విజ్ఞాన వేదిక క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా డిడి మాట్లాడుతూ జే వి వి అనేది ఆంధ్రప్రదేశ్ లోని ప్రజాశాస్త్ర ఉద్యమ సమస్తని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పనిచేస్తుందన్నారు..చెకుముకి 2025 సంవత్సరం సంబరాలు చక్కగా నిర్వహించారని కొనియాడారు. అదే విధంగా జి గడిపే విశ్వరాజ్, జెవివి గౌరవ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోలవరం జిల్లా అధ్యక్షులు వారు మాట్లాడుతూ గంజాయి ప్రభావం రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతుందని పెరగడమే కాక ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో అలజడి సృష్టిస్తుందన్నారు. ఎంతోమంది యువత జీవితాలలో చీకటి నింపుతోందన్నారు. ఈ గంజాయి మహమ్మరి చచ్చిందాకా నరకాన్ని చూపుతూ చంపేస్తుందన్నారు. తన మన అనే విచక్షణ లేకుండా సహనాన్ని కోల్పోయి సంఘవిద్రోహులుగా యువతను మార్చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలు పరిసరాలలో గంజాయి విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీని మీద జనవిజ్ఞాన వేదిక పోలవరం జిల్లా తరఫున అవగాహన క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల యుటిఎఫ్ అధ్యక్షులు శ ఆర్ సనాతన బాబు, ముర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అడ్డతీగలలో గిరిజన సాంప్రదాయ రీతిలో సంక్రాంతి సంబరాలు

**అడ్డతీగల జనవరి 9 ప్రభాతవార్త**



అనంత చక్రరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థిని విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తమ ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇచ్చారు. కళాశాల ఆవరణలో భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వామి మాట్లాడుతూ నేటి తరానికి మన గిరిజన సంస్కృతిని, పండుగల విశిష్టతను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



## అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అడ్డతీగల, జనవరి 09 ప్రభాతవార్త**



అడ్డతీగలలో అల్లూరి సీతారామరాజు స్మారకార్థం నిర్వహిస్తున్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా భాస్కర్ ప్రోత్సాహంతో కూటమి నాయకులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఐ బి. నరసింహమూర్తి క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి మాట్లాడుతూ 11 మండలాల నుంచి 64 జట్లు పాల్గొనడం గర్వకారణమన్నారు. జనవరి 9 నుంచి 30 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి భద్రతపై పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

**అడ్డతీగల జనవరి 9 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని అడ్డతీగల మండలంలో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఎస్సై బి. వినోద్ ఆధ్వర్యంలో పాత నేరస్థులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. పండుగ ముసుగులో కోడి పందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చివరగా మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూర్జ గ్రామంలో ఘనంగా బలి పండగ

**అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంలో (పుష్) పోరబ్ సందర్భంగా మండలంలోని భూర్జగ్రామంలో శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర,భూర్జ గ్రామస్తులతో గిరిజన సంప్రదాయ థింసా నృత్యం తో గ్రామస్తులతో బలి పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ పుష్ పోరబ్ శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని పిలుపిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో జరిగే బలిపండగ (పుష్.ప్రోరోబ్) కు ఆదివాసీ గిరిజన సంఘం పాల్గొని విజయవంతం చేస్తుందని పిలుపిచ్చారు. మాజీ ఎంపీటీసీ బి.దశరథ్ పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 1/10/2026 12:08 AM Page 1






## తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర హోం మంత్రి అనిత.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉదయం తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధిని అందించే శక్తిని కూటమి ప్రభుత్వానికి ప్రసాదించాలని స్వామి వారి కోరి ప్రార్థించారు. అనంతరం ఆలయ వేదపండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి అనిత వెంట పలువురు అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.



## ఘనంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ప్రారంభం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు డీఎం నూని శ్రీనివాస్ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులకు కౌన్సిలింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు. దాంతోపాటు రహదారి భద్రత విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని విషయంపై మాట్లాడుతుండగా వారికి గులాబి పువ్వులు అందజేసి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి భద్రత పైన ప్రత్యేక కార్యక్రమాలు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహిస్తామని, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, ఐ ఎమ్ టి మేనేజర్ సత్యనారాయణ తదితరులు చెప్పారు.





## షుగర్ ఫ్యాక్టరీ వద్ద పొర్లు దండాలుతో రైతులు, కార్మికులు నిరసన


**చోడవరం, జనవరి 9, ప్రభాతవార్త**

షుగర్ ఫ్యాక్టరీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోరుతూ రైతులు కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి 8వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా వారంతా పొర్ల దండాలతో నిరసన తెలిపారు. ఈ విషయంలో చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వం ను వేడుకుంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ రైతులు కార్మికులు, బకాయిలు చెల్లించకపోవడంతో పెట్టుబడులు పెట్టిన వ్యవసాయానికి గత సంవత్సరం చెరకు పండించి షుగర్ ఫ్యాక్టరీ తరలించి నేటికీ కూడా ఫ్యాక్టరీ సొమ్ము చెల్లించకపోవడంతో వడ్డీలు కట్టలేక రైతులు విలవిల లాడుతున్నారన్నారు. చిరంచం రామునాయుడు మాట్లాడుతూ కార్మికులు జీతాలు లేక కుటుంబాలతో రోడ్డు పడే పరిస్థితి ఏర్పడిందని ఆదేవిధంగా షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ కలెక్టర్ గా కి రైతులు కార్మికుల యొక్క సమస్యలు గురించి తెలియజేసిన నేటికీ కూడా బకాయిలు చెల్లింపులు చేయకపోవడంతో రైతులు కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోన మోహన్, సిపిఎం మండల కార్యదర్శి సోమాదుల దేవి, మహిళా సమాఖ్య కార్యకర్త బొబ్బిలి దేవి, సేనాపతి సత్యారావు, దండుపాటి తాతారావు, తనకల జగన్, రాయిసూరిబాబు, పాలిమేర వెంకట అప్పారావు, ముద్దాల మహాలక్ష్మి నాయుడు, ఏం మల్లేశ్వర రావు, ఏం మల్లేశ్వరరావు రైతులు కార్మికులు పాల్గొన్నారు



## రాముల నాయక్ జన్మదిన వేడుకల్లో తోట నగేష్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బంజారా రాముల నాయక్ 61వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని పాత శాసనసభ సభ్యుల వసతిగృహం ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు ,ఏఐసీసీ నాయకులు వి. హనుమంతరావుతో నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో హనుమంతరావుతో నగేష్ పలు విషయాలు మాట్లాడారు. ఆ మాట్లాడిన సందర్భంలో నగేష్ ను అభినందించారు.

## తెరుచుకోని గ్రామ సచివాలయం

**గొలుగొండ, జనవరి 9,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గొలుగొండ గ్రామ సచివాలయం శుక్రవారం పూర్తిగా తెరవలేదు. ఈ విషయంపై గ్రామస్తులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం లోనే ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయి. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తాళం కూడా తెరవని పరిస్థితి శుక్రవారం ఎదురైంది. మండల పరిషత్ ఎదురుగా ఉన్న గ్రామ సచివాలయం ఉదయము నుండి సాయంత్రం వరకు కనీసం తాళం కూడా తీయకుండా అలాగే ఉంచి.. ఈ విషయంపై సామాజిక మాధ్యమాల్లో నిశ్శబ్దంగా ప్రచారం జరుగుతుంది.



## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని పెద్ద తీనార్ల,చిన్న తీనార్ల గ్రామాల్లో ఎంపీడీవో బి. చైతన్య ఆకస్మికంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు విషయమై మాట్లాడారు పారిశుద్ధ్య నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. ఆమెతోపాటు సర్పంచ్ ఎరుపల్లి మునలయ్య, కార్యదర్శి ఏపీవో భాగ్యలక్ష్మి ఉన్నారు.





# సెయింట్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి మహోత్సవం

**- అలరించిన వందమంది హరిదాసులు..**

**ఎలమంచిలి జనవరి 09 ప్రభాతవార్త:**

పట్టణంలోని సెయింట్ జ్యూడ్స్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్కటి పండుగ వాతావరణంలో చిన్న పిల్లలు నుండి పెద్దవారి వరకు వారి వారి వేషధారణలతో ఆద్యంతం అలరించారు. ఒకటవ తరగతి చదువు తున్న విద్యార్థుల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు ప్రతి తరగతి నుండి పదిమంది చొప్పున వందమంది హరి దాసు వేషధారణలో ఈ సంబరాలలో పాల్గొన్నారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో వచ్చి పండుగ వాతావరణానికి మరింత శోభను తెచ్చారు. పట్టణంలో గత 40 సంవత్సరాలుగా హరినామ సంకీర్తన చేస్తూ ఈ ధనుర్మాసమంతా ప్రజలను మేలుకొలుపే హరిదాసుతో కలిసి విద్యార్థులు నగర సంకీర్తన చేశారు. గంగిరెద్దు , హరిదాసు, పిల్లల సాంప్రదాయ వస్త్రధారణ, పాటలతో నిజమైన సంక్రాంతి ముందే వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తమ పాఠశాలలో సంప్రదాయ క్లబ్ ను ప్రారంభించి ప్రతీ పండుగను నిర్వహిస్తున్నామని, పిల్లలు



మన ప్రాచీన సాంప్రదాయాలను మర్చిపోకూడదు అనే తపనతో వందమంది హరిదాసు వేషధారణలో గల విద్యార్థులతో పట్టణంలో గల యానాద్రి కాలనీ, కొత్తపేట, మిలటరీ కాలనీలలో హరినామ సంకీర్తన నిర్వహిస్తున్నామని అన్నారు. పాఠశాల లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే కేవలం విందులు, వినోదాల కోసం మాత్రమే కాదని ఇది మన ఆత్మతో ముడిపడి ఉన్న సంబంధమని, దీని యొక్క గొప్పతనాన్ని అందరికి




తెలియజేయడాని కే ఈ యొక్క హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు సామాజిక, సాంస్కృతిక ,క్రీడా అభ్యున్నతి కోసం ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించి శిక్షణ ఇస్తున్నామన్నారు. సుహృద్భావ వాతావరణంలో విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చందనం అలంకరణలో శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి

**యస్ రాయవరం ప్రభాతవార్త**

ధనుర్మాసంలో భాగంగా శుక్రవారం శ్రీ వైభ వెంకటేశ్వర స్వామి చందనం అలంకరణ లో దర్శనం ఇచ్చారు. గోదాదేవి 25 వ పాసురం లో భాగంగా భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారి కి ప్రత్యేక కుంకుమ పూజలు. తిరుప్పావై సేవలో పాల్గొని. స్వామి వారిని అండా ల్ అమ్మవారి ని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమం పండితులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 27వ తేదీ ఆదివారం అమ్మవారు కోడారై సేవ జరుగుతుందని. ఆ రోజు అమ్మవారు అయ్యవారి కి చక్రపొంగలి నైవేద్యం సమర్పిస్తారమని.ప్రత్యేక పూజలు జరుగునని అయన తెలియ జేశారు.



## అప్పలరాజుపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయం.!

**యస్. రాయవరం, ప్రభాతవార్త**

ప్రజా నాయకుడు అప్పలరాజు పై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయమని సి పి యం పార్టీ గాజువాక ఏరియా కార్యదర్శి యం. రాంబాబు అన్నారు. శుక్రవారం ఉదయం అప్పలరాజు స్వగ్రామం యస్. రాయవరం ధర్మవరం అగ్రహారంలో ఆయన కుటుంబ సభ్యులను సిపియం బృంద సభ్యులు పరామర్శించారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రజలకు అండగా వున్నాడని, ప్రజా భూముల సమస్యల పరిష్కారంలో ప్రజలకు మేలు చేస్తున్నాడని ప్రభుత్వం ఆయనపై పి డి యాక్ట్ పెట్టి అన్యాయంగా జైలుకు తరలించడం. ప్రభుత్వ నిరంకుశంత్వ ధోరణికి అద్ధం పడుతుందన్నారు. ఈ విషయమై జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను సమాయత్తపరచి రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామన్నారు. ఈయన వెంట డి వై ఫ్ఐ నాయకులు రాము, యస్ ఫ్ ఐ జిల్లా నాయకులు శశికుమార్ ఐద్వా జిల్లా నాయకురాలు శ్రీదేవి, మత్స్య సంఘం నాయకులు అంగా లోకేష్ పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద సూక్తులతో మార్మోగిన గ్రామం.!

**- వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన యువకులు.. యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో ర్యాలీ.!**

**ఎస్ .రాయవరం, ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రేవుపోలవరం గ్రామంలో యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. రేవుపోలవరం పాఠశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అమ్మవారి శతకం పట్టు మీదుగా మాధవా స్వామి ఆలయం సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాలనీ మీదుగా సాగిన ర్యాలీ తిరిగి రేవుపోలవరం పాఠశాల వద్ద ముగిసింది. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు స్వామి వివేకానంద సూక్తులు ఉచ్చరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్. రాయవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు కోడలావరాజు, జనసేన నాయకులు సంజీవరావు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు కొవిరి బంగారి, టీడీపీ నాయకులు రమణబాబు,ఆర్ఎస్ఎస్ కార్యకర్త నూకరాజు, జనసేన నాయకులు కారే సూరిబాబు, బొంది బన్ని, యువకులు గనగళ్ళ మధు, శ్రీను, దూడ నూకరాజు, కొమర తాతాజీ, ఎరిపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన అండర్ 14 కబడ్డీ పోటీలు

**చోడవరం, జనవరి 9, ప్రభాతవార్త:**

ప్రేమ సమాజం వేదిక గా స్థానిక సాకేత్ ఫౌండేషన్, క్రీడాభారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న అండర్ 14 కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చోడవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలబాలికల సుమారు 30 టీములు పోటీల్లో పాల్గొనగా మొదటి రోజు పోటీలన్నీ స్థానిక చోడవరం సభ రిజిస్టర్ గీతా లక్ష్మీ ప్రారంభించారు. క్రీడలు శారీరిక రాడుతుందో పాటు మానసిక ఉత్సాహాన్ని అందిస్తాయని క్రీడల ద్వారా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దొరుకుతుందని ఈ సందర్భంగా గీతా లక్ష్మీతెలియజేశారు. మొదటి రోజు పోటీలు క్వాటర్ ఫైనల్స్ పూర్తి చేసుకోగా రెండవ రోజు 10 వ తారీఖున సెమీఫైనల్స్, ఫైనల్స్ నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ఫౌండేషన్ ప్రతినిధులు సూర్యప్రకాశ్ మాస్టారు శ్రీనివాస్, క్రీడ భారతి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రాజు, ఆర్.వేణుగోపాల రావు మాస్టారు, జాయింట్ సెక్రెటరీ పుల్లేటి గణేష్, వ్యాయామ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, వెంకట్రావు, శ్రీనివాస్ మాస్టారు, నాగమణి మేడం,రామకృష్ణ, చోడవరం మార్తాన్ రన్నర్ నాగేశ్వరరావు, డ్రాయింగ్ మాస్టర్ సూర్యనారాయణ, టీవీ రమణ మాస్టారు, ఆడమ్స్ పల్లున, మహతి, వాసవి, ఉషోదయ స్కూల్స్,ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్)లో రహదారిపైనే వ్యర్థాలు

**రాంబిల్లి జనవరి 9 ప్రభాతవార్త**


రాంబిల్లి అచ్చుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ ఈ జెడ్) డీ నోటి పై చేసిన నాన్ సెజ్ స్థలాల్లో జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు ఏర్పాటై ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న వాటి నుంచి వెలువడే వ్యర్థాలను రహదారిపై పడేస్తున్నారు, సెజ్, నాన్ సెజ్ ప్రాంతాల్లో రెండు చోట్ల ఏపీఐఐసీ అధికారులు పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు తరలించేందుకు రెండు చోట్ల డంపింగ్ యార్డులను కేటాయించారు, అయితే సంబంధిత కంపెనీల నుంచి వ్యర్థాలను తరలించే గుత్తేదారులు రహదారులపై పడవేస్తున్నారు, ఆపై వాటిని నిప్పు పెట్టి దహనం చేస్తున్నారు, దీంతో రహదారులకు ఇరువైపులా ఏపుగా ఎదిగిన వృక్షాలు మంటలకు ఆహుతి అవుతున్నాయి, డంపింగ్ యార్డ్ స్థలానికి ఎదురుగా రహదారిపై వీటిని వేస్తున్నారు, ఇక్కడ విశాలమైన ఖాళీ స్థలం ఉన్న లోపలకు పట్టుకొని వెళ్లకుండా రోడ్డుపై పడేస్తున్నారు, ఈ విషయమై ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ఎస్. నరసింహారావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఈనెల 20వ తేదీన నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరగనున్నదని ఎంపీడీవో బీ. చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సర్పంచ్ సభ్యులతోపాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సంబంధిత నివేదికలతో హాజరుకావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు..

**ఎలమంచిలి జనవరి 09 ప్రభాతవార్త:**

పట్టణంలో ని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రేమ్ చంద్రశేఖర్ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి మన సంస్కృతిక ప్రతీక అని రైతులు పండించిన పంటను ఇంటికి చేర్చిన సందర్భంలో రైతులు ప్రజలు ఆనందోత్సవాలలో ఈ పండుగను చేసుకుంటారని అన్నారు. డిగ్రీ కళాశాలలోని నిర్వహించిన ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్ పోటీలను అధ్యాపకులకు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వుమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**ఎలమంచిలి జనవరి 9 ప్రభాతవార్త:**

మండలంలోని పురుషోత్తపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాని శేషు పాల్గొని ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజాన శేషు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి వచ్చిందంటే పండుగ వాతావరణం లో ఉంటుందని అలాంటిది స్కూలు ఆవరణలో కూడా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రాజన్న శేషు కూడా తిని పథకాన్ని బాగా అమలు చేస్తున్నారంటూ మధ్యాహ్నం భోజనం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వేకువజామునే హరినామస్మరణతో మార్మోగుతున్న పల్లెలు

**ఎలమంచిలి, జనవరి 9, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎర్రవరం గ్రామంలో సంక్రమాణం ఈ నెల రోజులు పల్లెల్లో మేలుకొలుపుల పేరుతో హరినామ సంకీర్తనతో ప్రజలందరినీ నిద్ర లేపడం పూర్వం నుండి ధర్మ కార్యంలో ఒక భాగం, నెల గంట మొదలుకొని భోగి వరకు జరిగే ఈ మేలుకొలుపు లు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 10 సంవత్సరాల నుండి అన్ని గ్రామాల్లో భోగికి వారం రోజు ముందులో ఈ మేలుకొలుపులు బృందాలన్నీ ఒక పెద్ద గ్రామంలో కలిసి సమ్మేళనంగా ఏర్పడడం వారి యొక్క అనుభూతులను పంచుకోవడం, మేలుకొలుపులు గురువులకు సత్కారాలు చేయటం, ఒక పండగ వాతావరణంలా సమరసత సేవ ఫౌండేషన్ కల్పిస్తుంది. ఏది ఏమైనా పూర్వ రోజులు పునరావతం అవ్వటానికి మేలుకొలుపులు భక్తుల్లో చైతన్యమే కారణం, ఈ హరినామ సంకీర్తనతో మేలుకొలుపు బృందాలు ప్రతి గడపకు రావడంతో ప్రతి గృహిణి వాకిట్లో కల్లాపు చల్లి సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో ఆహ్వానించడం అనేది, భక్తి ,మన సంస్కృతి ,సాంప్రదాయాలను పెంపొందించినట్లు అవుతుంది.



## వాటర్‌ట్యాంక్‌ను ఢీ కొట్టిన లారీ: లారీ డ్రైవర్ మృతి

**ఎలమంచిలి, జనవరి 9, ప్రభాతవార్త:**

మండలంలో పులపర్తి సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం లారీ ,వాటర్ ట్యాంకర్ ను ఢీ కొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం పులపర్తి జంక్షన్ దాటిన తరువాత అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న రోడ్డుమధ్య సెంటర్ డివైడర్లు గల మొక్కలు తడుపుతున్న వాటర్ ట్యాంకును అనకాపల్లి నుండి తుని వైపు వెళుతున్న లారీ బలంగా ఢీకొనడంతో ఢీ కొట్టిన లారీ కేబిన్ నుజ్జు నుజ్జు అవ్వడంతో డ్రైవర్ చిక్కుకుపోవడం తో, డ్రైవర్ను నడుము కాళ్ళ భాగం వరకు క్యాబిన్లో నుజ్జు నుజ్జు అవ్వడంతో బయటికి తీసేందుకు తీసేందుకు హైవే పెట్రోలియం, రూరల్ ఎస్సై ఉపేంద్ర తన సిబ్బందితో మూడు గంటలు ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో,డ్రైవర్ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. లారీ డ్రైవర్ నల్గొండ జిల్లా హెచ్ వెంకటయ్య (51) నాకు తెలిసిందని, వృత్తిని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు వద్ద నుండి ఫిర్యాదు సేకరించిన తర్వాత కేసు నమోదు చేస్తామని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.



## బయ్యవరం హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కసింకోట, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జివి రమణ ఆధ్వర్యంలో ముందస్తుగా శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులచే ముగ్గుల పోటీలు, సాంప్రదాయ వస్త్రధారణ, పథంగాలు ఎగరవేయుట వంటివి నిర్వహించారు. అనంతరం భోగి మంట వేసారు. సాంప్రదాయ నృత్యాలు విద్యార్థులు అలరించారు. ముగ్గులు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మండల కేంద్రమైన కసింకోటలో గల ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ బి ఉమశంకర్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ చేశారు. ఈ సందర్భంగా రంగవల్లులు లతో ముస్తాబు చేశారు. కళాశాల ప్రాంగణమంతా సాంప్రదాయ సంక్రాంతి వాతావరణం నెలకొల్పి విద్యార్థులకు సంక్రాంతి విశిష్టత తెలియజేశారు. విద్యార్థులకు మలబార్ గోల్డ్ యాజమాన్యం వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కే.శివ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ong-8_ong-8.qxd 1/10/2026 12:09 AM Page 1



## ఎస్.రాయవరం పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

**ఎస్.రాయవరం జనవరి 9 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యా ర్థులకు 30 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంటలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొని మండల వైస్ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మరియు విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత కృషితో సి.ఎస్.ఆర్ నిధులతో పాయకరావుపేట నియోజకవర్గం లోని అన్ని జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం విద్యార్థులకు 30 మంది విద్యార్థుల కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం అధ్యక్షులు అమలకంటి అబద్దం. సర్పంచ్ భూపతి అప్పారావు, ఎం.పి.టి.సి బైపా శ్రీనివాసరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ వాసం ప్రసాద్, సోమిరెడ్డి రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివయ్య భోగి మంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అధ్యాపకులు విద్యార్థులందరూ సాంప్రదాయ వస్త్రలంకరణలతో కోలాహలంగా జరుపుకున్నారు. విద్యార్థులు కళాశాలను ముగ్గులతో అలంకరించారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. బోగబంటల మధ్య సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు అధ్యాపకులు కలిసి మెలిసి ఆనందంగా గడిపారు. చిన్న దొడ్డి కళ్ళు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు .ఉపాధ్యాయులు ఏడిద వెంకట్రావు ఉన్నారు.

## ప్రైమరీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**గొలుగొండ జనవరి 8 ప్రభాతవార్త**



మోడల్ ప్రైమరీ గ పాఠశాల గొలుగొండ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయిలు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వచ్చారు. ముందుగా విద్యార్థులచే ముగ్గులు వేయించారు. అనంతరం భోగి మంటలు, గొబ్బెమ్మలు, కోలాటం, ఆట పాటలతో సాంప్రదాయం గా సందడి చేసారు. పాఠశాలలో పనిచేస్తున్న రమణ, రమణమ్మ, శానిటేషన్ వర్కర్ గా పనిచేస్తున్న సంతోషి రమణమ్మ, వంటలు చేస్తున్న ఇబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు, బాల కృష్ణ,బానోజీరావు, ఉమ ఐ ఈ ఆర్ టి సిబ్బంది రమణి, అజ్మత్ తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..

### - ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై హెచ్చరిక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణించడం వలన ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో; ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్మకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఒక ప్రకటనలో తెలియజేశారు. .. ఇందులో భాగంగా శుక్రవారం అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. .. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50 మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. .. ఆర్టిజిఎస్ ద్వారా జిల్లాలో గల రవాణా అధికారులు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులు పెడతామని తెలియజేశారు. .. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. .. ఈ రోజు నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

## సోలార్ ఏర్పాటుతో 20సంవత్సరాల విద్యుత్ వినియోగం

**మాకవరపాలెం జనవరి 9 ప్రభాతవార్త**



విద్యుత్ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ వేసుకోవడం ద్వారా ఎంతో ప్రయోజనం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.త్రినాథ్(నర్సీపట్నం) అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని జీ.కోడూరు గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ విద్యుత్తు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం ఉద్దేశించి డి.ఇ.త్రినాద్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు సోలార్ రూఫ్ టాప్ ను వేసుకోవడం వలన 20 సంవత్సరాలు ఉచితంగా విద్యుత్తును వినియోగించుకోవచ్చునన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీతో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి సోలార్ ఏర్పాటు చేసుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యుత్ వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకుని, విద్యుత్తు ఆదా చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ, కోడూరు గ్రామ పెద్దలు మళ్ల జగన్నాథరావు (జైబాబు) మాజీ ఎంపీటీసీ వెంకటరమణ,జనసేన పార్టీ నాయకులు శేషు, పలువురు గ్రామ పెద్దలు విద్యుత్ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ సభ్యులుగా ఆంజనేయమూర్తి

**మాకవరపాలెం జనవరి 9 ప్రభాతవార్త**




అనకాపల్లి జిల్లా బిజెపి ఓబీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అనకాపల్లి ఆంజనేయ మూర్తి నియామకం అయ్యారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేశ్వరరావు అనకాపల్లి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడి సత్యనారాయణ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకున్నట్లు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బిజెపి పార్టీ, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా శక్తివంచను లేకుండా పని చేస్తానన్నారు. మాకవరపాలెం మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి, యువ మోర్చా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పెద్దల సహకారంతో పని చేస్తానని ఈ సందర్భంగా ఆంజనేయమూర్తి తెలిపారు.

## ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనుల ప్రారంభం

**రాజవొమ్మంగి, జనవరి 09, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భూమి పూజ చేయడం జరిగింది. రాజవొమ్మంగి మండలంలో ప్రజలు చేత ఎన్నిక కాబడిన జడ్పీటీసీ అయిన నాకు కనీస సమాచారం ఇవ్వడానికి అధికారులకు కాళీ లేదా అని పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. జడ్డంగి పి. హెచ్. సి కి 100 మీటర్ల దూరంలో సెల్ సిగ్నల్ ఉన్న ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు జడ్పీటీసీ తెలిపారు. ఇదే కాకుండా జడ్డంగి గ్రామంలో మార్కెటింగ్ బిల్డింగ్ పనులు, రాజవొమ్మంగి శివాలయం సీసీ రోడ్డు పనులు, లోదొడ్డిలో పంచాయితీ లో రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు కూడా కనీస సమాచారం లేదన్నారు. ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పట్ల కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని జడ్పీటీసీ జ్యోతి వెల్లడించారు. అధికారులు కావాలనే ఇలా చేస్తున్నారన్నారు. అధికారులు అనుసరిస్తున్న పద్ధతులపైకలెక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

### - రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**చింతూరు జనవరి 9 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ను నిర్వహిస్తున్నట్టు రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అన్నారు శుక్రవారం చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, దానికోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బాను ఏర్పాటు చేసినట్లు ఆమె ప్రకటించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవికి చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొర, తాసిల్దారు హుస్సేన్ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేకు మొత్తం 50 వినతి పత్రాలు రాగా అందులో నూటికి 90 పోలవరం సమస్యలతో కూడిన దరఖాస్తులే వచ్చాయని వాటిని తక్షణం అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారాన్ని అందించడంలో తెలుగుదేశం పార్టీ కీలకంగా వ్యవహరిస్తుందని పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగకుండా నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆమె అందరికీ భరోసా కల్పించారు.

## కోడిపందాలు నిర్వహణకు అనుమతులు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### - చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్

**చింతూరు జనవరి 9 ప్రభాతవార్త**



చింతూరు ఐటిడిఏ పరిధిలోని 4 మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు మరియు జుధాలు నిర్వహణకు ఎటువంటి అనుమతులు ఇవ్వబడలేదని కోడిపందాలు జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతు క్రూరత్వ నిరోధక చట్టం, 1960 ప్రకారం కోడి పందాలు జంతువులపై క్రూరత్వం, అక్రమ బెట్టింగ్ మరియు ప్రజా శాంతి భంగానికి దారితీసే చర్యలుగా గుర్తించబడ్డాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోవని స్పష్టం చేశారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమం మరియు అటవీ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందాలు జరిగే అవకాశమున్న గ్రామాలు, ఖాళీ ప్రదేశాలు, ప్రైవేట్ భూములను ముందుగానే గుర్తించి పర్యవేక్షణ, పేట్రోలింగ్, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీల ద్వారా, ప్రజా ప్రకటనలు, సమావేశాల ద్వారా కోడి పందాలు నిషేధించబడిన విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలకు సంబంధించి ఏ విధమైన వ్రాతపూర్వక లేదా మౌఖిక అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ లేదా ప్రైవేట్ భూములను ఉపయోగించరాదని రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శులు మరియు ఫీల్డ్ స్థాయి అధికారులు తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎలాంటి ప్రయత్నాలు జరిగినా వెంటనే నివేదించాల్సిందిగా ఆదేశించారు. ఈ ఆదేశాల అమలును పోలీసు శాఖ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని, ఉల్లంఘనలు గుర్తించిన చోట తక్షణమే చర్యలు తీసుకుంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి విరుద్ధ చర్యలు జరిగినా తీవ్రంగా పరిగణించబడతాయని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయి కెలో ఇండియా పోటీలకు ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక

**అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త**



జాతీయ స్థాయి కెలో పోటీలకు అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినీలు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాకినాడ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో ఈ నెల 8 న జరిగిన ఓపెన్ కేటగిరి విభాగం లో ఇండియా గిరిజన క్రీడలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పి డి ఎల్.జ్యోతి శిక్షణ లో జావలిన్ త్రో, డిస్కస్ త్రో లో బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న టి.జ్యోతిక కు ప్రథమ స్థానం, డీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.నీలవేణి కి ద్వితీయ స్థానం లోనూ, 5 కె రన్ లో బి ఎస్ సి లో మొదటి సంవత్సరం చదువుతున్న బి.శ్రావణి కుమారి ద్వితీయ స్థానం లభించాయని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థినిలు జాతీయ స్థాయి కె లో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు గారు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు అభినందనలు తెలియజేశారు.

## సర్వసభ్య సమావేశం.. సమస్యలకు పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

**గూడెం కొత్తవీధి, జనవరి 9, ప్రభాతవార్త**




మండలంలోని సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు మండలంలో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం కోరుతూ తీర్మానం చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు హాస్టల్లో పూర్తిస్థాయి వంట సిబ్బందిని నియమించాలని మరియు ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకు పూర్తిస్థాయి ఏటిడబ్ల్యూ అని నియమించాలని అంగన్వాడి సెక్టర్ పూర్తిస్థాయి సూపర్వైజర్లను నియమించాలని అనేక సమస్యలు పరిష్కరించాలని సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులకు తీర్మానం చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్కు సమర్పించాలని నిర్ణయించారు. మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న వివిధ సంఘట నలను నిరంతరం పర్యవేక్షించేందుకు పూర్తి స్థాయి ఏటిడబ్ల్యూ నియామకం చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు. అలాగే పిల్లలకు భోజనం వండేందుకు ప్రతి 30 మంది విద్యార్థులకు ఒకవంట మనిషినీ నియమించాలని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు డిమాండ్ చేశారు.ప్రతి పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించి,విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు సెక్టార్లలోని సూపర్వైజర్లను నియమించాలని విద్యా, నివాస అవసరాల దృష్ట్యా అదనపు పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టాలని, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని తీర్మానంలో స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచాలని, మండలంలోని పీహెచ్సీ ఆసుపత్రులలో పగలు ఒక వైద్యుడు రాత్రిపూట ఒక వైద్యులు నిరంతరం ఉండేలా కోరుతూ తీర్మానం చేస్తే జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేలా మండల పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ తీర్మానానికి మొదటిగా గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు ప్రతిపాదించగా మిగతాఎంపీటీసీ సభ్యులు,అధికారులు ఆమోదించారు.

## ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భూమిపూజను చేశారు.రూ. 20 లక్షలు వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆయుర్వేద భవనం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే అన్నారు. ఆయుర్వేద వైద్య సేవలను కూడా ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్య ఆసుపత్రి కొనసాగుతుందని డా. ప్రమీల అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, టిడిపి నాయకులు గణజాల తాతారావ్,మండల కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బారంగి అనుదీప్,చెక్కా పండుబాబు, కంటపురెడ్డి వీరబాబు(శ్రీను),చిలకచర్ల వీరబాబు, లకంసాని మల్లిబాబు, చలుమర్తి బన్ను, చవల కుమార్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి మాణిక్యం,చిక్కాల చిన్న, ఎలిసెట్టి అప్పన్న, ఆయుర్వేద వైద్యులు డా. ప్రమీల, ఏ. పి. ఎస్. హెచ్. యం. ఐ. డి. సి అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకట రమణ, పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.జడ్డంగి ఎస్. ఐ చినబాబు, అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్, హెచ్. సి లు గోవిందరాజులు, సుబ్బారావు, ఏ. పి. ఎస్. పి. పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## అడ్డతీగలలో ఐటిడిఏ పీవో స్మరణ రాజ్ పర్యటన

**అడ్డతీగల జనవరి 09 ప్రభాతవార్త**



అడ్డతీగల మండలంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వెలుగు (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనధన్ వికాస్ కేంద్రం (వీడీవీకే)లోని జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ను సందర్శించి నిర్వహణపై సూచనలు చేశారు.మండల మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొని, మహిళలు బ్యాంకు లింకేజీ, రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. అర్హులు పీఎంఈజీపీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.వేటమామిడి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించి, ప్రీస్కూల్ కార్యక్రమాల అమలును పరిశీలించారు. అంగన్వాడీ మీటింగ్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.వి.వి కుమార్. తహసిల్దార్ దొరకయ్య. వెలుగు, అంగన్వాడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు దక్కిన గౌరవం: ఎస్టీ కమిషన్ చైర్మన్కు కేబినెట్ ర్యాంక్

**రంపచోడవరం జనవరి 10 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సొళ్ళ బొజ్జి రెడ్డికి కేబినెట్ ర్యాంక్ మంజూరు చేస్తూ, ఎస్కార్ట్ సౌకర్యం మరియు కేబినెట్ మంత్రికి వర్తించే అలవెన్సులు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు (బీవీ) జారీ చేయడం జరిగింది.ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రజానీకం మరియు గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, గిరిజన సమాజానికి దక్కిన గౌరవంగా వారు అభిప్రాయపడ్డారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్కు ఈ స్థాయి గుర్తింపు లభించడం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిందని సంఘాల నాయకులు తెలిపారు. అదేవిధంగా, నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా లో తొలిసారిగా కేబినెట్ ర్యాంక్ మంజూరు చేయడం, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు దక్కిన చారిత్రక గౌరవంగా వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా గిరిజనుల సమస్యలు మరింత ప్రభావవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఏర్పడిందని, ఇది గిరిజన సంక్షేమానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని గిరిజన సంఘాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## సెంట్ ఆన్స్ స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**పాడేరు,జనవరి 9, ప్రభాతవార్త:**



స్థానిక సెంట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు.సిస్టర్ ఆగ్నస్ మేరీ, సిస్టర్ సురభి,సిస్టర్ ప్రియ గా ముఖ్య అతిథిగా ఈ సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన గిరిజన సంప్రదాయ ధింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ పిల్లలు చేసిన నృత్యం అందరినీ అలరించింది. అంతకు ముందు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి వేడుకలను ప్రారంభించారు.

**తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థుల వేషధార**



సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను చాటిచెబుతూ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. బాలురు కట్టుపంచెలు, బాలికలు లంగా ఓణి మరియు చీరకట్టులో తెలుగుదనానికి నిలువుటద్దంలా కనిపించి చూపరులను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఏకగ్రీవంగా ఏపీ ఎన్జీజీవో అల్లూరి జిల్లాఎన్నికలు

**పాడేరు, జనవరి 9, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అల్లూరి సీతారామ రాజు జిల్లాఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ లో శుక్రవారం సింగల్ సెట్ నామినేషన్ లు రావడం తో ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయని ఎన్నికల అధికారి జి వి.ఆర్.ఎస్ కిషోర్, సహాయ ఎన్నికల అధికారి కె. రంగాచారి ప్రకటించారు. నూతన ప్రెసిడెంటుగా ఎల్ఆర్బి .పాత్రుడు (అగ్రికల్చర్ ) , అసోసియేట్ ప్రెసిడెంటుగా గుల్లేలి సింహాద్రి (మెడికల్ ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా జి.మోహనరావు ( పాలిటెక్నిక్ ) , పి.కృపారావు,(ట్రెజరీ) ఆర్.బాలకృష్ణ (గిరిజన సంక్షేమ)పి.రాంబాబు (పంచాయితీ రాజ్) వైస్ ప్రెసిడెంట్ (మహిళ) గా పి.వెంకటలక్ష్మి (మెడికల్) కార్యదర్శి గా ఎస్.సంజీవ రాజు (మెడికల్) ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఎస్ శ్రీనివాసరావు (కమర్షియల్ ) జాయింటు సెక్రటరీ లుగా కె. సురేష్ ( వేటర్నరీ ) జి చిట్టిబాబు (మెడికల్ ) ఎల్ సత్యనారాయణ (పంచాయతీ సెక్రటరీ ) , బింగయ్య ( ఖాదీ బోర్డు ) బి సూర్యనారాయణ (జి ఎస్ యూ స్ ) జాయింటు సెక్రటరీ మహిళ గా అమృత దుర్గా ప్రియ దర్శని (పంచాయతీ సెక్రటరీ )కోశాధికారిగా జి.సుబ్రహ్మణ్యం (ఇరిగేషన్) ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు . నామినేషన్ కార్యక్రమం ముందు సుమారు 400 ఉద్యోగులుతో పాడేరు లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎరుపు జండాలతో నగరం అంతా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మలేరియా అధికారి వరహాలు దొర,అనకాపల్లి జిల్లా ఏపీన్జిజిఓ అధ్యక్షులు రవికుమార్, విశాఖపట్నం నాయకులు రవి శంకర్ పార్వతీపురం నాయకులు దుర్గా ప్రసాద్ శ్రీధర్ మధుశంకర్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్, డివి రమణ ఆదేశములు ప్రకారం ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. అనకాపల్లి, విశాఖపట్నం నాయకులు, పాల్గొన్నారు.

## మూడు నెలలుగా నిలిచిపోయిన వేతనాలు..

**అడ్డతీగల జనవరి 09 ప్రభాతవార్త**




అడ్డతీగల మండల కేంద్రంలోని ప్రభుత్వ పౌరసరఫరాల గోడౌన్లో పనిచేస్తున్న హమాలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. గత మూడు నెలలుగా తమకు రావాల్సిన వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు జీతాలు అందక అప్పులపాలవుతున్నామని వాపోయారు. ప్రభుత్వ రేషన్ బియ్యం లోడింగ్, అన్లోడింగ్ పనులను రాత్రింబవళ్లు శ్రమించి చేస్తున్నప్పటికీ వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని హమాలీలు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పౌరసరఫరాల వ్యవస్థ సజావుగా నడవాలంటే తమలాంటి హమాలీల కష్టానికి తగిన గౌరవం, సమయానికి వేతనాలు అవసరమని వారు సూచించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను విడుదల చేసి తమకు న్యాయం చేయాలని హమాలీలు డిమాండ్ చేస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త :**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తో పాటు, డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినీ లు, అధ్యాపకులు ఈ సంబరాల్లో పాల్గొని వేడుకను వైభవంగా జరుపుకున్నారు. ప్రకృతికి, పంటలకు కృతజ్ఞతలు తెలిపేందుకుగాను, శీతాకాలం ముగిసి ఉత్తరాయణం ప్రారంభం అయిందని సూచించడానికి జరుపుకునే భోగి, సంక్రాంతి, కనుమ పండగలకు సంబంధించిన సంక్రాంతి సంబరాలను విద్యార్థినీల కోలాహలం నడుమ ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. అనంతరం విద్యార్థినిలు, అధ్యాపకుల ఆటపాటలతో కళాశాల ప్రాంగణం సందడి సందడిగా మారింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ తమ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు . రాష్ట్ర ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు ను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వేడుకల్లో వార్డెన్ వైకుంఠ రావు , అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## 'రామతీర్థం' అభివృద్ధికి నిధులు ఇవ్వండి.. మంత్రి ఆనంను కోరిన ఎమ్మెల్యే నాగ మాధవి



నెల్లిమర్ల, జనవరి 9, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరావతిలో మంత్రి ఆనంను కలిసి ఎమ్మెల్యే నాగమాధవి ఆలయ సమగ్ర అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. నియోజక వర్గ పరిధిలోని ఇతర దేవాలయాల పెండింగ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కా రానికి మంత్రి ఆనం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే నాగ మాధవి ఇక్కడి విలేకరులకు తెలిపారు. నెల్లిమర్ల నియోజకవర్గాన్ని ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసే దిశగా తన కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## మద్యం త్రాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జరిమాన



నెల్లిమర్ల, జనవరి 9, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండలంలో మొయిద జంక్షన్‌లో జరిపిన వాహన తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికిన మందుబాబుల కు విజయనగరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఎక్సైజ్ జడ్జి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారని నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడపడం మన ప్రాణాలతో పాటుగా ఎదురుగా వచ్చే వాహన దారుడు ప్రాణాలను కూడా రిస్క్‌లో పెట్టడం అవుతుందని ఆయన తెలిపారు. ఎవరూ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. అలాగే మండలంలో పండుగ పేరుతో ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షంచడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాంటి సమాచారాన్ని గ్రామస్తులు, యువత 9121109444 నంబర్‌కు సమాచారాన్ని ఫోన్ ద్వారా గాని, వాట్సాప్ ద్వారా గాని అందజేయాలని ఎస్సై గణేష్. కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



భోగాపురం, జనవరి 9, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ మార్ఫెడ్ చైర్మన్, నెలిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండలంలోని పోలిపల్లిలో బంగారు రాజు తన స్వగృహం వద్ద శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు గురించి మత్స్యకారులు సమస్యలకు సంబంధించి వినతులు స్వీకరించారు. భోగాపురం పోసి పాత్ర వేగా మండలాలకు చెందిన రిక్క తోగు నాయుడు, కంబపు దేవిలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 76,114 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు బంగారు రాజు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తకోట వెంకటరమణ సరగడ తోగులరెడ్డి రెక్క ఆది కోరాడ రాంబాబు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాసంస్థలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



కొత్తవలస జనవరి 9 ప్రభాతవార్త

వాగ్దేవి డిఫెన్స్ అకాడమీలో, వివిధ కళాశాల లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. సంక్రాంతి పండుగ గొప్పతనం, రైతు జీవితంతో ఉన్న అనుబంధాన్ని మేనేజ్మెంట్ విద్యార్థులకు వివరించారు. కష్టపడి పని చేసే రైతుకు గౌరవం ఇచ్చే పండుగగా సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని తెలిపారు. వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ కేవలం విద్యకే కాకుండా, భారతీయ విలువలు, సంప్రదా యాలను విద్యార్థుల్లో నాటే సంస్థగా నిలుస్తుందని ఈ వేడుకలు మరోసారి నిరూపించాయని తెలీపారు. కళాశాల ప్రాంగణంలో భోగి మంటల నడుమున విద్యార్థుల కేరింతలతో, నృత్యాలతో సంక్రాంతి సంబరాలు ఆకాశాన్ని అంటుకున్నాయి. ముఖ్య అతిథి కెంబూరి చంద్రమౌళి, కళాశాల కరస్పాండెంట్ అయిన కోటిన మహేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ అయిన ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం తడితరులు పాల్గోనిరి.

## కుట్ర కోణం ఉంటే దర్యాప్తు చేయాలి.. పోలీసులకు ఆదేశించిన ఎమ్మెల్యే



చీపురుపల్లి జనవరి 9 ప్రభాతవార్త

గరివిడి మండలం కోదూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అడప సూర్యనారాయణ మృతి పట్ల కుట్ర కోణం ఏమైనా ఉంటే దర్యాప్తు చేయాలంటూ చీపురుపల్లి పోలీస్ అధికారులకు స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు సూచించారు. గత రెండు రోజులుగా అదృశ్యమైన మాజీ సర్పంచ్ సూర్యనారాయణ శుక్రవారం గ్రామ పొలిమేరలోని నీతి కుంతలో శవమై తేలిన సూర్యనారాయణ మృతదేహాన్ని శుక్రవారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన పరిశీలించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో మాట్లాడుతూ సూర్యనారాయణ లాంటి సీనియర్ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని నష్టమని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు గరివిడి మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, బీసీ సెల్ నాయకులు ముల్లు రమణ, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం గుర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: మాజీ ఎంపీ బెల్లాన



చీపురుపల్లి జనవరి 9 .ప్రభాతవార్త

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాజీ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చీపురుపల్లి కోపరేటివ్ సొసైటీ బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఉద్యోగులకు ఆయన సంఘీభావం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ముఖ్యంగా 2019, 2024 సంవత్సరాల పెండింగ్ వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాట్యుటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు–ప్రోమోషన్లు, అదే విధంగా డిపెల్ఎస్ఈ ద్వారా ఉద్యోగ భద్రత వంటి అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, గవిడి సురేష్ సొసైటీ కార్యదర్శులు బెల్లాన గోపాలం, చందక దినేష్ కుమార్, జగదీష్, పి.సంతోష్ కుమార్‌తో పాటు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..



చీపురుపల్లి జనవరి 9 ప్రభాతవార్త

పేదలకు పండగ కూటమి ప్రభుత్వం నిత్యం పని చేస్తుందని అలనాని ఎంపీటీసీ సేనపతి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండలం విశ్వనాథపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు రైతులకు అవసరమైన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తాసిల్దార్ టీ ధర్మరాజు పాల్గొని రైతుల రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ మల్లేశ్వరరావు ఆర్ సూర్యనాయుడు వినేల శ్యామల రావు ఆదినారాయణ గొల్లబాబు పాల్గొన్నారు.

## వృద్ధులకు బియ్యం, నగదు, దుప్పట్లు వితరణ



చీపురుపల్లి జనవరి 9 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని రావివలస సమీపంలో గల బాబూజీ వృద్ధ ఆశ్రమానికి శ్రీరామనగర్ లయన్స్ ప్రతినిధులు శుక్రవారం ఉచితంగా బియ్యం నగదు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివిధంగా వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదును అందజేశారు. కాగా తమకు సాయాన్ని అందించిన లయన్స్ ప్రతినిధులకు పండుటాకులు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు సాయం అందించిన వారిలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బలిజేపల్లి రవి,ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి ప్రసన్న కుమార్, మూర్తి తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో వేడుకగా "సంక్రాంతి సంబరాలు"



గజపతినగరం, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. పదో తేదీ నుంచి సంక్రాంతి సెలవులు కావడంతో, శుక్రవారం దాదాపు అన్ని పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఉత్తమ రంగ వల్లులు ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. అలాగే భోగిమంట వెలిగించి, మంట చుట్టూ సాంప్రదాయకమైన నృత్య ప్రదర్శన విద్యార్థినిలు చేశారు. పలు సంక్రాంతి, భోగి పాటలకు విద్యార్థినిలు చేసిన నృత్య ప్రదర్శన, కోలాటం ఆకట్టుకుంది.

## టిడిపి నాయకుడు సూర్యనారాయణ మృతికి పలువురు సంతాపం



గరివిడి జనవరి,9 ప్రభాతవార్త

మండలంలోని కోడూరుకి చెందిన టీడీపీ నాయకుడు అడపా సూర్యనారాయణ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కోడూరు సీనియర్ టిడిపి నాయకుడు అడపా సూర్యనారాయణ రెండు రోజులు క్రితం ఇంటి నుండి బయటకు వాకింగ్ వెళ్లి అదృశ్యమైన నేపథ్యంలో శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలో గల ఒక గని బంటాలో కాలు జారిపడి మృత్యువాత పడినట్లు స్థానికులు గుర్తించారు. కాగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, సీనియర్ టీడీపీ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మాజీ ఎంపిపి పైల బలరాం ,ఎంపిపి మీసాల విశ్వేశ్వర రావు,కోడూరు సర్పంచ్ గేదెల ఆది నారాయణ, టీడీపీ నాయకులు ఎస్.సురేష్,రౌతు కామునాయుడు, మహంతి రమణమూర్తి, గొట్టిముక్కల సత్తిరాజు అడపా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడపా మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కళా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సూర్యనారాయణ మృతితో కోడూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. గరివిడి ఎస్ఐ. బి.లోకేశ్వర రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అనాధ పిల్లలకు బట్టల పంపిణీ



రామభద్రపురం, జనవరి,9 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా రామ భద్రపురం మండలంలో ఉన్న తమ పాఠశాలలో చదువుతున్న అనాధ పిల్లలకు ఉపాధ్యాయులు తమ సొంత డబ్బులతో బట్టలను ఎంఈఓ 1 తిరుమల ప్రసాద్, ఎంఈఓ 2 పెంటయ్యచేతుల మీదుగా స్థానిక ఎంఆర్.సీ భవనం సమీపంలో పంపిణీ చేశారు. పంపిణీ చేసిన ఉపాధ్యాయులకు ఎంఈఓ 1 తిరుమల ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ప్రసన్నకుమార్, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు బొప్పే రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదాలు లేకుండా హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే కోళ్ల



వేపాడ, జనవరి 9, ప్రభాతవార్త

రైతుల భూములకు వివాదాలు లేకుండా చేసి పూర్తిస్థాయి హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్పష్టం చేశారు. శుక్రవారం వేపాడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తహసిల్దార్ రాములమ్మ, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, దేశం నేతలు పోతల వెంకటరమణ, గుమ్మడి భారతి, గొంప తులసి, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమం

### పారిశుధ్యం,పాసు పుస్తకాలు పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి సర్పంచ్ నారాయణమ్మ.

### ఉప సర్పంచ్ ఎల్లశీనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, జనవరి 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దూరుగ్రామ పంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున పారిశు ధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అదే విధంగా పెద్దూరు గ్రామంలో చేపడుతున్న పారిశుధ్యం పనులతో పాటు, ప్రభుత్వం రాజముద్రతో రైతులకు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు త్వరితగతిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయాలని గ్రామ రెవెన్యూ అధికారి ఉద్దవోలు కరుణాకరరావుకు సూచించారు. పారిశుధ్యం కార్యక్ర మంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడులు తెలిపారు. దోమల నివారణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.

## విజ్ఞానభారతి పాఠశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



కురుపాం, జనవరి 9ప్రభాతవార్త.

కురుపాశీ విజ్ఞాన భారతి పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల రక రకాల పాత్రలతో హరిదాసు. బుడబుక్కల వారు, రైతులు, మహిళా రైతులతో కోలాహలంగ ప్రదర్శించారు. పాఠశాల ప్రధానాచార్య కె.కన్నబాబుమాట్లాడుతూ సంక్రాంతి గొప్పతనం జరుపుకోవాలసిన అవసరం గూర్చి వివరించారు. పాఠశాల కరోస్పాండంట్ టి.పాండు రంగా, పాఠశాల కమిటీ చైర్మన్ జి.నగేష్, భారతీయ విద్యాకేంద్రం నుండి సైక్షనిక్ ప్రముఖ్ ఎ.శ్రీనివాసరావు, కె. అప్పలనాయుడు, పాఠశాల కమిటీ గౌరవ సభ్యులు బి.అనిల్ గ్రామ పెద్దలు హాజరై భోగి మంటలు వేశారు. పాఠశాల సిబ్బంది శేఖర్, సురేష్, శ్రీనివాస్, గౌరి, పూర్ణిమ, ఆశజ్యోతి, జి.జ్యోతి, శ్వేత, వసంత పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నెల్లిమర్ల, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని అన్ని పాఠశాల్లలోనూ శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తెలుగు సంప్రదాయం ప్రకారం దుస్తులు దరించడం అన్ని పాఠశాలల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని పాఠశాల్లలోనూ భోగి మంటలు వేసి సంబరాలు నిర్వహించారు. రామతీర్థం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా విద్య శాఖాధికారి యు.మాణిక్యాల నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు సూర్యనారాయణమూర్తి పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంతోషకరమైన విషయం మండల విద్యాశాఖ అధికారి 2 సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి.

## అవంతీస్‌లో వేడుకగా సంక్రాంతి సంబరాలు



గరివిడి జనవరి,9 ప్రభాత వార్త


స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కళాశాల క్రీడా మైదానంలో అవంతి విలేజ్ (పల్లెటూరు) సెట్ వేసి గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కొత్త బియ్యంతో పాయసం చేశారు.పాలు పొంగించి సంక్రాంతి వేడుకలను ప్రతిబింబింప జేశారు. ఉత్సాహం గా జరిగిన వేడుకల్లో చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు, అవంతీ విద్యా సంస్థల ప్రతినిధి ముత్తెంశెట్టి మహేష్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, చీపురుపల్లి సి ఐ శంకర్రావు, గరివిడి ఎస్ ఐ బి.లొకేశ్వర రావు, కళాశాలలో వివిధ విభాగాధిపతులు పాల్గొని సంక్రాంతి ప్రాధాన్యతను తెలిపారు. సంక్రాంతి మన వేడుకల్లో ముఖ్యమైంది, ప్రధానమైందని డిఎస్పీ అన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆటలు పోటీలకు పాల్గొన్నవారు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలి : ఎంపీడీవో బివిజె పాత్రో

పాచిపెంట, జనవరి,9 ప్రభాత వార్త

సంక్రాంతి పురస్కరించుకొని ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రెడిషనల్ గేమ్స్ నిర్వహించినట్లు ఎంపీడీవో బీవిజె పాత్రో ప్రకటనలో తెలిపారు. ఉత్సాహం ఉన్న మహిళలు పురుషులు పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. పోటీలో పాల్గొనవలసిన వారు శనివారం సచివాలయం 1 పంచాయతీ కార్యదర్శి దీపక్ వద్దకు వెళ్లి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. స్విప్పింగు తొక్కుడు బిల్ల, కర్ర సాము, పెంకులాట, టగ్గ ఫోర్ గాలిపటాలు ఎగురువేత ఆటలు పోటీలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్తులు.. రహదారిని అభివృద్ధి చేయండంటూ వినతిపత్రం



వేపాడ, జనవరి9, ప్రభాతవార్త

వేపాడ మండలంలో అతి ప్రధానమైన సోంపురం – ఆనందపురం ఆర్ అండ్ బి రహదారిని అభివృద్ధి చేయాలని వేపాడ గ్రామస్తులు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం వేపాడలో తాసిల్దార్ కార్యాల యానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఎమ్మెల్యేను ఆపి రహదారి విషయంపై నిరసన వ్యక్తం చేశారు. వేపాడలో ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని వాహన చోధకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని తక్షణమే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వాపోయారు. విద్యార్థులు, రైతులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ, రోడ్డుకు సంబంధించిన బిల్లులు చెల్లింపులో కొంత ఇబ్బంది ఉన్నందున పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. పండగల అనంతరం కూడా రోడ్డు పనులు ప్రారంభం కాకపోతే ప్రజలందరితో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగుతామని కాంట్రాక్టర్‌కు స్పష్టమైన హెచ్చరిక చేశామని వెల్లడించారు. ప్రజల సమస్యపై పూర్తి స్థాయిలో పోరాడతానని, అతి త్వరలో రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటానని, ఆ మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు కొంత ఊరట చెందుతూ సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమం చేపట్టవలసి వస్తుందన్నారు.

## ఉత్కంఠ భరితంగా ఆటలు పోటీలు..ఆలోచింప జేసిన లఘు చిత్రాలు



గరివిడి జనవరి,9 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల ఆటలు,సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో 4 పశువైద్య కళాశాలలు, ఒక డైరీ టెక్నాలజీ కళాశాలకు చెందిన 530 మంది విద్యార్థులు ప్రదర్శించిన లఘు చిత్రాలు ప్రేక్షకులను ఆలోచింప జేసాయి. ఆటలు ఉత్కంఠ భరితంగా సాగి క్రీడాభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సౌజన్యం, గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. చివరి రోజు జరిగిన అథ్లెటిక్స్‌లో తిరుపతి, గన్నవరం,ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ కళాశాలల విద్యార్థులు పోటా పోటీగా పరుగు పందెంలో పాల్గొని పతకాలు సాధించారు. లలిత కళల విభాగంలో రంగోలి, క్లే మోడలింగ్, కార్టూన్, కొలాజ్, ఆన్ ద స్పాట్ పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ వంటి సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను చాటుకొని విజేతలుగా నిలిచారు. కళాశాల అసోసియేట్ డాక్టర్ మక్కెన శ్రీను పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో డా.బి.జయచంద్ర, డా.వై.ఆర్.అంబేద్కర్, డా.జ్యోతిశ్రీ, డా.గంగునాయుడు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## డీవీఎల్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



శృంగవరపుకోట,జనవరి9,ప్రభాతవార్త

మండలంలోని భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో ముందస్తుగా శుక్రవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ అధినేత డా.వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి భోగి, సంక్రాంతి, కనుమ అలాగే జానపద నృత్యాలు, సంప్రదాయ గీతాలు,రంగోలి పోటీలు, ప్రసంగాల ద్వారా రైతుల ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, చెరకు,సంప్రదాయ అలంకరణలతో సుందరంగా అలంకరించడంతో స్కూల్లో మంచి పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడంగిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



బాడంగి, జనవరి9,ప్రభాతవార్త

స్థానిక బాడంగిలోని పీఎంశ్రీ జడ్పీ పాఠశాలలో విద్యార్థుల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ముగ్గుల పోటీలు, సంప్రదాయ,జాతీయ భావన,అన్నిమతాల వస్త్ర వేషధారణలు, జానపద నృత్యాలు, కోలాటం, నాటికలు ప్రదర్శించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ వంటకాల, వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు,విద్యార్థుల తప్పిటగుళ్ళ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ప్రత్యేక అతిథులుగా హాజరైన స్థానిక ఎంపీటిసి, హెచ్ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని పిల్లలను అభినందించి వివిధ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## మున్సిపాల్టీలో మనఇల్లు మన సంక్రాంతి సంబరాలు



సాలూరు జనవరి 9 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏపీ టిట్కో ఇంకా పురపాలిక అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఇల్లు మన సంక్రాంతి సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. ముందుగా అక్కడ భోగి మంటలు వేసి అందరకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించగా స్థానిక మహిళలు రంగురంగుల రంగవల్లులు వేసి విజేతలయ్యారు. అందులో భాగంగా మంత్రి చేతుల మీదుగా ముగ్గులు పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ పండగ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.టీడ్కో ఈఈ శ్రీరామ్ మూర్తి,కమీషనర్ టిటి రత్న కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,చిట్టి, పరమేష్,హర్షవర ప్రసాద్,కిలారి రవి,మున్సిపల్,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పర్యవేక్షస్తున్న పంచాయతీ కార్యదర్శి దీపక్



పాచిపెంట, జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న పారిశుధ్య పనులను పంచాయతీ కార్యదర్శి 1 దీపక్ పరివేక్షంచారు. శుక్రవారం ఫ్రైడే అండ్ డ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో గల సాలాపువీధి బాలివీధి తడి పొడి చెత్తను వేరు చేసి పరిశుభ్రం చేశారు. పండగ ముందు కావడంతో మండల కేంద్రంలో ప్రధాన వీధులతో పాటు అన్ని వీధుల్లో పారిశుధ్య పనులు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఫ్రైడే డ్రైడేక్ సందర్భంగా వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



మెరకముడిదాం, జనవరి 9 ప్రభాతవార్త

ఈ రోజు మెరకముడిదం మండల మహా సమఖ్యవద్ద సంక్రాంతి సంబరాలలో భాగంగా, మండల ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కల్పించారు. ప్రస్తుతం మండలంలో ఉన్న మొక్కజొన్న పంట ఆరోగ్యాంగా పెరిగి ఎక్కువ దిగుబడి రావడానికి అవసరమైన కాషాయలు, ద్రావనాలు పెట్టి రైతులకు అమ్మడంజరిగింది. ఏపిసిఎన్ ఎఫ్ స్టాఫ్ మండల ఐసి ఆర్‌పిఎస్, ఎఫ్ఎంటిఎస్, ఎన్ ఎఫ్ఏ శంకర్, డిఎల్ఎం పి. స్వామినాయుడు, మండల ఏపీఎం రాజశేఖర్ రావు, ఏపిడి వెలుగు డి ఆర్ డి ఏ (జిల్లా అదనపు పథక సంచాలకులు) సావిత్రి పాల్గొన్నారు.

## కేంద్ర బృందం పరిశీలన



మక్కువ జనవరి 9 ప్రభాతవార్త

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బృందం జలశక్తి – జన భాగీరధీ –జె ఎస్ జె బి 2.0 భారత ప్రభుత్వం సెంట్రల్ నోడల్ ఆఫీసర్ వి సుగుణాకర రావు మక్కువ మండలంలో అనసభద్ర, పనస భద్ర, సిబిల్లి పెద్ద వలస, చెముడు, తూరు మామిడి కొయ్యణపేట, చప్ప బచ్చిము పేట, గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన జల సంరక్షణ పనులను పరిశీలించారు. వీరితో డి.ఇ.ఒ సంతోషకుమార్, ఏపిడి శ్రీహరి రావు, ఏపీ డి. త్రివిక్రమ రావు (పార్వతీపురం ) ఎంపీడీవో అర్జున్ రావు, ఏపీవో ఈశ్వరమ్మ, ఈసీ టి. వెంకట లక్ష్మ , టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## గుచ్చిమిలో అగ్ని ప్రమాదం


### ఒక ఇల్లు, రెండు లక్షలు నగదు, రెండు మోటర్ బైక్లు దగ్ధం



దత్తిరాజేరు జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని గుచ్చిమీ గ్రామంలో రాజాన శ్రీను మిద్దె ఇంట్లో విద్యుత్ వైర్లు కలిసి పోవడం వలన అగ్నిప్రమాదం సంభవించిందని గ్రామస్తులు తెలిపారు. గ్యాస్ సిలిండర్‌కు నిప్పు అంటుకొని మంటలు వ్యాపించడంతో ఇంటిలో ఉన్న రెండు లక్షల నగదు ఖరీదైన సామాన్లు అగ్ని మంటలు వల్లకాలి బూడిద అయ్యాయి పక్కన రాజన్న అప్పన్న శాల కాలిపోవడంతో సాల్లో ఉన్న గంట సత్యనారాయణ హీరో హెూండా బైక్ అప్పన్న తాలూకా ఎక్సెల్ బైకు అగ్నిప్రమాదంలో కాలిపోయాయన్నారు గజపతినగరం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పనిచేసిన కూలీలు డబ్బులు ఇంట్లో ఉంచానని అవి అవి మంటల్లో కాలిపోయాయని బాధితుడు లబోదిబోమ శీటున్నారు గ్రామ పెద్దలు ఫిర్యాదు మేరకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## ఫోర్ట్ సిటీ పాఠశాలలో వేడుకగా సంక్రాంతి సంబరాలు



విజయనగరం జనవరి,9 ప్రభాత వార్త

పట్టణంలోని ఫోర్ట్ సిటీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి వేడుకల్లో పాల్గొని పలు నృత్య రూపకాలు ప్రదర్శించి ఆహూతులను తన్మయత్వ పరిచారు. విద్యార్థులు హరిదాసు,సోదెమ్మ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పండుగ ప్రాధాన్యతను నృత్య రూపం, స్కిట్, లఘుచిత్ర రూపాల్లో ప్రదర్శించి మన్ననలను పొందారు. భోగి మంటలు వేసి ఆనందాన్ని పంచుకున్నారు. రంగ వల్లుల తో పాఠశాల ప్రాంగణం కొత్త కాంతులీనింది. కాగా పాఠశాల చైర్మన్ కె వి పి రాజు(శివ), వైస్ చైర్మన్ చంటి,ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినా ఖాన్,డైరెక్టర్ మధు, అశోక్, నీలిమ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి ప్రాధాన్యతను,ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సంబరపడ్డారు.



## ఘనంగా శ్రీ విజ్ఞాన్‌లో సంక్రాంతి సంబరాలు

కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త:
స్థానిక శ్రీ విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు కోసం మేనేజ్‌మెంట్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ఈ సంక్రాంతి సంబరాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు వివిధ వేషధారణలు గొబ్బిపూజ, గంగిరెద్దుల ప్రదర్శన, భోగిమంటలు, విద్యార్థుల నూతన వస్త్ర అలంకరణ, బొమ్మల కొలువు, బుర్రకథ పలు ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శన తిలకించడానికి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, ఎంఈఓలు 1, 2 సప్పటి శివరాంప్రసాద్, చిట్టిబాబులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ ఉమామహేశ్వరి, ఆదినారాయణ, ఉపాధ్యాయుల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

పాతపట్నం, జనవరి 9 ప్రభాతవార్త:



స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత శోభయమానంగా శుక్రవారం నిర్వహించారు. అందమైన ముగ్గులు, రంగవల్లికలతో పాఠశాల ఆవరణ అంతా అలంకరించారు. ముఖ్యంగా చిన్నారులు వేసిన హరిదాసులు, గంగిరెద్దుల వాళ్లు, పల్లె పడుచులు వేషధారణ మరింత ఆకట్టుకుంది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ భోగి మంటను వెలిగించి ఈ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినంగా జరుపుకునే భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు అతి పవిత్రమైనవని, మొదటగా భోగి పండుగని మనలో ఉన్న చెడు, కష్టాలు అన్ని తొలగిపోవాలని మన జీవితంలో కొత్త వెలుగులు నిండాలని భోగిమంట వేయడంలో అంతరార్థమని ఆయన చిన్నారులకు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డీన్ పద్మజ మాట్లాడుతూ ఇది రైతుల పెద్ద పండుగని, రైతు సంవత్సరం మొత్తం కష్టపడి పంట చేతికి వచ్చిన తరువాత పండుగను ఆనందంలో చేసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణకు కఠినంగా చట్టాలను అమలు చేయండి

### విధులను బహిష్కరించిన పాతపట్నం బార్ కౌన్సిల్ సభ్యులు



పాతపట్నం, జనవరి 9 ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న అమానుష దాడులను అరికట్టేందుకు గాను న్యాయవాదుల రక్షణకు తక్షణమే కఠిన చట్టాలను అమలు చేయాలని పాతపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించారు. ఇటీవల దేశ నలుమూలల జరుగుతున్న వరుస దాడులపై శుక్రవారం వీరు విధులను బహిష్కరిస్తూ శాంతియుతంగా నిరసనను తెలియజేశారు. న్యాయవాదుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వృత్తిపరమైన భద్రత కల్పించడంలో చొరవ చూపాలన్నారు. అనంతరం పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జ్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గేదెల సూర్యారావు, జనరల్ సెక్రటరీ మద్దిల రమణ, సీనియర్ న్యాయవాదులు మెట్ట రామారావు, దాలయ్య, లుకలాపు యుగంధర్, చెంచల రామకృష్ణ, పడ్డ అప్పలనాయుడు, బాడాన వెంకట అప్పలనాయుడు, సిస్టు షణ్ముఖరావు, కూర్మాపు రామారావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## దండుగోపాలపురం పాఠశాలలో ముందే వచ్చిన 'సంక్రాంతి'

సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త



దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి, పాఠశాల అవరణమంతా మామిడి తోరణాలతో, రంగవల్లికలతో తీర్చిదిద్దారు. విద్యార్థులు వేసిన హరిదాసు, జంగమయ్య, సోదమ్మ వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరకుగడలతో, క్రొత్తకుండలో పాలు పొంగించడము, గొబ్బెమ్మలు, భోగి మంటలతో కోలాహలంగా పండుగ వావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమానికి మండల విద్యాధికారులు చిన్నవాడు, అర్జునుడు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. విద్యార్థినిలు సంక్రాంతి, గొబ్బెమ్మ పాటలకు నృత్యప్రర్శనలు, కోలాటం చేశారు. గాలిపటాలు ఎగురవేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న మాట్లాడుతూ మన తెలుగు ఆచార సాంప్రదాయలను తెలియచెప్పే ఇటువంటి పండుగలను జరపటం ద్వారా విద్యార్థులకు పండగల ప్రాముఖ్యతను తెలియ చెప్పాలనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్య ప్రకాష్, బి.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అన్నాజీరావు, లక్ష్మీనారాయణ, శారదాంబ, మురళీధరరాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మనాయుడు, కె.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, సి.ఆర్.పి. గిరి, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

సీతంపేట, జనవరి 9 ప్రభాతవార్త :
సైబర్ నేరాలపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. శుక్రవారం మెట్టు గూడ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రహదారి ప్రమాదాల వలన మృత్యువాత పడుతున్నారని వీటిని నివారించడానికి మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రిబుల్ డ్రైవ్ చేయవద్దని అన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని వాహనదారులను కోరారు. పండగ పూట సొంత గ్రామాలకు వెళ్లే వారంతా వాహనాలు జాగ్రత్తగా నడపాలని రహదారి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

## ఎస్‌విజె విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

కవిటి, జనవరి 9 ప్రభాతవార్త:



స్థానిక ఎస్‌విజె విద్యా సంస్థల ఆవరణలో సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు డిగ్రీ కాలేజ్ విద్యార్థులు సంక్రాంతి గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. అందమైన ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. భోగిమంటలను వెలిగించి దాని చుట్టూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఆనందించారు. బాలబాలికలు విచిత్రవేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బెండాళం రూప్స్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం మా ఎస్‌విజె సంస్థల్లో ఎప్పుడూ ఆనవాయితీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.జి. జోష్ కుమార్, ప్రిన్సిపాల్ సంగీత, మేనేజర్ మహేష్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ భాస్కర్ రావు మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

ఆమదాలవలస, జనవరి 9 (ప్రభాతవార్త)
ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన 40 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.నాగభూషణరావు, పీవీకే రాజు, తమ్మినేని శ్రీనివాసరావు,గొండు రమణమూర్తి, కూన ఆంజనేయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బొత్సను కలిసిన శ్యాంప్రసాద్ రెడ్డి

ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణని ఇచ్ఛాపురం నియోజకవర్గానికి నూతనంగా వైకాపా సమన్వయ కర్తగా నియామకం పొందిన సాడి శ్యాంప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బి.సి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్‌తో కలిసి గౌరవ పూర్వకంగా కలిసి తనను ఇచ్ఛాపురం సమన్వయకర్తగా అవకాశం కలిగించినందుకు కృతజ్ఞతలు తెలియపర్చారు. ఈ సందర్భంలో శ్యాంప్రసాద్ రెడ్డి సత్యనారాయణకు బొకే ఇచ్చి శాలువతో సత్కరించారు. ఆ శాలువను శ్యాంప్రసాద్‌కి అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు సమన్వయ పర్చుకుంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గం పార్టీ పటిష్టతకు పనిచేస్తూ తదుపరి ఎన్నికల్లో ఖచ్చితంగా గెలవాలనే పట్టుదలతో పని చేయాలని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం రానున్న ఎన్నికల్లో విజయానికి అవసరమైన వర్గాలతో ప్రజల మన్ననలు పొంది అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తూ, నియోజకవర్గంలో సీనియర్లను గౌరవించుకుంటూ, యువకులను, కార్యకర్తలను ఎన్నికల్లో విజయం దిశగా తీసుకొని వెళ్ళాలని సూచించారు. అవసరమైన సందర్భంలో తనను నేరుగా సంప్రదించవచ్చు అని పేర్కొన్నారని చెప్పారు.



## దగదగ మెరిసిపోతున్న గిరిజన గ్రామాలు

### గంగంపేటలో ప్రత్యేకంగా పారిశుధ్య పనులు

వీరఘట్టం, జనవరి 9 ప్రభాతవార్త :
మైదాన ప్రాంతాల కంటే గిరిజన గ్రామాలే మిన్న అన్న చందంగా ఉన్నాయి నేడు. ప్రభుత్వమే కాదు అధికారులు కూడా వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. మండలంలోని కుంబిడి ఇచ్చాపురం పంచాయతీలో అదే గ్రామంతో పాటు గంగంపేట గ్రామంలో కూడా పారిశుద్ధ్య విషయంలో ఎంతో మెరుగ్గా కనిపిస్తుంది. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి టి.విజయ కుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా పారిశుధ్య పనులను చేపట్టారు. ఆమె దగ్గరుండి కాలువలలో పూడికలను తీయించడమే కాకుండా, పరిసర రహదారులను కూడా పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. గిరిజన గ్రామాలు లాగే మిగిలిన మైదాన గ్రామాలు కూడా ఇదేవిధంగా పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తే పల్లెలు దగదగా మెరిసిపోవడం ఖాయం. తద్వారా అంటు రోగాలకు ప్రజలు దూరంగా ఉండేందుకు దోహదపడేందుకు ఆస్కారం లేకపోలేదు. ఈ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రశాంత్‌తో పాటు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.గ్రామాన్ని ఎంతో పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి విజయకుమారి ని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## పరిశుభ్రతపై అవగాహన

రణస్థలం, జనవరి 9 ప్రభాతవార్త :



లావేరు మండలంలోని గుమడాం గ్రామంలో శుక్రవారం నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతులు శుభ్రపరుచుకొనునట, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన డాక్టర్ సమంత పాల్గొని అవగాహన కల్పించారు. రోజూ సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చునని, అలాగే ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం యొక్క ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు పరిశుభ్రత అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నైస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ బి.రవితేజ, ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఎన్.మోహన్, కిరణ్, ఎంపీటీసీ జగ్గురోతు తవిటినాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంచమ్మ తల్లి గుడి పరిసర ప్రాంతాలలో స్పెషల్ శానిటేషన్



కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త:
స్వచ్ఛ సంక్రాతి స్పెషల్ శానిటేషన్‌లో భాగంగా కంచిలి మండలం ఎస్అర్‌సి పురం గ్రామ పంచాయతీలో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్, ఎస్అర్‌సి పురం కాలనీ మరియు అర్‌సి పురం గ్రామం కంచమ్మ తల్లి గుడి పరిసర ప్రాంతాలలో స్పెషల్ శానిటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొక్కరి తులసి బలరాం, జెడ్పీటీసీ ఇప్పిలి కృష్ణ, ఎం.పి.డి.ఓ తిరుమలరావు, డిప్యూటి ఎం.పి.డి.ఓ గుజ్జల వీరభద్రస్వామి, ఏ.పి.ఓ ధనుంజయ మరియు పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యర్ర విశ్వనాధం, ఇంజీనిరింగ్ అసిస్టెంట్ నర్తు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇద్దివానిపాలెం హైస్కూల్‌లో టాలెంట్ టెస్ట్

కవిటి, జనవరి 9 ప్రభాతవార్త



ఇద్దివానిపాలెంకి చెందిన శ్రీ స్వామి వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌ను ఆ గ్రామంలో ఉన్న హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనడం జరిగింది. ఈ ఫలితాలను స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12న ప్రకటించి బహుమతులు అందజేస్తారని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సంతోషి, లక్ష్మణమూర్తి, రవితో పాటు సంఘ సభ్యులు వంక శ్రీను, దుర్యోధన, పురుషోత్తం, ముని, కామేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సంక్రాతి బట్టలు పంపిణి



సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త:
సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 15మంది పేద విద్యార్థులకు సంక్రాతి పండగ సందర్భంగా బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్, (హైదరాబాద్) వారు శుక్రవారం బట్టలు పంపిణి చేశారు. నిరుపేద, అనాధ, ప్రతిభావంత విద్యార్థులకు ప్రాజెక్ట్ డైరెక్టర్, జోనల్ డైరెక్టర్ ఎల్.జయ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం.భాను ప్రకాష్, సహాయ ఉపాధ్యాయులు మాధవరావు, జనార్దన్ రావు జానకిరామ్, రామప్పడు, సుగుణ కుమారి మేడం, మహేంద్రడా సింహాచలచారి, శ్యాం, వాణి, అవార్డు డైరెక్టర్ సిహెచ్ రమేష్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం అందించడం జరిగింది. ప్రధాన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఫౌండర్ చాంద్ పాషా గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 26వ తేదీన రిపబ్లిక్ డే పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులందరికీ క్రీడా సామాగ్రి మరియు క్రీడా పోటీలు నిర్వహించినట్లు సంస్థ డైరెక్టర్ తెలిపారు.

## పూణేలో సీతంపేట కార్యదర్శి ప్రసంగం



సీతంపేట, జనవరి 9 ప్రభాతవార్త:
మహారాష్ట్ర పూణేలో నిర్వహించిన జాతీయ స్థాయి మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ అంశంపై సీతంపేట కార్యదర్శి రామకృష్ణ ప్రసంగించే అవకాశం దక్కింది. శుక్రవారం నిర్వహించిన జాతీయస్థాయి వర్క్ షాప్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ తరపున పంచాయతీ కార్యదర్శి విభాగంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సీతంపేట గ్రామపంచాయతీ జిల్లా స్థాయిలో మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం జరిగిందిని ఇప్పుడు జాతీయస్థాయిలో గుర్తింపు కోసం సీతంపేట గ్రామ పంచాయతీలో మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటం కోసం ఏఏ కార్యక్రమాలను చేస్తున్నామో అనే దానిపై వర్క్ షాప్‌లో వివరించడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో ఎంపిక కావడం కోసం ఆంధ్రప్రదేశ్ తరపున సీతంపేట గ్రామపంచాయతీ తీసుకున్న అంశాలను వివరించడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో కూడా పురస్కారం లభించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉద్యోగం చేసుకోండి.. రాజకీయాలు చేయొద్దు

### నౌపడ విఆర్ఓకు అధికార పార్టీ నాయకులు వార్నింగ్



సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త
ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లడానికి లోకల్ లీడర్లు అందరినీ కలుపుకొని వెళ్లాలని మీకు తెలియదా అలా కాకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారా అంటూ నౌపడ విఆర్‌ఓ దుక్క జోగారావుపై అధికార పార్టీ నాయకులు శుక్రవారం మండిపడ్డారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీలో వర్గాలను సృష్టిస్తూ ఒక వర్గం వారిని పిలిచి మమ్మల్ని పిలవకపోవడంపై వీఆర్వో జోగారావుపై మాజీ ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి ఫైరయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది మొదటి నుంచి తమను ఎందుకు ఆహ్వానించడం లేదని దీనిపై సమాధానం చెప్పాలన్నారు. అధికార పార్టీలో సీనియర్ అయ్యుండి రెండు సార్లు సర్పంచ్‌గా, ఒకసారి ఎంపీపీగా పనిచేసిన తనపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. నౌపడ సచివాలయం సిబ్బందిలో విఆర్‌ఓ గ్రూపులను సృష్టించి పబ్బం గడుపు తున్నారని అన్నారు. గతంలో చాలాసార్లు ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించకపోయినా ఓర్పుతో వ్యవహరిస్తున్నానని ఇప్పుడు కూడా అలాగే చేస్తున్నారని అన్నారు. మమ్మలను ఆహ్వానించొద్దని ఎవరైనా మీకు చెబుతున్నారా అని ప్రశ్నించారు. మీరు చేసిన అవినీతి అక్రమాలు అన్ని తెలుసునని ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని సమన్వయం పాటిస్తున్నానని అన్నారు. వీఆర్వో జోగారావు తీరుపై తహసీల్దార్ హేమ సుందర్‌రావుకు ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు. ఈయనతో పాటు టిడిపి నాయకులు సుగ్గు చిన్నారెడ్డి, సుగ్గు నాగిరెడ్డి అనపాన నగేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ హిందీ భాషా దినోత్సవం



కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త:
ప్రపంచ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రపంచ హిందీ భాష దినోత్సవం జరుపుకున్నారు. ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల సంయుక్తంగా జరిపిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వర రావు, కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 10న జరుపుకునే ప్రపంచ హిందీ దినోత్సవం హిందీ భాషను అంతర్జాతీయ భాషగా ప్రోత్సహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా దీని సాంస్కృతిక ప్రాముఖ్యతను గుర్తిస్తుందని అన్నారు. హిందీ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ 1975 జనవరిలో మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగిన మొదటి ప్రపంచ హిందీ సదస్సు జ్ఞాపకార్థకంగా జనవరి 10న ప్రపంచ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారని మొదట హిందీ భాష రాసిన కవి భారతేందు హరిశ్చంద్రుడని హిందీ భాషకు వన్నె తెచ్చిన ఈయన అనేక రచనలు రాసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ముందు చూపుగా హిందీ వర్ణమాల పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే హిందీ అక్షరములతో ప్లే కార్డ్స్‌ను చూపిస్తూ విద్యార్థులు హిందీ నినాదాలు పలికారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆరవ తరగతికి సంబంధించిన తరకారి దర్బార్ పాఠాన్ని అనుసరించుకుని నాటిక రూపంలో టమాట పండు రాజుగా ముల్లంగి గాజర్ సైనికులుగా మిగతా కూరగాయలు దర్బార్లుగా హిందీ సంభాషణ విద్యార్థులకు ఆకట్టుకున్నది. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రోజా రాణి, చలపతి, నిరంజన్ ఖడంగా, పి.కాంతారావు, విజయలక్ష్మి పుణ్యవతి, కిరణ్, కుశ రాజు, ఎం.వి రమణ, బల్ల కాంతారావు, గణేష్, సోమేశ్‌లు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త





## శాంతినికేతన్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త:
శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సంక్రాతి వేడుకలలో స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంక్రాతి సంబరాలు సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అలంకరించిన వస్త్రధారణ అందరిని ఆకట్టుకున్నాయి. భోగి పండుగరోజు పిల్లలపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. భోగి మంటలను వేసారు. విద్యార్థులు వేసిన సంక్రాతి ముగ్గులు అందరిని అలరించా యి. చాలా చక్కగా మన తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరించిన వస్త్రధారణ చేసిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ సెక్రటరీ డి.ఇందిరారెడ్డి, డైరెక్టర్ శృతి బహుమతులను అందజేశారు. స్కూల్ చైర్మన్ డి.కృష్ణ మూర్తి రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో జరుపుకుంటారని తెలియజేసారు. స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శ్రీధర్, పద్మజ, రాజ్యలక్ష్మి, స్నేహ, మీనా, పార్వతి, సరోజినీ, శాంతి, ప్రమీల, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

వీరఘట్టం, జనవరి 9 ప్రభాతవార్త :



ఏపీ ఎన్జీ జీవో సంఘం పాలకొండ తాలూకా యూనిట్ టేబుల్ క్యాలెండర్‌ను పాలకొండ సబ్ కలెక్టర్, సీతంపేట ఐటిడిఏ పిఓ పవర్ సప్నల్ జగన్నాథ్ శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు మంచి సమాచారం ఇచ్చే ఈ క్యాలెండర్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ సంఘం ఉద్యోగులకు అవసరమయ్యే పనులను చేపట్టి అందరి మన్ననలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జిఓ సంఘ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాదం, అధ్యక్షులు పైల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎన్.లక్ష్మీనాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సావిత్రి మరియు సంఘ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## వంతెన పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

సోంపేట, జనవరి 9 ప్రభాతవార్త:
మందస మండలం రట్టి నుండి సోంపేట మండలం బారువ వరకు మహేంద్ర తనయ నదిపై వంతెన, రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పరిశీలించారు. మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వంతెన నిర్మాణాలు పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నదిలో తెప్పలు రాకపోకలు సాగించడానికి అనుకూలంగా సరైన ఎత్తులో నిర్మించాలని ఆదేశించారు. అనంతరం బారువ బీచ్‌ను పరిశీలించి పర్యాటక అభివృద్ధికి కావల సిన అంశాలను పరిశీలించారు. బి.ఐ.యు యస్.ఈ.ఎస్.రామకృష్ణ, డిఈఈ (సోంపేట) రవి కుమార్, జె.ఈ ధనుంజయ, మత్స్యకార నాయకులు ఎస్.చంద్రమోహన్, సూర్యనారాయణ, ఈశ్వరరావు, గొల్లూరు సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు పాల్గొన్నారు. యర్రముక్కాం బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి సహకరించాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు సూరాడ చంద్రమోహన్ కలెక్టర్‌ను కోరారు.

## శివరాంపురంలో గడ్డి కుప్పలు దగ్ధం

### పశుగ్రాసం కోల్పోయానని బాధితుడు ఆవేదన




సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త :
మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామం శుక్రవారం రెండు గడ్డి కుప్పలు కాలి బూడిదయ్యాయి. స్థానిక స్మశాన వాటికకు దగ్గరలో ఉన్న దున్న రాముకు చెందిన రెండు గడ్డి కుప్పలు ఉదయం 10.30గంటల సమయంలో కాలిపోయాయి. కల్లాంలో చేరిన చెత్తకు మంట పెట్టె క్రమంలో నిప్పులు పక్కనే ఉన్న చింత చెట్టుపై పడి చెట్టు కాలిపోయింది. ఈ మేరకు చెట్టు సమీపంలో ఉన్న ఈ రెండు గడ్డి కుప్పలకు మంటలు అంటుకొని కాలి బూడిదయ్యాయి. గ్రామస్తులు వెంటనే కోటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా ఫైర్ ఇంజన్ వచ్చి సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు 6ఎకరాల వరి చేనుకు సంబంధించిన గడ్డి కాలిపోయడంతో పశువులకు పశుగ్రాసం లేకుండా పోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు.

## శ్రీవెంకట సాయిలో ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుక



సరుబుజ్జిలి, జనవరి 9 ప్రభాతవార్త
మండలంలో గల శ్రీ వెంకట సాయి విద్యా సంస్థల కరస్పాండెంట్ కూన జగన్నాథం ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండగ శోభను ఉట్టిపడేలా భోగి మంటలు వేసి భోగి పళ్ళు తెచ్చి భోగి పిడకలు మంటల్లో వేసి పండుగను ప్రారంభించారు. గొబ్బెమ్మలు పెట్టి సంగమయ్యను పూజించారు. కనుమ పండుగలో భాగం గా తీపి పొంగలని తయారుచేసి పిల్లలకి ప్రసాదంగా పంచారు. విద్యార్థులకు పండగ ప్రత్యేకతలు నాగరికత ఆచారాలను తెలిపారు. ప్రిన్సిపాల్ బెండి పురుషోత్తంరావు మాట్లాడుతూ పండగ సెలవుల్లో చదువు పైన కూడా కాస్త శ్రద్ధ చూపించాలని సెలవుల్లో రోడ్లపై తిరిగేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని తల్లి దండ్రులతో మీ కుటుంబంతో కలిసి చక్కగా పండుగా చేసుకోవాలని అన్నారు. విద్యార్థులతో సాంస్కృ తిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపారు. సంక్రాంతి ముందుగా వచ్చే భోగి మంటను కనులారా చేసి చూపారు తెలుగువారి పర్వదినమైన సంక్రాంతి పండగ ఎలా జరుపుకుంటారో విద్యార్థులతో వేషాలు వేయించి అలరారించారు. చిన్నారులు హరిదాసు, బసవన్న వేషాలతో సాంప్రదాయ దుస్తులైన ధోతి, లాల్చీలు ధరించి కన్నుల విందు చేశారు. అలాగే ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిపారు.

## మా బిల్లులు చెల్లించండి : ఎస్‌ఏబిసిఏ శ్రీకాకుళం కాంట్రాక్టర్స్ అసోసియేషన్



కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త:
ఏళ్ల తరబడి బిల్లులు ఇవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మాకు తక్షణమే మా బిల్లులు చెల్లించాలని ఎస్ఏబిసిఏ శ్రీకాకుళం కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అన్నారు. ఈ సంక్రాంతికి తప్పని సరిగా మా బిల్లులు ఇప్పించాలని పత్రికా ముఖంగా అందరూ ఏక కంఠంతో ప్రభుత్వాన్ని విన్నవించారు. అధ్యక్షులు జి.వి.రామానాయుడు మాట్లాడుతూ మన జిల్లాలో అన్నీ శాఖలలో టెండర్ పనులను పనిచేసినా ఏళ్ల తరబడి బిల్లులు ఇవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, బ్యాంకులో డబ్బులు లేకుండా బడ్జెట్ పలానా ఇంత ఉంది అని పిలిచి అనేక పనులు చేయిస్తున్నారు, కానీ బ్యాంకులో డబ్బులు లేక మాకు బిల్లులు వేయడం లేదు. సుమారు శ్రీకాకుళం జిల్లాలో రూ. 200 కోట్లు మేర బకాయిలు ఉన్నాయి. ఈ సంక్రాంతికి కనీసం మా బిల్లులను చెల్లిస్తే సంక్రాంతి సంతోషంగా జరుపుకునే వీలు కలుగుతుందని ఆశతో మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాం. ఉపాధ్యక్షులు గ్రంధి వెంకట గణేష్ మాటాడుతూ మన శ్రీకాకుళం మునిసి పాలిటీలో అయితే ఎవరి పలుకుబడి ఉందే వారే బిల్లులు చేయించుకునే పరిస్థితి ఉంది. కనుక ఏ పని ముందు అవుతుందో అదే బిల్లు ముందు చేయాలి అంతే గానీ పలుకుబడి, రాజకీయ వత్తిళ్లు లేకుండా చేయాలని మీ పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం. ప్రధాన కార్యదర్శి చల్ల సింహాచలం మాటాడుతూ సిబ్బంది నిర్వాకంతో పనిచేసే పనులకు ఎంబుక్‌లు సకలములో రాయక చాలా అశ్రద్ధ చేసి నిధి పోర్టల్‌లో ఆన్లైన్ చేయక ప్రతీశాఖలో అలసత్వం వహించి కాంట్రాక్టర్స్ చెప్పులు అరిగేలా తిరిగినా సిబ్బంది స్పందిం చక మా వృత్తి మీదే అసహ్యించుకునేలా చేస్తున్నారు. కో-ఆర్డినేటర్ మొదలవలస ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ శాఖలో కూడా ఎవరికీ బిల్లులు అవ్వని పరిస్థితి ఉంది, ఈ సంక్రాంతికి ఏదోలా చేసి ఈ ప్రభుత్వం బిల్లులు ఇప్పిం చగలదని ఆశిస్తున్నాము. అధికారులు మాచే వెంబడించి పనులు చేయిస్తున్నారు. కానీ మేము ఎంత తిరిగినా మాకు బిల్లులు ఇవ్వరు, రాయరు, ఆన్లైన్ చేయరు, మాకు బిల్లులు అవ్వవు. అధ్యక్షులు జి.వి.రామానాయుడు, ఉపాధ్యక్షులు గ్రంధి వెంకట గణేష్, ప్రధాన కార్యదర్శి చల్ల సింహాచలం, కోఆర్డినేటర్ మొదలవలసఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులు యాళ్ల రామారావు, కిల్లి మోహనరావు, సభ్యులు తలగాపు సంతోష్ కుమార్, యం.రవికుమార్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **RAJAPUROHITH SATYA DEVI** (Old name) W/o SUKHRAJ aged about 40 Years, R/o Door No 9-1-15, Vijaya Enterprises, Gudi Veedhi, Seven Road Junction, Srikakulam Town and Srikakulam District, A.P. State Pin-532001. Shall Henceforth I will be called as **RAJPUROHIT SATYA DEVI** (New Name) for all purpose.

**CHANGE OF NAME**

I, **RAJAPUROHITH SUKH RAJ** (Old name) S/o KHIMAJI aged about 44 Years, R/o Door No 9-1-15, Vijaya Enterprises, Gudi Veedhi, Seven Road Junction, Srikakulam Town and Srikakulam District, A.P. State Pin-532001. Shall Henceforth I will be called as **RAJPUROHIT SUKHRAJ** (New Name)for all purpose.

10-1 pg 9.qxd:10-1 pg 9.qxd 1/1/02 6:12 AM Page 1



## తిరుప్పావై

### 26వ పాశురము



మాలే! మణివణ్ణా ! మార్గళి నీరాడువాన్,
మేలైయార్ శెయ్వనకళ్ వేండువన
కేట్టియేల్, ఞాలత్తై యెల్లామ్ నడుంగ
ముఱల్వన,
పాలన్నవణ్ణత్తునుప్పాఞ్చశన్నియమే,
పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడై
యనవే,
శాలప్పెరుమ్ పఱైయే
పల్లాండిశైప్పారే,
కోలవిళక్కే కొడియే వితానమే,
ఆలినిలైయాయ్! అరుళేలో
రెమ్బావాయ్.

భావము: ఆశ్రిత వ్యామోహమే స్వరూపముగా కలిగిన ఇంద్రనీలమణి వంటి శరీరముకలవాడా! ఓ వటపత్రశాయీ! మార్గశీర్ష మాస స్నానం చేయుగా వచ్చాము. మా పూర్వులున్నూ యీ స్నాన వ్రతాన్ని ఆచరించియున్నారు. ఈ వ్రతానికవసరమగు పరికరములను నిన్నర్థింపగా వచ్చాము. దయచేసి ఆలకింపుము భూమండలమంతయు వణుకు కల్గించునట్లు ధ్వనించే పాలవంటి తెల్లనైన శఖంములు సరిగా నీ పాంచజన్యము వంటివి కావలెను. అతిపెద్దవైన పఱవంటి వాద్యములు కావలను.

## పొట్టి షార్ట్ ట్రెండ్!

ఫ్యాషన్ ఫ్యాషన్









అమ్మాయిలు ఎక్కువగా వెతికేది ట్రెండ్స్ గురించే! అయితే వాటిలో డైలీ వేర్‌కీ ప్రాధాన్యమెక్కువే అన్నట్లూ అలా ఈ ఏడాది హవా వేటిదో తెలుసా? షార్ట్ టాప్‌లదే అంటున్నారు ఫ్యాషనిస్టులు. అందుకూ కారణం లేకపోలేదు. ఈ తరం అమ్మాయిలు సంప్రదాయ దుస్తులపై మనసు పారేసుకుంటున్నారన్నది వాస్తవం. అయితే అది ఆధునికంగానూ, అనుకూలంగానూ కనిపించాలని కోరుకుంటున్నారు. అలా వాళ్లకి కనిపించినవి షార్ట్ టాప్ మరి! అందుకే తెగ మెచ్చేస్తున్నారు. కాబట్టే, ఈ ఏడాది పొట్టివాటిదే ట్రెండ్ జీన్స్, ఫిట్టెడ్, పలాజో, షరారా, కేప్స్, ధోతీ... ఎన్నింటి మీదకి అవి జత అవుతాయో! అంటే క్యాజువల్, కాంటెంపరరీ, ట్రెడిషనల్... సందర్భమేదైనా చక్కగా జత చేసుకోవచ్చు అన్నమాట. చూడటానికీ ఎంత ముద్దుగా ఉన్నాయో కదా! ఇంకేం తెచ్చేసుకుందాం. వార్డ్‌రోబ్‌లోకి చోటిచ్చేద్దాం. అయితే పలాజో, ధోతీ, ఫిట్టెడ్ జోడీలనే ఎక్కువమంది మెచ్చుతున్నారట. ఇంతకీ వీటిని మీరు దేని మీదకి జత చేసుకుంటున్నారు. మరి?




పేదరికం తగ్గాలి, భూమిని రక్షించుకోవాలి, ప్రపంచమంతా శాంతితో నిండిపోవాలి... ఇలాంటి 17 లక్ష్యాలను 2030 కల్లా సాధించే దిశగా పనిచేస్తోంది ఐక్యరాజ్య సమితి. దానికి సంబంధించి తాజాగా థాయ్ లాండ్‌లో 'యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (యూఎన్ ఎస్డీజీఎస్)' ఓ సదస్సును నిర్వహించింది. దానికి హాజరు అయ్యేరు ఆర్. సునీత. ఆ విశేషాలను తెలుసుకుందాం..

## ఐరాస సదస్సులో మాతృభాషలో మాట్లాడా..

మాది విశాఖపట్నం. సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఈసీఈ విభాగాధిపతిగా పని చేస్తున్నాను. నాకు మొదట్లో ప్రాజెక్టులు చేయడం, జర్నల్స్ రాయడం ఇష్టం. ఏయూలో కేన్సర్ చికిత్స గుర్తింపులో ఉపయోగించే బయోమెడికల్ యాంటినాల మీద పరిశోధన చేశా ఐరాస లక్ష్యాలను అనుసరించాలని, కేంద్ర ప్రభుత్వాలు గతంలో అన్ని సంస్థలకూ పిలుపునిచ్చాయి. వాటిల్లో మా కళాశాలకు కొన్ని సరిపోతాయనిపించి కొన్ని నెలలుగా జరిగే కార్యక్రమాలు, మల్టీడిసిప్లినరీ విభాగం, బోధన సిబ్బంది, విద్యార్థులతో ఒక కమిటీని ఏర్పాటుచేశాం. శిక్షణ, నైపుణ్యాల పెంపు వంటివాటితోపాటు... ఆరోగ్య సంరక్షణలో ఏఐ, ఐవోటీల అమలు, గ్రామాల్లో తడి, పొడి చెత్త నిర్వహణ, నీటి సమస్య, విద్యుదుత్పత్తి, ప్రభుత్వ పాఠశాలల్లో లింగ సమానత్వం, ఆర్థిక అసమానతలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలనూ నిర్వహిస్తాం. విద్యా ర్థులు, వివిధ విభాగాల అధ్యాపకులనీ ఇందులో భాగస్వాములుగా చేశాం. అవగాహన కోసం వెబ్‌సైట్‌ని అనుసరించేదాన్ని. గత ఏడాది కాలుష్య ఏషియన్ కేటగిరీలో పదో స్థానంలో నిలవడమే కాదు, నిధులూ అందాయి. అవకాశం అలా... మా కళాశాలలో కార్యక్రమాలన్నింటిపై నివేదిక తయారు చేసి యూఎస్‌డిజీఎస్‌కి పంపా. అమలు తీరు, సదస్సుకి హాజరవ్వాలని ఆహ్వానం పంపారు. దీన్లో 108 దేశాల నుంచి ఉన్నారు. వాళ్లలో ఉపాధ్యా యులు, ప్రొఫెసర్లు, న్యాయ వాదులు, వివిధ విభాగాల అధికారులు, పారిశ్రామికవేత్తలు ఇలా ఎందరో ఉన్నారు. దేశం నుంచి ముగ్గురు ఎంపికవ్వగా తెలుగు రాష్ట్రాల నుంచి నేనొక్కదాన్నే. నాలుగు రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో యూఎన్ 17 లక్ష్యాలపైనా చర్చ జరిగింది. ఇందులో నేను ప్రజాప్రయోజనాల కోణంలో ఏఐ ఉపయోగం మీద ప్రసంగించాను. కొత్త కొలువులు రావడం, పాతవి కనుమరుగవడం పరిణామం భాగమే. అందుకు భయపడాల్సిన పనిలేదు. కొత్త నైపుణ్యాలను అందిస్తే సరి. అయితే నైతికత భద్రతా, విషయాలకీ ప్రాధాన్య మివ్వాలి. ఈ సమస్యలు ఏర్పడే సమస్యలను ఎలా అధిగ మించొచ్చో చెప్పి... హాజరైన వారి నుంచి ప్రశంసలు అందుకున్నారు, సదస్సు అనంతరం.... కార్యక్రమం పై ఫీడ్‌బ్యాక్ ఇవ్వమన్నారు. దాన్ని మాతృభాషలో చెప్పొచ్చన్నప్పుడు తెలుగులో మాట్లాడా. అది మరిచిపోలేని అనుభూతి, □

## రంగవల్లి



- భావన
కె. ఆర్. ఆర్, హిల్స్
హైద్రాబాద్



18 చుక్కలు వరుసలు ఇటు అటు వదిలి 4 వరకు

## ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80 Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## చింతకాయ పులిహోర



**కావలసినవి:** బియ్యం అర కిలో, చింతకాయలు వంద గ్రాములు, ఎండుమిర్చి పచ్చిమిర్చి 8, కరివేపాకు 3 రెబ్బలు, పల్లీలు గుప్పెడు, ఉప్పు రుచికి సరిపడా చెంచాలు, అల్లం అంగుళం ముక్క, ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, పసుపు చెంచాఇంగువ

**తయారీ:** అల్లం పొట్టు తీసి సన్నగా తరగాలి. కడిగి, తుడిచిన చింతకాయలను గ్రైండ్ అన్నం కొంచెం పొడిపొడిలాడేలా వండి ఉంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవా శనగపప్పు, మినప్పప్పు, పల్లీలను వేయించాలి. ఆవాలు చిటపటలాడుతున్నప్పుడు.. ఎం అల్లం ముక్కలు, కరివేపాకు, ఇంగువ, సాగానికి చీల్చిన పచ్చిమిర్చి, పసుపు జోడించాలి చింతకాయల పేస్టు, ఉప్పు కలపాలి. పచ్చివాసన పోయే వరకూ వేయించి దించే మిశ్రమాన్ని అన్నంలో కలిపితే.. వారెవా అనిపించే పులిహోర సిద్ధం.

## ఆరోగ్య భాగ్యం: రుచి మొగ్గలు



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

తీపి–సుక్రోజ్, గ్లూకోజ్, లాక్టోజ్, ఫ్రక్టోజ్‌లుగా కారం: ఇథనాల్, క్యాప్సెసిన్, ఉప్పు–సోడియం క్లోరైడ్, పొటాషియం, మెగ్నీషియం పులుపు–లాక్టిక్ ఆసిడ్, ఎసిటిక్, సిట్రిక్ ఆసిడ్ ఇన్ఫ్యూజ్ చేయబడినపుడు ఖనిజ లవణాల ద్వారా ఇవ్వబడుతుంది. ఉదా: సిట్రస్ పండ్లు. చేదు – ఇది సంక్లిష్టమైన రుచి మొక్కల సమ్మేళనాలు కెఫిన్. ఉదా: డార్క్ చాక్లెట్, కాఫీ, టీ .వగరు : గ్లూటామేట్ వల్ల రుచి ఏర్పడుతుంది. ఉదా: పుట్టగొడుగులు, చేప, సోయా,టమోటాలు గ్రీన్ టీ.

**లోపాలు :** ✦ అగేసియా– రుచిని పూర్తిగా కోల్పోవడం ✦ హైపోగ్యూసియా– రుచి తగిన భావం. 3. డిస్గూసియా– రుచిలో మార్పు, రుచిలో వక్రీకరణ ✦. హైపర్ గ్యూసియా– అసాధారణంగా/ఎక్కువైన రుచి భావం. ఆహార రుచిని ప్రభావితం చేసే ఇతర పరిస్థితులు: బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధులు, చిగురు వాపు, నోటిలో గొంతులో ఇన్ఫెక్షన్స్, విటమిన్ బి12 ట్యూటరీలోపల జింక్ లోపం, ఆసిడ్ రిఫ్లెక్స్, మద్యం, పొగాకు, కిళ్ళి, గుట్కా అలవాట్లు, ఎండిన నోరు, సిగరెట్స్, బీడీలు త్రాగడం, ఫంగల్ ఇన్ఫెక్షన్స్, కాలిన నాలుక అడిషన్స్ డిసీజ్ డయాబెటిస్, హైపోథైరాయిడిజమ్, జలుబు, జ్వరాలు, సిస్టక్‌ఫైబ్రోసిస్, మందుల వాడకం, వేడి, గట్టి ఆహారాన్ని తిన్నప్పుడు రుచి మొగ్గలు పని చేయవు. మనం తినే ఆహారం, వాసన దృష్టి, ధ్వని ద్వారా రుచి ప్రభావితం అవుతుంది. **చికిత్స :** రుచిమొగ్గలు గర్భాశయంలో 10-13 వారాల గర్భధారణ నాటికి ఏర్పడతాయి. కాబట్టి పుట్టిన తర్వాత నోటి, నాలుక పరిశుభ్రత అవసరం. మౌత్‌వాష్ లేదా ఉప్పునీటితో కడగడం, సరైన ఉష్ణోగ్రతల వద్ద ఆహారాన్ని తీసుకోవాలి. అధికవేడి/ అధిక చల్లదనం ఉన్న ఆహారాన్ని తీసుకోరాదు. ✦. వక్క, తాంబూలం, పొగాకు నమలడం మానవేయాలి. మసాలాలు, కారంగా ఉండే ఆహారాన్ని తీసుకోరాదు. 3. ఇంట్లో విశ్రాంతి, వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్‌కి ఆంటి బయాటిక్స్ వాడడం వల్ల, దీర్ఘకాలిక వ్యాధుల్లో నరాలు దెబ్బతినడం వల్ల రుచిలో మార్పు వస్తుంది. ✦ జ్వరం, వ్యాధులు వచ్చినపుడు చల్లగా/వేడి పదార్థాలు తిన్నా, త్రాగినా రుచి మొగ్గలు క్రియా రహితంగా/రిలాక్స్‌గా మారడం వల్ల రుచిని గ్రహించలేము. ✦ ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ✦ నీరు పుష్కలంగా తీసుకోవాలి. ✦ నోరు ఎండుకుపోతుంటే చూయింగ్ గమ్ నమలడం, అల్లం, పుదీనా, చెక్క తీసుకోవచ్చు. లాలాజల గ్రంథులు తగినంత లాలాజలాన్ని ఉత్పత్తి చేయలేకపోయిన, కాఫీ, టీలు ఎక్కువగా త్రాగిన, ఆక్సిడైజింగ్ మౌతఖ్‌వాష్‌లు ఎక్కువగా వాడిన, ఇన్ఫెక్షన్స్, రేడియోషన్, కడుపునొప్పి, మలబద్ధకం, బి.పి. షుగర్ మందులు, ఆంటి డిప్రెసెంట్స్, ఆంటిబయాటిక్స్, స్టీరాయిడ్స్ ఆల్జీమర్ డిసీజ్, పార్కిన్సన్ డిసీ.: కేన్సర్, స్టీరాయిడ్స్ దంతాల అమరిక సరిగా లేకపోయిన, నాలుక గాయం, రసాయనాలకి గురికావడం, ఆహారం అలవాట్లని బట్టి రుచి మొగ్గలు మారుతాయి. □

## తెర

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

### డింపుల్ హాయతి, ఆషిక రంగనాథ్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హాయతి, ఆషిక రంగనాథ్ కథా నాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హాయతి, ఆషికా రంగనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ, డైరెక్టర్ కిషోర్ తిరుమలతో ముందు ఒక ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాం. కానీ కొన్నికారణాల వలన ఇది కుదరలేదు. తర్వాత 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కథ చెప్పారు. కథ విన్నప్పుడే ఇందులో మోడ్రన్ గర్ల్ పాత్ర చేయాలని అనుకున్నాను. ఆయన కూడా అదే పాత్రకి అనుకున్నానని చెప్పారు. నా సామిరంగతో పోల్చుకుంటే ఇది కంప్లీట్ గా డిఫరెంట్ క్యారెక్టర్. ఖచ్చితంగా నా కెరీర్‌లో చాలా కొత్తగా వుంటుంది. ఇందులో నా పాత్ర పేరు మానస శెట్టి. ఇప్పుడున్న అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్. రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అందులోనూ నాకు తెలుగు అంతగా రాదు. అయితే డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. రూపొందించారు.

## పవర్‌ఫుల్ 'రాయ' క్యారెక్టర్ టీజర్ రిలీజ్

రాకింగ్ స్టార్ యశ్ పుట్టినరోజును సందర్భంగా ఆయన హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ నుంచి ఆయన సినిమాలో చేస్తోన్న క్యారెక్టర్ ఇంట్రో టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్‌తో యష్ నటించిన రాయ పాత్ర పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా ఉంది. ఫస్ట్ ఫ్రేమ్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేలా ఈ టీజర్‌ను అభిమానులు, సినీ వర్గాలు భారీ అంచనాలతో ఈ సినిమా కోసం వెయిట్ చేస్తోన్న నేపథ్యంలో రాయ పాత్రకు సంబంధించిన క్యారెక్టర్ ఇంట్రో సెలబ్రేషన్స్‌లా కాకుండా ఓ స్టేట్‌మెంట్‌లా ఉంది. టాక్సిక్ సినిమాలో తొలి ఫ్రేమ్ నుంచే ఓ చీకటి రాజ్యాన్ని, రాజీ పడని స్వభావాన్ని తెలియజేస్తోంది. కంఫర్ట్‌గా ఉంటే చాలనుకునేలా కాకుండా ధైర్యం, విస్మృతి, దృష్టితో రాజీపడని దానికి స్వాగతం పలుకుతుంది. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసే సినిమా ఇది. ఇప్పుడు వచ్చిన టీజర్ చూస్తుంటే రాయ సాధారణమైన వ్యక్తి కాదు. టాక్సిక్ సాధారణమైన సినిమా కాదనే విషయం తెలుస్తుంది .యశ్, గీతూ మోహన్‌దాస్ రాసిన ఈ కథకు గీతూ మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తోన్న 'టాక్సిక్' : ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ సినిమాను అంతర్జాతీయంగా ప్రేక్షకులకును మెప్పించేలా ఒకేసారి కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో షూట్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, మలయాళం సహా ఇతర భాషల్లో డబ్బింగ్ ద్వారా విడుదల చేస్తున్నారు. 'టాక్సిక్' ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్' సినిమాను కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె.నారాయణ, యశ్ నిర్మిస్తున్నారు. సినిమా 2026 మార్చి 19న ఈద్, ఉగాది, గుడి పడ్వా పండుగలు కలిసి వచ్చే లాంగ్ వీకెండ్ సమయంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది .



## ఓం శాంతి శాంతి శాంతిః నుండి సాంగ్ రిలీజ్



ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా అలరిస్తున్నారు. ఆయన లీడ్ రోల్ లో నటిస్తున్న చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎఆర్ సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ.ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్ , నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ సిన్నారి కోన సాంగ్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు సెకండ్ సింగిల్ ఓం శాంతి శాంతి శాంతిః థీమ్ సాంగ్ రిలీజ్ చేశారు. ప్రతి మహిళకు అంకితంగా నిలిచే ఈ పాటని జయ్ కృష్ణ హార్ట్ టచ్చింగ్ గా కంపోజ్ చేశారు. అభయ్ జోధ్‌పుర్కర్ వోకల్స్ మరింత ఎమోషన్‌ని యాడ్ చేశాయి. భరద్వాజ్ గాలి రాసిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి పదం మనసుని హత్తుకొని సినిమా ఎసెన్స్ ని ప్రజెంట్ చేశాయి. మళ్ళీ మళ్ళీ వినాలనిపించే ఈ పాట మెమరబుల్ ఎక్స్ పీరియన్స్ ని ఇస్తోంది. ఈ చిత్రానికి దీపక్ డీవోపీగా పని చేస్తున్నారు. నంద కిషోర్ ఈమాని డైలాగ్స్ రాస్తున్నారు. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 23న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## కామికల్ సెలబ్రేషన్ దేఖో సాంగ్ రిలీజ్

కామికల్ సెలబ్రేషన్ దేఖో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు 'విష్ణు విన్యాసం' అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. నయన సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళి శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని అందించగా, ఎ. రమణాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్, కార్తికేయన్ రోహిణి ఎడిటర్ చిత్ర నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## 'నేను రెడీ' టీజర్ ఎక్స్‌క్లూజివ్ రిలీజ్



హావిష్, త్రినాథ రావు నక్కిన, నిఖిల కొనేరు, హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌బి 'నువ్విలా', 'జీనియస్', 'రామ్ లీల', 'సెవెన్' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో హావిష్, దర్శకుడు త్రినాథరావు నక్కినతో జతకట్టారు. 'సినిమా చూపిస్తా మామ', 'నేను లోకల్', 'ధమాకా', 'మజాకా' వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన త్రినాథరావు నక్కిన 'నేను రెడీ' చిత్రాన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌బి బ్యానర్‌పై నిఖిల కొనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. టీజర్ పోస్టర్‌లో హావిష్ ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. కళ్లజోడు ఆయన లుక్‌కు ఇంటెలెక్ట్యువల్ టచ్‌తో పాటు ఫెరోషియస్ ఎడ్జ్‌ను యాడ్ చేస్తోంది. దర్శకుడు త్రినాథ రావు నక్కిన, హావిష్‌ను చాలా యూనిక్‌గా ప్రజెంట్ చేస్తున్నారు. ఇది హావిష్ గత చిత్రాల కంటే చాలా డిఫరెంట్‌గా వుంటుంది. చిత్ర నిర్మాణం వేగంగా జరుగుతుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి ..., వెన్నెల కిషోర్, మురళీశర్మ, విటివి గణేష్ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

## అందరూ ఎంజాయ్ చేస్తారు : డైరెక్టర్ రామ్ అబ్బరాజు



చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ అబ్బరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సంక్రాంతి కోసమే తీసిన సినిమానా ఇది?**

ఇది పండగ లాంటి సినిమానే. కాకపోతే శర్వాబైకర్ సినిమా విడుదల కావాల్సింది. అయితే కొన్ని కారణాలవల్ల అది వాయిదా పడింది. దీంతో మాకు సంక్రాంతికి వచ్చే మంచి అవకాశం దొరికింది.

**శర్వాఇందులో చాలాయంగ్ అండ్ స్లీక్ లుక్‌లో కనిపిస్తున్నారు కదా?**

– శర్వా బైకర్ సినిమా చేశారు. ఆ సినిమా కోసం చాలా కొత్తగా మేకోవర్ అయ్యారు. అది మాకు కలిసి వచ్చింది. మేము ఫస్ట్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్,తర్వాత ప్రెసెంట్ సీన్స్ చేశాం. ఆ రెండిటికీ పర్ఫెక్ట్ గా లుక్ సెట్ అయింది. శర్వా ఎంటర్టైన్మెంట్ సినిమాలు అదరగొట్టేస్తారు.

**నరేష్ మీకు లక్కీనా?**

నరేష్ అద్భుతమైన యాక్టర్. ఆయన అన్ని రకాల పాత్రలు చేస్తూ అలరిస్తున్నారు. నా సినిమాల్లో ఫాదర్ క్యారెక్టర్స్‌కి అయిన పర్ఫెక్ట్ గా షూట్ అయ్యారు. ఈ సినిమాలు కూడా చాలా అద్భుతంగా ఆయన పాత్ర ఉండబోతుంది.

**సంక్రాంతి సీజన్ మీకు కలిసి వస్తుందని భావిస్తున్నారా?**

సంక్రాంతి అడ్వాంటేజ్ ఉంటుంది. అయితే థియేటర్‌కి వచ్చిన ఆడియన్స్ సినిమా బాగుందని బయటికి వెళ్తే దానితో వచ్చే మోత్ టాకు సినిమాని బలంగా నిలబెడుతుంది. సామజవరగమన అలానే విజయవంతమైయింది.

**హీరోయిన్స్ గురించి?**

సంయుక్త, వైద్య ఇద్దరికీ కూడా మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు వున్నాయి. చాలా మంచి పర్ఫార్మెన్స్ ఇచ్చారు.

**బాలకృష్ణ క్లాసిక్ టైటిల్‌ని వాడుకున్నారు కదా. ఆ సినిమాకి ఈ సినిమాకి ఏదైనా పోలిక ఉందా?**

టైటిల్ తప్పా మరో పోలిక లేదు. టైటిల్ కూడా బాలకృష్ణ చేతుల మీద గానే లాంచ్ చేసాం.

10-1pg10.qxd/p:10-1pg10.qxd 1/1/02 6:14 AM Page 1






## మలేసియా ఓపెన్‌లో సెమీఫైనల్లోకి సింధు

**న్యూఢిల్లీ:** మలేషియా ఓపెన్ 2026, సూపర్ 1000లో భారత స్టార్ షట్లర్ పివి సింధు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో శుక్రవారం జరిగిన ఈ టోర్నీలో జపాన్ ప్రత్యర్థి ప్రపంచ 3వ ర్యాంకర్ అకానె యమగుచి కేవలం 12 నిమిషాల ఆట తర్వాత ఓడించడంతో సింధు మొదటి గేమ్‌ను 21-11తో గెలుచుకుంది. 2021లో ఇండోనేషియా ఓపెన్ తర్వాత, ఐదు సంవత్సరాలలో సూపర్ 1000 ఈవెంట్‌లో ఆమె సెమీఫైనల్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. పాద గాయం కారణంగా అక్టోబర్‌లో 2025 బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సీజన్ నుండి వైదొలిగిన తర్వాత సింధు తన మొదటి టోర్నమెంట్‌లో పోటీ పడుతోంది. ఇక పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా జంట ఫజర్ అల్ఫియన్-ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రితో తలపడతారు. ఇప్పటికే లక్ష్య సేన్-ఆయుష్ శెట్టి రెండో రౌండ్ దాటడంలో విఫలమవగా, సింధు, సాత్విక్-చిరాగ్ జోడీ మాత్రమే ఈ టోర్నీలో ఉన్నారు. లక్ష్య 53 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లీ చెయుక్ యియు చేతిలో 20-22, 15-21 తేడాతో ఓడిపోగా, ఆయుష్ శెట్టి 1 గంట 10 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో టాప్ సీడ్ యు క్వి షి చేతిలో 18-21, 21-18, 12-21 తేడాతో ఓడిపోయాడు.



## క్వార్టర్ ఫైనల్లోకి సహజ

### థాయ్‌లాండ్ అన్చిసాపై గెలుపు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75 టోర్నమెంట్‌లో భారత్ మహిళల టెన్నిస్ నంబర్‌వన్, భారత్ యువతార, తెలంగాణ ప్లేయర్ యామలపల్లి సహజ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ టోర్నీలో సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 378వ ర్యాంకర్ సహజ 6-3, 7-5తో థాయ్‌లాండ్‌కు చెందిన అన్చిసా చాంటాపై గెలుపొందింది. ఒక గంటా 54 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ మూడు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. తొలి సర్వీస్‌లో 23 పాయింట్లు గెలిచిన ఈమె రెండో సర్వీస్‌లో 18 పాయింట్లు సొంతం చేసుకుంది. ఇక క్వార్టర్ ఫైనల్లో ఇటలీకి చెందిన లీసా పిగాటాతో సహజ సహజ తలపడనుంది. మరోపక్క ఇదే టోర్నీ డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ ప్లేయర్ రుతుజా భోస్లే-చైనాకు చెందిన వుషువాంగ్ జెంగ్ జోడీ 6-3, 6-3తో క్యోకా ఒకమురా (జపాన్)-పింగ్‌టార్న్ ప్లిపుయెచ్ (థాయ్‌లాండ్) ద్వయంపై గెలిచింది.

## ఖేలో ఇండియాలో హర్యానా మహిళలు, ఢిల్లీ పురుషులు సెపక్‌తక్రా స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా గేమ్స్-2026 ఫైనల్స్‌లో హర్యానా మహిళలు, ఢిల్లీ పురుషులు విభిన్న విజయాలు నమోదు చేయడం ద్వారా సెపక్‌తక్రాలో బంగారు పతకాలు సాధించారు. మహిళల సెపక్‌టక్రా ఫైనల్లో, హర్యానా జట్టు గంటా 15 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో బీహార్‌ను 2-1 తేడాతో ఓడించింది. అలాగే ఢిల్లీ పురుషులు బీహార్‌ను 2-0 తేడాతో ఓడించారు. బీచ్ సాకర్‌లో, డిఫెండింగ్ ఛాంపియన్స్ ఒడిశా 7-0 తేడాతో ఆరంగేట్రం చేసిన హిమాచల్‌ప్రదేశ్‌పై ఆధిపత్యం చెలాయించి మహిళల ఫైనల్‌కు చేరుకుంది. విజేతల తరపున శ్రీజన తమంగ్, సత్యబతి ఖాడియా, ఖుండోంగ్‌బామ్ అంబాలిక తలా రెండు గోల్స్ చేశారు. మహిళల విభాగంలో జరిగిన రెండవ సెమీఫైనల్లో, గుజరాత్ తొలి క్వార్టర్‌లో 4 గోల్స్ చేయడంతో అరుణాచల్‌ప్రదేశ్‌పై 6-3 తేడాతో విజయం సాధించింది. ఓడిపోయిన జట్టు తరపున కెప్టెన్ గియాని రాంచింగ్ మారా మూడు క్వార్టర్లలో ఒక్కో గోల్ చేసింది. కానీ గుజరాత్ గోల్ ముందు ఇతరుల నుండి పెద్దగా మద్దతు లభించలేదు. ఇక బీచ్ వాలీబాల్‌లో తమిళనాడు పురుషులు, మహిళల విభాగాల్లో బంగారు పతకాలు గెలుచుకునే అవకాశం ఉంది. దీపిక, పవిత్రలతో కూడిన తమిళనాడు మహిళల జట్టు మొదటి సెమీఫైనల్లో 19-21, 21-12, 15-6 తేడాతో స్వాతి-దర్శినిలను ఓడించి, బంగారు పతక పోరుకు అర్హత సాధించింది.




## మహిళల హాకీ లీగ్‌లో.. రాంచీ రాయల్స్ విక్టరీ

### 5-2 తేడాతో ఎస్‌జి పైపర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) 2025-26లో జరిగిన చివరి మ్యాచ్‌లో రాంచీ రాయల్స్ జట్టు ఎస్‌జి పైపర్స్‌ను 5-2 తేడాతో ఓడించి ఆధిపత్య ఆల్ రౌండ్ ప్రదర్శనను కనబరిచింది. నాల్గవ త్రైమాసికంలో క్లినికల్ ప్రదర్శనతో ఆతిథ్య జట్టు టోర్నమెంట్‌లో మూడవ స్థానంలో నిలిచింది. రాయల్స్ తరఫున లూసి నా వాన్ డెర్ హేడే (2వ నిముషం, 47), సంగీత కుమారి (24), హన్నా కాటర్ (55, 60) గోల్స్ చేయగా, టోర్నమెంట్ ఫైనల్‌కు ఇప్పటికే అర్హత సాధించిన పైపర్స్ తరఫున నవనీత్ కౌర్ (10, 58) డబుల్ గోల్స్ చేసింది. డ్రాగ్‌ఫ్లిక్ స్పెషలిస్ట్ లూసినా వాన్ డెర్ హేడ్ 2వ నిమిషంలోనే గోల్‌గా మార్చడం ద్వారా రాయల్స్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. కెప్టెన్ నవనీత్ కౌర్ (10) ద్వారా పైపర్స్ తిరిగి గోల్ చేసింది. రెండు జట్లు గోల్స్ చేయడంతో, తొలి క్వార్టర్ 1-1తో సమానంగా ముగిసింది. రెండో క్వార్టర్ ఎండ్‌టుఎండ్ శైలిలో సాగింది. రాంచీ ప్లేయర్ సంగీతా కుమారి (24) గోల్ చేసింది. దీంతో రాయల్స్ అర్ధభాగం చివరి దశలో 2-1తో ఆధిక్యంలోకి వెళ్లేలా చూసుకుంది. మూడోక్వార్టర్‌లో ఇరుజట్లుపట్టుదలతో ఒకరిపై ఒకరు నియంత్రించుకోవడంతో గోల్ లేకుండా ముగిసింది. నాల్గవ క్వార్టర్‌లో లూసినా వాన్ డెర్ హేడ్ (47) పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసి ఆతిథ్య జట్టు ఆధిక్యాన్ని పెంచింది. హన్నా కాటర్ వరుసగా రెండు చివరి గోల్స్ (55, 60) జోడించి పైపర్స్ పునరాగమనం ఆశలకు తెరదించింది. ఈలోగా పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్ (58) ద్వారా ఒక గోల్ సాధించినా రాయల్స్ 5-2 తేడాతో అద్భుతమైన విజయంతో ముగించింది.

# ఐపిఎల్ ప్లేయర్లకు జాక్‌పాట్

### టీమిండియాలోకి ఎంట్రీ.. నలుగురికి దక్కనున్న ఛాన్స్











**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడుతున్న యుత్ ప్లేయర్లకు జాక్‌పాట్ తగిలింది. నలుగురు ప్లేయర్లు టీమిండియాలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శనలు, దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డులు చాలా మంది యువ ఆటగాళ్లను వెలుగులోకి తెచ్చాయి. గత సీజన్‌లో తమ అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన నలుగురు యువ ఆటగాళ్లు త్వరలోనే టీమిండియా జెర్సీ ధరించబోతున్నారు. వైభవ్ సూర్యవంశీ నుంచి అకీబ్ నబీ వంటి పేస్ బౌలర్ వరకు టీమిండియాలో చోటు దక్కించుకోనున్నారు. సెలెక్టర్లు ఇప్పుడు పేరు గుర్తింపు కంటే ఫాం కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో కొంతమంది కొత్త ముఖాలు టీమిండియా క్యాప్‌లను దక్కించుకునే ఛాన్స్ తగలనుంది. అటువంటి వారిలో చెన్నై సూపర్ కింగ్స్ కనుగొన్న మరో ఆణిముత్యం ఆయుష్ మ్హాత్రే. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా అండర్19 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఇతనిని సీనియర్ జట్టులోకి తీసుకునేందుకు సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. ధోనీ శిష్యరికంలో రాటుదేలుతున్న ఆయుష్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ నుంచి వచ్చిన స్పీడ్ గన్ అకీబ్ నబీ ప్రస్తుత దేశవాళీ క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. రంజీ ట్రోఫీలో కేవలం 5 మ్యాచ్‌ల్లోనే 29 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇతనిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేయడం ఇతని డిమాండ్‌ను తెలియజేస్తోంది. టీమిండియాలో ఫాస్ట్ బౌలర్ల రొటేషన్ పాలసీ ప్రకారం అకీబ్ కు త్వరలోనే అవకాశం దక్కవచ్చు. ఇక రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన పిన్న వయస్కుడు వైభవ్ సూర్యవంశీ సత్తా చాటుతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది, ఐపీఎల్ చరిత్రలో రెండో వేగవంతమైన శతకాన్ని నమోదు చేశాడు. 206 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసే అతనికి త్వరలోనే భారత టీ20 జట్టులో ఓపెనర్‌గా కనిపించే అవకాశం ఉంది. భారత జట్టుకు ప్రస్తుతం స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ల అవసరం ఉంది. ఆ లోటును భర్తీ చేసే సత్తా విప్రజ్ నిగమ్‌కు ఉంది. 21 ఏళ్ల ఈ యువకుడు ఐపీఎల్ 2025లో 11 వికెట్లు తీయడమే కాకుండా, 180 స్ట్రైక్ రేట్‌తో విలువైన పరుగులు చేశాడు. నంబర్ 8లో బ్యాటింగ్‌కు వచ్చి ఫినిషర్ పాత్ర పోషించగల ఇతను సెలెక్టర్ల రాడార్‌లో ఉన్నాడు. ఈ నలుగురు ఆటగాళ్లు కేవలం ఐపీఎల్ ప్రదర్శనపైనే కాకుండా, దేశవాళీ క్రికెట్‌లోనూ నిలకడగా రాణిస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 తర్వాత భారత జట్టులో పెను మార్పులు జరగనున్న నేపథ్యంలో టీమిండియాలోకి ఈ యువ రక్తం ఎంట్రీకి మార్గం సుగమంకానుంది.

## వారాంతంలో మార్కెట్లకు తప్పని నష్టాలు

### సెన్సెక్స్, నిఫ్టీలు భారీ పతనం



వాణిజ్యం

**ముంబయి, జనవరి 9:** వారాంతంలో స్టాక్ సూచీలు భారీ పతనం చవిచూసాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల ఉపసంహారణ వంటి కారణాలతో శుక్రవారం ట్రేడింగ్‌లో సూచీలు కుప్పకూలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 605 పాయింట్లు నష్టపోయి 83,576 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 193.5 పాయింట్లు క్షీణించి 25,683 వద్ద ముగిసింది. దీంతో సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. నిఫ్టీ కీలకమైన 25,700 స్థాయికి దిగువన ముగియడం మార్కెట్ బలహీనతను సూచిస్తోంది. ఉదయం నిఫ్టీ 25,840 వద్ద ప్రారంభమై, ఒక దశలో 25,940 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, లాభాల స్వీకరణ వెల్లువెత్తడంతో 25,648 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న గందరగోళం, కొత్త టారిఫ్ ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికి తోడు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించే బిల్లుకు అమెరికా అధ్యక్షుడు ఆమోదం తెలపడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. విభిన్నరంగాల సూచీల్లో ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్ మినహా మిగిలినవన్నీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ రియల్టీ సూచీ 2.12 శాతం పతనంతో అత్యధికంగా నష్టపోయింది. ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా 1 శాతానికి పైగా నష్టపోయాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 22 పైసలు క్షీణించి 90.11 వద్ద ముగిసింది. మార్కెట్లు కొంతకాలం ఒడిదొడుకులకు లోనయ్యే అవకాశం ఉందని, అయితే, దేశీయ జీడీపీ వృద్ధి, మూడో త్రైమాసిక ఫలితాలు సానుకూలంగా ఉంటే మార్కెట్ తిరిగి పుంజుకోవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రిలయన్స్ జియో ఐపిఒ

## 400 కోట్ల డాలర్ల నిధుల సమీకరణ టార్గెట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** రిలయన్స్ జియో ప్లాట్ ఫామ్‌పై భారీ ఐపిఒ వచ్చేస్తోంది. కంపెనీలో ఉన్న 2.5శాతం వాటాలను ఐపిఒలో విక్రయించి 400 కోట్ల డాలర్లనిధులను సమీకరించాలని నిర్ణయించింది. ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని ఈ కంపెనీ దేశంలోనే అతిపెద్ద టెలికాం కంపెనీ జియోఆపరేటర్‌నడుస్తోంది. సుమారు 50 కోట్లమందికిపైగా కస్టమర్లతో ఉన్న కంపెనీ ఇపుడు ఐపిఒకు వస్తున్నది. గత నవంబరులోనే ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు జెఫరీస్ జియో విలువలను 180 బిలియన్ డాలర్లక అంచనావేసింది. ఈ విలువలవద్ద 2.5శాతం వాటా విక్రయంతో 4.5 బిలియన్ డాలర్లు సమీకరించవచ్చని అంచనావేస్తోంది. హుండై మోటార్ ఇండియా కూడా 2024 ఐపిఒలో 3.3 బిలియన్ డాలర్లు సమీకరించిన సంగతి తెలిసిందూ గడచిన ఆరేళ్లలో జియో కృత్రిమమేధ వైపు మళ్లింది.




కెకెఆర్, జనరల్ అట్లాంటిక్, సిల్వర్‌లేక్, అబూధాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీలనుంచి నిదులను కూడా ఈ విభాగానికి సమీకరించింది. ఇపుడు ఐపిఒలో రిలయన్స్ కేవలం 2.5శాతం జియో వాటాలను మాత్రమే లిస్టింగ్‌చేయాలని చూస్తోంది. సెబీ కూడా భారీ కంపెనీలు ఐపిఒలకు వస్తే 2.5నుంచి ఐదుశాతానికి మాత్రమే వెళ్లాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ కోణంనుంచి చూస్తే ఇపుడు జియో ఐపిఒ 2.5శాతం వాటాలకే పరిమితం అవుతోంది. సంస్థ బిజినెస్ విలువలు 200 నుంచి 240 బిలియన్ డాలర్లు మాత్రమే ఉంటాయని బ్యాంకర్లు చెపుతున్నారు. ప్రైమరీ ఈక్విటీ ఇష్యూమార్కెట్‌లో జియో ప్రపంచంలోనే నంబర్2గా నిలిచింది. గత డిసెంబరు 18వ తేదీ నాటికి ప్రైమరీ ఇష్యూఎన్స్ మార్కెట్‌ద్వారా మొత్తం 21.6 బిలియన్ డాలర్ల నిధులు సమీకరణజరిగిన సంగతి తెలిసిందే. ముకేష్ అంబాని జియో లిస్టింగ్‌ను మార్కెట్‌కు వచ్చిన ఐదేళ్లకే చేయాలని భావించారు. ఓవక్క ఎలాన్ మస్క్‌స్టార్‌లింక్ ఇంటర్నెట్‌సేవలు ప్రారంభిస్తున్న తరుణంలో జియో కూడా ఎఐ సేవలను ఎన్విడియా కంపెనీతో జతకట్టి భారీ ఎత్తున అమలుకు సిద్ధం అవుతోంది. మోర్గాన్ స్టాన్లీ, భారత్‌కు చెందిన కోటక్ ఏజెన్సీలు రెండూ కూడా రిలయన్స్‌కోసం ఐపిఒ ముసాయిదాలు రూపొందిస్తున్నాయి.

## 10 బిలియన్ డాలర్లు క్షీణించిన ఫోరెక్స్ నిల్వలు

**న్యూఢిల్లీ, జనవరి 9:** భారత ఫోరెక్స్ నిల్వలు గతవారం చివరినాటికి 10 బిలియన్ డాలర్లమేర తగ్గాయి. గతవారంలో మార్కెట్‌లో నెలకొన్న పసిడిధరల్లో మార్పులే ఇందుకు కారణమని ఆర్బీఐ వాదిస్తోంది. దీనికితోడు భారత్‌రూపాయి కూడా వారాంతంలో క్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.16 రూపాయలుగా నడిచింది. ఆర్‌బిఐ నివేదికప్రకారం విదేశీ కరెన్సీ నిల్వలు 9.809 బిలియన్ డాలర్లు తగ్గి 686.801 బిలియన్ డాలర్లకు చేరాయి. స్థానిక స్టాక్స్‌లో నెలకొన్న బలహీనత కూడా రూపాయిపై భారం వేసింది. సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా వారాంతంలో నష్టపోయాయి. గడచిన ఐదు రోజుల్లో సూచీలు 2.5శాతం నష్టపోయాయి. దీనికితోడు దేశీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్లు సుమారు వందకోట్ల డాలర్లమేర స్టాక్స్ విక్రయించారు. గత ఏడాది మొత్తంగా 19 బిలియన్ డాలర్లు విత్‌డ్రా అయిపోయాయి. కరెన్సీ ఆస్తులపరంగాచూస్తే 7.622 బిలియన్ డాలర్లు క్షీణించి 551.99 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే బంగారం విలువలు కూడా తగ్గాయి. 2.058 బిలియన్ డాలర్లు తగ్గినట్లు ఆర్బీఐ నివేదికలు సూచిస్తున్నాయి. అలాగే స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ కూడా 25 మిలియన్ డాలర్లు క్షీణించి 18.778 బిలియన్ డాలర్లకు చేరినట్లు సెంట్రల్ బ్యాంకువ ఎల్లడించింది. ఐఎంఎఫ్‌వద్ద భారత రిజర్వుస్థాయికూడా 105 మిలియన్ డాలర్లు క్షీణించి 4.771 బిలియన్ డాలర్లకు చేరింది.



## ఐదు కంపెనీల ఐపిఒలకు సెబీ గ్రీన్‌సిగ్నల్

### వచ్చేవారం ఆరు ఐపిఒలు మార్కెట్లలోకి...



**న్యూఢిల్లీ, జనవరి 9:** జియోతోపాటే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ మరో ఐదు కంపెనీలకు ఐపిఒలను ఆమోదించింది. ఇండోఎంఐఎం, కుసుమ్‌గార్; ఆన్‌ఇఎంఐ టెక్నాలజీ సొల్యూషన్, ఆల్కోబ్రూ డిస్టిలరీస్ ఇండియా, ఆస్థా స్పింటెక్స్ సంస్థల ఐపిఒల దరఖాస్తులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గత ఏడాది డిసెంబరు 29వ తేదీనుంచి జనరవ తొమ్మిది తేదీల మధ్యలో ఈ కంపెనీలకు పరిశీలన లేఖలు అందచేసింది. ఇఎంఐ టెక్నాలజీ కిష్ట్ అనే డిజిటల్ లెండింగ్‌ప్లాట్ ఫామ్ నిర్వహిస్తోంది. రూ.1000 కోట్లు నిధులు సమీకరించాలని నిర్ణయించింది. ప్రస్తుత ఇన్వెస్టర్లనుంచి ఆఫర్‌ఫర్‌సేల్ విధానంలో నిధులు సేకరిస్తోంది. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఇండో ఎంఐఎం కూడా ఐపిఒకు వస్తోంది. రూ.1000కోట్లు నిధులు సమీకరణ ఒఎఫ్ఎస్ రూటులో 12.97కోట్ల ఈక్విటీ షేర్లను ప్రస్తుత ఇన్వెస్టర్లు ఆఫ్‌లోడ్‌చేస్తున్నారు. ఆల్కోబ్రూ డిస్టిలరీస్ ఇండియా ఐపిఒ కూడా రూ.258.26కోట్ల మేర ఒఎఫ్ఎస్ రూటులో 1.8 కోట్లు షేర్లు ప్రమోటర్లు లిక్విడేట్‌చేస్తున్నారు. ఇక కుసుమ్‌గార్ ఐపిఒ కూడా ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో ప్రమోటర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. స్టాక్ ఎక్స్ఛేంజిల్లో మార్కెట్ బ్రోకర్లకు కొంత వెసులుబాటు కల్పిస్తూ సెబీ సవరణలు తెచ్చినతర్వాత ట్రేడింగ్ మరింత సులభతరం అవుతుందని చెపుతున్నారు. ఇవికాకుండా మరో ఆరుఐపిఒలు వచ్చేవారంలో మార్కెట్లకు వస్తున్నాయి. అమేగీమీ డియా లాబ్స్ 1788.62 కోట్లకు ఐపిఒ తెస్తోంది. భారత్‌కోకింగ్‌కోల్ కూడా ఈనెల 16న ఐపిఒకు వస్తోంది. ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో కూడా కొన్ని కొత్త ఇష్యూలున్నాయి. ఐదుఇష్యూలు జనవరి 12నుంచి 14తేదీల్లో వస్తున్నాయి. అవానా ఎలక్ట్రోసిస్టమ్స్, నరమదేశ్‌బ్రాస్‌ఇండస్ట్రీస్, ఇండోఎస్ఎంసి గ్రేరెన్యూఎనర్‌టెక్, ఆర్మర్‌సెక్యూరిటీ ఇండియా కంపెనీలపైనాఇన్వెస్టర్లు ఫోకస్ పెంచారు.

## ఒక్కనెలలో సిప్ పెట్టుబడులు రూ.31వేల కోట్లు




**న్యూఢిల్లీ, జనవరి 9:** ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్‌లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (సిప్)లరూపంలో రికార్డుస్థాయి పెట్టుబ డులు వచ్చాయి. ఫండ్స్ అసోసియేషన్ డేటా ప్రకారం డిసెం బరులో సిప్ పెట్టుబడులు రూ.31,002 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. మొత్తం ఆల్‌టైమ్ రికార్డుకు నమోదయింది. నవంబరులో 29,445కోట్లు కాగా డిసెంబరులో ఈమొత్తం 31 వేలకోట్లు దాటేసింది. చిన్న పెట్టుబడిదారులకు కూడా సిప్‌లపై విశ్వాసం పెరుగుతున్నదని ఈ పెట్టుబడుల తీరు తెలుస్తోంది. డిసెంబరులో గోల్‌నడ ఈటిఎఫ్ ఫండ్స్‌లో పెట్టుబడులు రూ.11,647కి చేరాయి. నవంబరులో కేవలం 3742కోట్లుమాత్రమే ఉంటే డిసెంబరులో మూడురెట్లు పెరిగినట్లు తెలుస్తోంది. అయితే నిరకంగా డిసెంబరులో విత్‌డ్రాలు కూడా పెరిగాయి. మొత్తం 66,591 కోట్లు పెట్టుబడులు ఉపసంహారించుకుంది. వంబరులో 32,755 కోట్లు ఉపసహారించుకున్నట్లు అంచనా. అయినప్పటికీ కూడా ఫండ్స్, ఈక్విటీల్లోను, సిప్‌ల్లోకూడా భారీ వృద్ధి నమోదవుతోంది. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లలో పెట్టుబడులు నవంబరులో 8135 కోట్లతోపోలిస్తే డిసెంబరులో 10,019 కోట్లకు చేరాయి. లార్జ్‌క్యాప్ పెట్టుబడుల పరంగా నవంబరులో 164 కోట్లురాగా డిసెంబరులో 1567 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇక మిడ్‌క్యాప్‌ల్లో 4487కోట్లు తాగ్గాయి. స్మాల్‌క్యాప్‌ఫండ్స్‌లో మాత్రం గతనెలలో 3824 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. థీమ్ ఆధారిత ఫండ్‌లలో పెట్టుబడులు 49శాతం తగ్గాయి. ఈ కేటగిరీల్లో పెట్టుబడులు డిసెంబరులో 946 కోట్లురాగా డెట్ మ్యూచువల్‌ఫండ్స్‌లో డిసెంబరులో 1.32 లక్షలకోట్లు, డిసెంబరులో ఓవర్‌నైట్‌ఫండ్స్ 254.25 కోట్లు బయటికి వెళ్లిపోయాయి. సిప్‌లలో ఎక్కువగా జెన్‌జడ్ తరంతోపాటు మహిళలు, గృహిణులు, చిన్న నగరాలు, పట్టణాలనుంచి ఎక్కువ స్తున్నట్లు తేలింది. నవంబరువరకూ సిప్‌ప్లాన్‌లలో ఇన్వెస్టర్లు మూడు లక్షలకోట్లు నిధులు కుమ్మరించారు. ఈ నిధులతో మ్యూచువల్‌ఫండ్స్ నిర్వహణ ఆస్తులు 2035 నాటికి 300 లక్షలకోట్లకు పెరుగుతాయన్న అంచనాలున్నాయి.

## ఉద్యోగులకు టిసిఎస్ హుకుం: ఆఫీసుకు రాకుంటే ప్రమోషన్లు కట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ కు పూర్తిగా స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కఠిన నిర్ణయాలను అమలు చేస్తోంది. వర్క్‌ఫ్రమ్‌ఆఫీస్ విధానాన్ని మరింత కఠినతరం చేసింది. ఇకపై ఉద్యోగులు కచ్చితంగా ఆఫీస్‌కు రావాల్సిందేనని స్పష్టం చేసింది. లేనిపక్షంలో వారి యాన్యువల్ ఇంక్రిమెంట్స్, ప్రమోషన్స్ వంటివి నిలిపివేస్తామని హెచ్చరించింది. ప్రస్తుతం టీసీఎస్ ఉద్యోగులు రోజుకు 9 గంటలు ఆఫీసులో గడపాలి. దేశంలోని ఇతర ఐటీ కంపెనీలు వారానికి రెండు లేదా మూడు రోజులు ఆఫీస్‌కు వస్తే చాలని చెబుతున్నారు. కానీ టీసీఎస్ మాత్రం ఐదు రోజులు కచ్చితంగా రావాలని నిబంధన పెట్టింది. అంతేకాకుండా వేరియబుల్ పే ను కూడా అటెండెన్స్‌తో లింక్ చేసింది. కంపెనీ నిర్ణయంతో సంస్థలోని ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఈ నిర్ణయంపై ఉద్యోగులు పలు విధాలుగా స్పందిస్తున్నారు. పెరిగే జీతం కంటే ఆఫీసుకు వెళ్లేందుకు అయ్యే ఖర్చే ఎక్కువ అని వాపోతున్నారు. పెరుగుతున్న అద్దెలు, రవాణా, భోజన ఇతర ఖర్చులను సాకుగా చూపుతూ చాలా మంది వర్క్‌ఫ్రమ్ హోమ్‌కే మొగ్గు చూపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.